

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 276, పేజీలు : 12 వెల : 8.00



భారత్ తొలి ఓటరు శ్యామ్ శరణ్ నేగీ మృతి 9లో

హిమాచల్ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల




## బెడిసికొట్టిన వ్యూహం!

### మూడు రాజధానులపై వెనక్కి తగ్గని వైఎస్సార్సీ

### కోర్టులను ఆశ్రయించిన రైతులు

### ఐకాస న్యాయపోరాటం విజయవంతమయ్యే సూచనలు

**సచివాలయం, నవంబరు 5, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతిని మార్చే విషయంలో ప్రభుత్వ వ్యూహం బెడిసికొట్టనుందా అంటే అవుననే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అద్దం పడుతున్నాయి. 2019 డిసెంబర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలసాక్షిగా ఎపికి రాజధాని అమరావతితో పాటు మూడు రాజధానులు ప్రతిపాదిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో అమరావతిలోని రైతులందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించడంతో పాటు ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా న్యాయస్థానాలను ఆశ్రయించిన విదితమే. ప్రభుత్వం కూడా ఈ విషయంలో తగ్గిదేలా అన్నట్టు కౌంటర్‌ను దాఖలు చేసి మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామంటూ ప్రకటిస్తూనే ఉంది.

కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే అంటూ ప్రకటిస్తున్నప్పటికీ ఏకైక రాజధాని అమరావతికి కట్టుబడి ఉన్నామంటూ బిజెపి పలు సందర్భాల్లో స్పష్టం చేసింది. రాజధాని మార్పుకు సంబంధించి నూరు శాతం రైతులకు ఇచ్చిన హామీలను ముందుగా నెరవేర్చాల్సి ఉందేనని న్యాయస్థానం ప్రభుత్వాన్ని సూచించిన విషయం తెలిసిందే. రాజధాని సంబంధించిన విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంపై అమరావతి ఐకాసా వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయిస్తూనే ఉంది. ఇప్పటి వరకు ≫2

# అన్ని జిల్లాల్లో ఏర్‌పోర్టులు

### ప్రజలందరికి విమాన ప్రయాణావకాశం

### అనుసంధానంగా జాతీయ రహదార్ల అభివృద్ధి

### ఇప్పటికి ఆరు విమానాశ్రయాల నిర్మాణం

### - ముఖ్యమంత్రి ఆదేశం



**విజయవాడ, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విమాన ప్రయాణాన్ని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందుకు అనుగుణంగా ముఖ్యనగరాలకు డొమెస్టిక్ ఎయిర్ సర్వీసులు అందుబాటులోకి తేనున్నది. ప్రతి జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయాలన్నది సిఎం జగన్ లక్ష్యంగా ఇప్పటికే ప్రకటించారు. ఆ దిశలో కార్యచరణ చేపట్టాలని ఎయిర్‌పోర్టులకు అనువైన స్థలాల సేకరణ చేయాలని సిఎం జగన్ అధికారులకు సూచించారు. ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి అందుబాటులో ఎయిర్‌పోర్టులు ఉండటంతో పాటుగా సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ప్రయాణం సులభతరం అవుతుందని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయాన్ని అధికారులతో సిఎం జగన్ ఇంటరాక్ట్ అవుతున్న సందర్భాల్లో స్పష్టం చేస్తున్నారు. క్యాంగో విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావడం వలన వాణిజ్య ప్రయోజనాలుంటాయని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6 విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు, రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు వివరించారు. విజయనగరంజిల్లా భోగాపురం ఎయిర్‌పోర్టుకు న్యాయపరంగాచిక్కులు తొలిగాయి. అందువలన ఈ పోర్టు పనులు సత్వరం ప్రారంభించాలని సిఎం జగన్ ఆదేశించారు. నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయాల పనులు త్వరిత గతిన పూర్తికావాలని, ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు. నిర్వాహణలో ఉన్న విమానాశ్రయాల విస్తరణ పనులను కూడా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.

దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా పెండింగ్ సమస్యలు పరిష్కారంకావాలని, గన్నవరం విమానాశ్రయం విస్తరణ పనులపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని సిఎం అధికారులకు ఆదేశించారు. రద్దీకి తగినట్లుగా మౌలిక సదుపా ≫2



## వందేమాతరం.. జనగణమన..

### రెండింటికి సమాన హోదా

### రాష్ట్రాలకు కేంద్రం మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ, నవంబరు5:** జాతీయ గీతం జనగణమనకు, వందేమాతరం గేయానికి సమాన హోదా ఉందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. జాతీయ గీతం జనగణమనకి సమానమైన హోదాను వందేమాతరం గేయానికి కూడా కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కేంద్రం తాజాగా స్పందించింది. దేశంలోని ప్రతిపౌరుడు ఈ రెండింటికి సమాన గౌరవం ఇవ్వాలని స్పష్టం చేసింది. జనగణమనకి, వందేమాతరానికి సమాన గౌరవం, హోదా కల్పించేలామార్గదర్శకాలను రూపొందించేలా తగినఆదేశాలు ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టులో కొద్ది రోజుల క్రితం ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం కీలక పాత్ర పోషించిందని పిటిషనర్, న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో వందేమాతరానికి కూడా జనగణమన పాడేలా తగిన ఉత్తర్వులు ఇవ్వాలని అశ్విని ఉపాధ్యాయ విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని సభకు భారీ ఏర్పాట్లు

### 12న ఎయు కాలేజి గ్రౌండ్స్‌లో బహిరంగసభ

### 2 లక్షల మంది రావొచ్చని అంచనా

**విశాఖపట్నం, నవంబరు 5, ప్రభాతవార్త:** ఈనెల 12న విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రధాన గ్రౌండ్‌లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈమేరకు రాజ్య సభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఇతర ప్రముఖులు అధికారులతో కలిసి శనివారం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశం, హెలీప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటి వరకూ పూర్తయిన పనులు, చేపట్టబోయే పనులు గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై పలు సూచనలు, సలహాలు అందించారు.

అనంతరం మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రధాన మంత్రి నరేంద్ర మెడీల బహిరంగ సభ, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. 10వ తేదీలోగా ఏర్పాట్లు పూర్తవుతాయని అన్నారు. ప్రధానమంత్రి రాక గురించి కొంత మంది సందేహాలు వెళ్లబుచ్చారు. అవి ఏ మాత్రం వాస్తవాలు కావన్నారు. 11వ తేదీన ప్రధాని, ముఖ్యమంత్రి విశాఖ చేరుకుంటారన్నారు. బహిరంగ సభ అనంతరం మధ్యాహ్నం ప్రధాని తిరుగు ప్రయాణమవుతారని వివరించారు. సుమారు 2 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వివరిస్తారన్నారు.



ప్రధాని బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎంపి విజయసాయి

**భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు ప్రతిపాదన...**

కోర్టులో అడ్డంకులు తొలగిపోవడంతో భోగాపురం ఎయిర్ పోర్టుకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రధానమంత్రి కార్యాలయానికి ఒక ప్రతిపాదన పంపించడం జరిగిందని విజయసాయిరెడ్డి అన్నారు. పిఎంఓ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే ఏడు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు భోగాపురం ఎయిర్ పోర్టు శంకుస్థాపన కూడా జరుగుతుందని అన్నారు. పర్యావరణానికి హాని జరుగుతుందన్నది పూర్తిగా తప్పుడు ప్రచారమని, నీడ నిచ్చే చెట్లను సమీపంలోనే వేరేప్రాంతానికి జాగ్రత్తగా తరలించడం జరుగుతుందని, టేకుచెట్లు మాత్రం ≫2



ఇప్పటం గ్రామంలో బాధితులతో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

## నేనున్నా.. పోరాడండి

### గుంతలను పూడ్చలేని, పనికిమాలిన ప్రభుత్వం

### బస్సు సౌకర్యంలేని గ్రామానికి వంద అడుగుల రోడ్లు

### జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**మంగళగిరి, నవంబరు 5, ప్రభాతవార్త :** రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చలేని ఈ సన్నాసి, పనికిమాలిన, దగుల్బాజీ ప్రభుత్వం బస్సు సౌకర్యం లేని గ్రామానికి వంద అడుగుల రోడ్డును వేస్తుందట...అని జనసేనన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించారు. అందుకు ఇప్పటం గ్రామంలో అత్యవసరంగా ఇళ్ళను పడగొట్టి పేదల బతుకులతో ఆడుతోందని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ మండిపడ్డారు. శనివారం ఇప్పటం గ్రామ సందర్శన అనంతరం మంగళగిరి జనసేన పార్టీకార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీకి ఇప్పటం గ్రామం ≫2


ఉద్రిక్తతల నడుమ పవన్ ఇప్పటం పర్యటన

అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు 2లో




## ఫైర్ ఆఫీసరుపై అట్రాసిటీ కేసు

### మరో ఇద్దరిపై కూడా..

### నరసాపురం డిఎస్పీ విచారణ

**తాడేపల్లిగూడెం, నవంబరు 5, ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అగ్ని మాపక అధికారితో పాటు మరో ఇద్దరు ఫైర్‌మెన్‌లుపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. ఇదే ఫైర్ స్టేషన్ లో ఫైర్‌మెన్‌గా పని చేస్తున్న ఏలేటి సాగర్‌బాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా నరసాపురం డిఎస్పీ శనివారం తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషన్ కు వచ్చి విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలేటి సాగర్‌బాబు తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషన్‌లో ఫైర్‌మెన్‌గా పని చేస్తున్నారు. ఈయన నాలుగు నెలల క్రితమే ఇక్కడకు వచ్చారు. తనతో పాటు మరొక ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషన్ లో ఫైర్ మెన్ లుగా పని చేస్తున్నామని, తమను ఫైర్ ఆఫీసర్ తో పాటు మరో ఇద్దరు లీడింగ్ ఫైర్‌మెన్ లు కులం పేరుతో దూషిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని బాధితుడు సాగర్‌బాబు మీడియా వద్ద వాపోయారు. ఇదేంటని ప్రశ్నిస్తే ఉన్నతాధికారులకు చెప్పి ఇక్కడ నుంచి పంపిచేస్తానని, సస్పెండ్ చేయిస్తానంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న తన పరిస్థితే ఇలా ఉంటే ≫2



## చంద్రబాబు, పవన్ ఒకే తరహా డ్రామా

### - మంత్రి జోగి రమేశ్

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు,పవన్ కల్యాణ్‌లు ఒకేతరహా డ్రామాలు ఆడుతున్నారని ఏపీ గృహనిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. ఆయన శనివారం వైకాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పవన్‌కల్యాణ్‌పై రిక్కి నిర్వహణ పేరుతో సాగించిన విషప్రచారం ఎంటో బట్ట బయలు అయిందన్నారు. తెలంగాణా ప్రభుత్వం వాళ్ళు ఎదురుగా పబ్‌కు వచ్చిన యువకులని, తాగి మాట్లాడుతుంటే పట్టుకున్నామని వెల్లడించిందన్నారు. రిక్కీ అంతా కట్టుకధ అని తెలిన తరువాత కుడా పవన్ కల్యాణ్ ఇప్పటం వచ్చిన తనపై రిక్కీ జరిగిందని అబద్దాలు మాట్లాడటాన్ని బట్టి చూస్తే రాజకీయంగా ఎంత దిగజారి అర్ధమవుతుందన్నారు. జనసేన అధినేతగా పవన్ కల్యాణ్ పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. అసత్యాలను నిజాలుగా నమ్మించడానికి చంద్రబాబు తన అనుకూల మాధ్యమాల ద్వారా విష ≫2

# తిరుమలేశుని ఆస్తులు భద్రమే!

### జాతీయ బ్యాంకుల్లో రూ.15,938 కోట్ల నగదు, 10,258 కిలోల బంగారం డిపాజిట్‌లు

### టిటిడి శ్వేతపత్రం విడుదల



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామికి భక్తులు పలు రకాలుగా వివిధ సందర్భాల్లో ఇచ్చిన బంగారు నగలు.నగదు,ఆస్తులు భద్రంగానే ఉన్నాయి. దేవదేవుడు శ్రీనివాసుడి దర్శనంకోసం రోజువారీగా వస్తున్న లక్షమంది భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి చెల్లిస్తున్న కానుకలు కూడా ఇందులో పేర్కొనబడ్డాయి. ఇలా ఇప్పటి వరకు తిరుమలేశునికి సంబంధించి ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పేరున వివిధ జాతీయ బ్యాంకుల్లో 15,938 కోట్ల రూపాయలు నగదు డిపాజిట్‌లు ఉన్నాయి. అలాగే బంగారం 10,258.37కిలోల బంగారం ఉన్నట్లు వెల్లడించింది. గత మూడేళ్ళలో వెంకన్న నగదు డిపాజిట్లు భారీగా పెరిగినట్లు టిటిడి తెలిపింది. 2019 జూన్‌నెలకు 13,025కోట్లు ఉండగా ప్రస్తుతం 15,938 కోట్లరూపాయలకు డిపాజిట్లు చేరాయి.

ఇక 2019 జూన్‌కి 7,339.74కిలోల బంగారం నిల్వ ఉండగా తాజాగా 10,258.37కిలోలకుచేరింది. శనివారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన డయల్ యువర్ ఇఓ కార్యక్రమం అనంతరం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఏడుకొండలస్వామి నగదుడిపాజిట్లు, బంగారం పై మీడియా ప్రతినిధు లకు శ్వేతపత్రం విడుదల చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం డిపాజిట్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెడుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న దుష్ప్రచారం అవాస్తవమని పేర్కొంది. కాలపరిమితి ముగుస్తున్న 5వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం బాండ్స్ రూపంలో డిపాజిట్ చేస్తున్నట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. టిటిడి ఇలా ఎప్పుడూ చేయదని తెలిపింది. జాతీయ బ్యాంకుల్లోనే టిటిడి ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు.

భక్తులు,దాతలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని కోరారు. కొందరు టిటిడిపై చేస్తున్న అసత్యప్రచారాలపై ఇఓ ధర్మారెడ్డి అసహనం, మండిపడ్డారు. ఈనెల 30వతేదీ జరగనున్న పాలకమండలి సమావేశంలో ఆనందనిలయం, అనంతస్వర్ణ మయంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 15,900 కోట్లు రూపాయలు వివిధ జాతీయ బ్యాంకుల్లోనే డిపాజిట్లు ఉన్నాయని స్పష్టం చేశారు. ఇదిలాఉండగా తిరుమల తిరుపతిదేవస్థానం ఆస్తులకు సంబంధించి యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంది. ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా జియో ఫెన్సింగ్‌తో రక్షణ చేపడుతోంది. దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామిపేరున 975 ఆస్తులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ఆస్తులన్నీటినీ పరిరక్షించుకునే దిశగా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే 29 ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన దాదాపు 23కోట్ల రూపాయలు విలువైన 20.45 ఎకరాల వెంకన్న భూములను టిటిడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 109 ఆస్తులను లీజుకు ఇవ్వడంతో టిటిడికి 4.15కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుంది.


డిసెంబరు 5న మరో 6 సీట్లకు ఉప ఎన్నిక 2లో



శనివారం సిక్కింలోని గ్యాంగ్టక్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# నేనున్నా.. పోరాడండి

అండగా నిలబడిందని కక్షతో, ఫ్యాక్షన్‌కు అలవాటు పడిన ముఖ్యమంత్రి... కావాలని కుట్రతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారన్నారు.ఇంకెన్ని రోజులు ఈ దాష్టీకాలు చేస్తారో చేయండి...ప్రజల్లో తిరుగుబాటు వస్తే మిమ్మల్ని కాపాడడం ఎవరితరం కాదని హెచ్చరించారు.ప్రజలకు వైఎస్సార్సీ ప్రభుత్వంపై కోపం కాదు.. ఆగ్రహం వస్తుందని చెప్పారు. వైఎస్సార్సీ ప్రభుత్వం వికృత చేష్టలతో ప్రజల ఆగ్రహానికి గురైతే భస్మం అవుతారు జాగ్రత్త అని హెచ్చరించారు. 15అడుగుల రోడ్డ విస్తరణకు మీకు మనసు రాలేదు కానీ..70 అడుగుల రోడ్డును 100అడుగులు చేయడానికి మాత్రం మీకు అత్యుత్సాహం అభివృద్ధి గుర్తుకు వచ్చిందా? నిలదీశారు. ఇప్పటం గ్రామం జనసేన పార్టీకి అండగా నిలబడిందని, వారికి కష్టమొస్తే మేము మా ప్రాణాలకు తెగించి అయిన వారిని కాపాడుకుంటామని చెప్పారు.ప్రతికూల పరిస్థితుల్లో మనకు తోడుగా నిలిచే వారిని ఎట్టిపరిస్థితుల్లో వదులుకోన్నారు.ఖచ్చితంగా ఇప్పటం గ్రామస్తులకు చివరి వరకు తోడుంటాం, ఎన్నికేసులు,మరెన్ని నిర్బంధాలు ఎదురైన ఈ పోరాటం ఆగదు.ఖచ్చితంగా ఇప్పటం గ్రామస్తులు తరపున న్యాయపోరాటం చేస్తాంఅని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కష్టంలో ఉన్న పేదవాడికి జనసేన పార్టీ తోడుగా నిలుస్తుందన్నారు.ఇక నుంచి జన సైనికులు బెలుతున్నాం...వైసిపి నాయకులు ప్రజాస్వామ్య భాషలో మాట్లాడితే అలాగే మాట్లాడండి...కాదు కూడదు అంటే వారి భాషలోనే మాట్లాడండి అని పిలుపునిచ్చారు.కేసులు,బెదిరింపులు,దౌర్జన్యాలు చేస్తామంటే వాటిని ఎదుర్కోవడానికి కార్యకర్తలతో పాటు తాను సిద్ధంగానే ఉన్నానని చెప్పారు.ఎంతకాలం వీరి ఆరాచకాలకు భయపెడితే అంతకాలం వైసీపీ ప్రభుత్వ రాక్షసత్వానికి అంతుండదన్నారు.కేవలం జనసేన పార్టీ ఆవిర్భావ సభ పెడితే స్థలం ఇచ్చిన వారిపై దౌర్జన్యానికి దిగుతున్న వైసీపీ ప్రభుత్వం ప్రతి లెక్కకు మీరు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందని వివరించారు.ఖచ్చితంగా జనసైనికులు సమిష్టిగా ఉండి...రాజ్యం పెట్టే బెదిరింపులకు ఏమాత్రం లొంగకుండా ఇదే పద్ధతిలో తెగింపుతో ముందుకు వెళ్లామని,మీకు మీ పవన్ కళ్యాణ్ ఉన్నాడు అన్నారు.

# ఒకే తరహా డ్రామా

ప్రచారం సాగిస్తున్నారన్నారని ఆరోపించారు.తాజాగా నాటకాల్లో పార్ట్-1 పవన్‌పై రెక్కీ, నందిగామలో చంద్రబాబుపై రాయి విసరడం,పార్ట్_-2 నందిగామలో చంద్రబాబుపై నందిగామలో రాయి విసరడం అని ఆరోపించారు.పార్ట్- 3 ఇప్పటంలో పవన్ కల్యాణ్ పిచ్చి ప్రేలాపనలాడటం అని వివరించారు.ఇప్పటంలో రోడ్డు విస్తరణ కోసం కొన్ని అక్రమణలను తొలిగించారన్నారు.రోడ్ల నిర్మాణంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.రెండు చోట్ల పోటీ చేసి గెలవలేని అసమర్దుడు పవన్ అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నాడని ,ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నాడన్నారు.చంద్రబాబు.పవన్ కల్యాణ్ కలిసినా మా ప్రభుత్వాన్ని ఇంచు కుడా కదల్చలేరన్నారు.

# అన్ని జిల్లాల్లో ఏర్‌పోర్టులు

యాలు, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సిఎం జగన్ తెలిపారు.పోర్టులపైన సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు ఇస్తూ రాష్ట్రంలో చేపడుతున్న 9 ఫిషింగ్ హార్బర్లు, 3 పోర్టులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని నిర్మాణం చేపట్టి, పనులు వేగవంతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరగాల్సివుందన్నారు. ఎక్కడా విమానాశ్రయాలకు తగిన రోడ్లు లేవనే మాట రాకూడదన్నారు, భావనపాడు, రామాయ పట్నం పోర్టుల పనులు త్వరలో ప్రారంభమవు తాయని సిఎంకు అధికారులు వివరించారు. ఫిషింగ్ హార్బర్లు రాష్ట్రంలోని 9 ఫిషింగ్ హార్బర్లలో తొలిదశలో నిర్మాణం చేపడుతున్న 4 ఫిషింగ్ హార్బర్లను త్వరలో పూర్తి చేస్తామని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. తొలి దశలో ఉప్పాడ (తూర్పుగోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వల దిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో చేపడుతున్న మిగిలిన 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలపరిమితితో నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఈ 5 ఫిషింగ్ హార్బర్లకు త్వరలోనే టెండర్లు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. ఫేజ్-2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖ పట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం కానున్నాయని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. నౌకాశ్రయాలరోడ్లును బాగుచేయ డానికి ఇప్పటి వరకు టెండర్లు పిలిచారన్నారు. విజయవాడ- బెంగుళూరు, విశాఖ పీలనాగర్-సబ్బవరం,అనకాపల్లి నుంచి ఆనందపురం రోడ్ల లో ప్లైఓవర్లురోడ్లు,వంతెనలు పూర్తయిన చోట అప్రోచ్ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సులభతర వ్యాపారంగంలో అత్యంత పురోగతిని సాధించిందని తెలిపారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్టణం, మచిలీ పట్టణం,భావనపాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫీల్డ్(హరిత నౌకాశ్రయాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

24నెలల్లో రామయ పట్టణం రోడ్డునిర్మాణం పూర్తి,రూ.2647కోట్లుతో మొదటి విడుతలో నాలుగు బెర్తులు పూర్తి చేయాలన్నారు. రామాయపట్టణం పోర్టు పనులు ప్రారంభమవుతాయన్నారు త్వరలో భావనపాడు పోర్టుకు, టెండర్ల ప్రక్రియముగుస్తుందన్నారు. దేశ ఆర్థిక పురోగతిలో బ్లూ ఎకానమీగా భావించే మత్స్యసంపద, సముద్ర ఉత్పత్తులద్వారా రాష్ట్రం ఆర్థికంగా ప్రగతిని సాధిస్తోందన్నారు. పాల్గొన్న సిఎం జగన్మోహనరెడ్డి కీలకంగా మాట్లాడుతూ ప్రపంచ సముద్రయాన రంగంలో భారత్ ఒక విశిష్ట గుర్తింపును ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఒక విశిష్ట గుర్తింపు సాధి స్తోందన్న నమ్మకం తమకుందన్నారు.పారిశ్రామిక పురోగతి,పోర్టు ఎకానమీకి మన దేశంలో రేవులు కలిగిన రాష్ట్రాలు ముఖ్య భూమికను పోషిస్తు న్నాయన్నారు.ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమయ్యేం దుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురుతర బాధ్యతను నిర్వహిస్తోందన్నారు.దేశ వాణిజ్యరంగంలో 95 శాతం వాణిజ్య విలువలో 70శాతం వరకు మారిటైమ్ ద్వారానే సాగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు,మరో పది గుర్తించిన ఒడ రేవులు ఉన్నాయన్నారు. వాటన్నింటిలో ప్రపంచ స్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకుల(కార్గో) రవాణా జరుగు తోందన్నారు. 2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రీన్ పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకదర్శకాలను తీసుకుంటుందన్నారు. సరుకుల రవాణాకు పూర్తి అనుకూలంగా ఈ పోర్టులు ఉంటాయన్నారు. వీటి ద్వారా ఏటా 100 మిలియన్ టన్నుల కార్గో రవాణాకు వీలు చిక్కు తుందన్నారు.రాష్ట్రంలో ఆక్వా వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రవాణా వ్యవస్థ పటిష్టమైతే వాణిజ్య ప్రయోజ నాలతో పాటుగా రాష్ట్రానికి ఆర్థిక వనరులు పెరుగుతాయన్నారు.

విశాఖ, విజయవాడ, తిరుపతి విమానా శ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాల్లో అత్యుత్త మంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా కేంద్రంతో అన్ని సంప్రదింపులు జరపాలన్నారు.అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. విజయవాడ నుంచి దుబాయ్ దేశాలకు విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయన్నారు.


శనివారం పంజాబ్‌లో రాధాస్వామి సత్సంగ్‌ను సందర్శించిన ప్రధాని మోడీ

# డిసెంబరు 5న మరో 6 సీట్లకు ఉప ఎన్నిక

## 8న ఫలితాలు వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 5:** కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఉప ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసింది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్-గుజరాత్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణపైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో తాజాగా ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఉన్న 5 అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానానికి షెడ్యూల్‌ను విడుదల చేసింది. యుపి మాజీ సిఎం సమాజ్‌వాదీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ మరణంతో ఖాళీ అయిన ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి పార్లమెంట్ స్థానానికి షెడ్యూల్ ప్రకటించారు. దీంతో పాటుగా ఒడిశాలోని పదంపూర్, రాజస్థాన్‌లోని సర్దార్‌షహర్, బీహార్ లోని కుర్హానీ, ఛత్తీస్‌గఢ్‌లోని భానుప్రతాపూర్, ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ నియోజకవర్గాల్లో డిసెంబర్ 5వ తేదీన పోలింగ్, 8వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈసి నోటీఫికేషన్ ప్రకారం డిసెంబర్ 8వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది.

# భారీ ఏర్పాట్లు

ఆక్షన్ వేస్తామన్నారు. ఒక చెట్టు తొలగిస్తున్నం దుకు గాను 10 చెట్లు నాటడం జరుగుతుందని వాల్టా చట్టంలోబడే చెట్లు తరలింపు, తొలగింపు, తిరిగి నాటడం వంటి పనులు చేపడుతున్నామ న్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయిస్తుందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమేయం ఉండదని దానిని తప్పు పట్టిన మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడుకు ఈ విషయం తెలియపోవడం బాధాకరమని ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. క్లారిటీ కోసం యనమల కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించారు. అప్పులు దిశగా ఎపి వెళ్తోందన్న ఆయన ఆరోపణలను ఖండించారు. యనమల వాస్తవాలు తెలుసుకోవాలని, టిడిపి ప్రభుత్వంలో ఉండే అప్పులు, ఇప్పటి అప్పులతో చూసుకోవాలని అన్నారు. అనవసరమైన రాజకీయ విమర్శలు చేయడం కన్నా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ అన్నారు.

# బెడిసికొట్టిన వ్యూహం!

జరుగుతున్న ప్రతి విషయంలోనూ కేంద్ర న్యాయస్థానం, రాష్ట్ర న్యాయస్థానాలలో రైతులకు సానుకూలంగానే తీర్పులు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సిఆర్‌డిఎ రద్దు విషయం, న్యాయస్థానాల్లో కేసు ఉపసంహరించుకున్నట్టు న్యాయమూర్తులకు తెలియజేసిన విషయం పాఠకులకు విధితమే. ఇటీవల రాజధాని పరిధిలోని భూముల్లో రాష్ట్రంలోని ఇళ్లు లేని పేదలకు నివాస స్థలాలను కేటాయించేందుకు చట్ట సవరణ చేస్తూ ఉభయ సభల్లో ఆమోదం తీసుకుంది. దీనిపై రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి సమస్యలు పరిష్కరించడంతో పాటు, రైతుల ప్లాట్లు అభివృద్ధి చేయకుండా ఇళ్ల స్థలాలు కేటాయించడానికి వీల్లేదంటూ పిటీషన్ దాఖలు చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయినప్పటికీ తీసుకున్న నిర్ణయాలపై న్యాయపరమైన చిక్కులను తొలగించడంలో ప్రభుత్వం విఫలవమైంది. ఈ దశలో మూడు రాజధానులు అమలు చేయడం వైఎస్సార్సీకి సాధ్యపడే విషయం కాదని పలు సామాజిక నేతలు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ ఏకైక రాజధాని అమరావతిని సాధించే విషయంలో ఐకాసా న్యాయ పోరాటం విజయవంతం అయ్యే అవకాశం ఉందని ప్రస్తుత పరిణామాలు తెలియజేస్తున్నాయి. గతంలో కేంద్రం, రాష్ట్రాల పరిధిలో రైతులకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు తీసుకొచ్చిన చట్టాలు ఎక్కడా కూడా న్యాయస్థానాల పరిధిలో నిలవలేదని రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చిన సంఘటనలు దేశ వ్యాప్తంగా జరగడమే నిదర్శనం.

# అట్రాసిటీ కేసు

ఇక మిగిలిన వారి పరిస్థితి ఏంటని కలత చెంది వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభకు గురై శుక్రవారం సాయంత్రం తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. సాగర్ బాబు ఫిర్యాదు మేరకు తాడేపల్లిగూడెం ఫైర్ ఆఫీసర్ గణేశ్న వెంకట రామారావు, లీడింగ్ ఫైర్‌మెన్‌లు రావూరి వెంకట సత్యనారాయణ, శ్రీశైలంలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. ఈ ఫిర్యాదు మేరకు నరసాపురం డిఎస్పీ వీరాంజనేయ రెడ్డి శనివారం తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషనకు వచ్చి విచారణ చేపట్టారు. అభియోగం ఎదుర్కొంటున్న ఫైర్ ఆఫీసర్ రామారావుతో పాటు మరో ఇద్దరిని సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బాధితుడు సాగర్‌బాబును కూడా డిఎస్పీ విచారించారు. ఈ సందర్భంగా బాధితుడు సాగర్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ తాను నాలుగు నెలల క్రితం ఇక్కడకు బదిలీ పై వచ్చానని తెలిపారు. అప్పటి నుంచి ఫైర్ ఆఫీసర్ రామారావు తనను మానసికంగా వేధించేవారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ కులం వాడు అని పేరుతో దూషించేవారని తెలిపారు. తనతో పాటు మరో ఎస్సీ కులానికి చెందిన ఫైర్‌మెన్ ను కూడా ఇదే విధంగా ఫైర్ ఆఫీసర్ వేధించేవారని వివరించారు. తాను అగ్ని మాపక శాఖ ఎస్సీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నానని, తననే ఈ విధంగా వేధించడం వల్ల భరించలేకపోయానని తెలిపారు. ఏదైనా మాట్లాడితే తనపై అధికారులకు వ్యతిరేకంగా రిపోర్టులు పంపుతానని బెదిరించేవారని సాగర్ బాబు తెలిపారు. దీంతో ఇక తట్టుకోలేక శుక్రవారం సాయంత్రం తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. ఈ ఫిర్యాదు పై విచారణకు వచ్చిన నరసాపురం డిఎస్పీ వీరాంజనేయ రెడ్డి మాట్లాడుతూ సాగర్‌బాబు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణకు వచ్చానని తెలిపారు. విచారణ మొదలయిందని ఇంకా కొనసాగుతుందన్నారు. మరో రెండు రోజుల్లో మళ్లీ విచారణకు వస్తానన్నారు. విచారణ అనంతరం పూర్తిస్థాయిలో మాట్లాడగలనన్నారు. దీనిపై అభియోగం ఎదుర్కొంటున్న ఫైర్ ఆఫీసర్ రామారావు ను వివరణ కోరగా డిఎస్పీ విచారణ జరుగుతోందని, అది పూర్తయ్యేవరకు తాను ఎటువంటి సమాచారం ఇవ్వలేనని తెలిపారు.

# ఉద్రిక్తతల నడుమ పవన్ ఇప్పటం పర్యటన

**అమరావతి, నవంబర్ 5, ప్రభాతవార్త :** జనసేన వ్యవస్థాపకుడు పవన్‌కల్యాణ్ మంగళగిరి ఇప్పటం గ్రామ పర్యటన తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగింది. ముందుగానే భారీగా పోలీసుల మోహరించి పవన్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. జనసేన కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకోవడంతో కాలినడకన ఇప్పటం గ్రామానికి బయలుదేరారు. ఈ సమయంలో పోలీసులతో వాగ్వివాదం జరిగింది. ఆగ్రహించిన జనసేన కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. పవన్ వారిని ఉద్యమాలు చేయవద్దని సముదాయించి ఇప్పటం గ్రామానికి బయలుదేరారు. కొంతదూరం నడిచిన తరువాత కారులో ఆయన గ్రామానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు గుమికూడారు. ఇప్పటంలో ఇళ్లు కూల్చివేతకు గురైన బాధిత కుటుంబాలతో పవన్ మాట్లాడారు. కూల్చివేతల సమయంలో పోలీసులు తమపై దౌర్జన్యంగా వ్యవహరించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం జనసేన సభకు తాము అనుకూలంగా వ్యవహరించామన్న కారణంగా తమపై కక్షతో ఇళ్లను కూల్చివేశారని కొందరు బాధితులు ఆరోపించారు. ఇళ్లు కోల్పోయిన వారిపై సానుభూతితో తాను వారితో మాట్లాడటానికి వస్తేపోలీసులు అడ్డుకోవడం దురదృష్ట కరమని పవన్ అన్నారు. వందల సంఖ్యలో పోలీసులు ఇక్కడ విధుల్లో ఉండటం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. కొట్టాలని ఉంటే కొట్టండి, తిట్టుకుంటే తిట్టండి, అడ్డుకుంటే అడ్డుకోండి, కావాలంటే అరెస్ట్‌లు కూడా చేసుకోండి ఎన్‌కౌంటర్ చేస్తానన్నా భయపడను అయితే బాధితులను పరామర్శించకుండా ఇక్కడి నుంచి వెళ్లేది లేదని పవన్ ఆవేశంతో అన్నారు. పోలీసుల పరిస్థితి చూస్తే తనకు జాలి కలుగుతుందని, అయితే వారిపై గౌరవం ఉందని, వత్తిళ్ల కారణంగా వారు ఇబ్బందులు పడుతున్నారని పవన్ అన్నాను. జనసేన కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా వ్యవహరించవద్దని పిలుపు ఇచ్చారు. బాధితులకు జనసేన మద్దతుగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. 8 నెలల గర్భిణీ తన ఇంటిని కూల్చవద్దని ప్రాధేయపడినా వదలలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటం గ్రామ సందర్శన తరువాత తిరుగు ప్రయాణంలో పెద వడ్లమూడి - ఇప్పటం మధ్య మల్లె తోటల్లో పని చేసుకుంటున్న రైతులను, కూలీలను పవన్ పలకరించారు. తోటలోకి వెళ్లి వారి సాదకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. పూల తోటల వల్ల తమకు ఆదాయం అంతగా రావడం లేదని, మార్కెట్‌లో ధరలు చాలా తక్కువగా ఉన్నాయని రైతులు వివరించారు. పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదని వారు వాపోయారు. జనసేన పార్టీ రైతులకు, నిరుపేదలకు అండగా ఉంటుందని, ఇబ్బందులు కలిగితే తనను సంప్రదించాలని వారికి భరోసా ఇచ్చి అక్కడి నుంచి కదిలారు.

## వారం - వర్జ్యం

**6-11-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
త్రయోదశి మ.3-57; రేవతి రా.12-19
వర్జ్యం మ.12-28 ల 02-02
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. దేశాంతర ప్రయాణ సూచన.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు. చర్చలు వాయిదా.

**మిథునం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రయాణం లాభిస్తుంది.

**కర్కాటకం:** ముఖ్యమైన పనులు వాయిదా. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**సింహం:** కుటుంబంలో మనస్పర్థలు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**కన్య:** నూతన వస్తువులు సమకూర్చుకుంటారు. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. విదేశీ ప్రయాణ సూచన.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. ప్రముఖులతో పరిచయం.


**ధనుస్సు:** చిరకాల కోరిక తీరుతుంది. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**మకరం:** స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరిచయం. ఆర్థిక ఇబ్బందులుంటాయి. గృహ ప్రాప్తి.

**మీనం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి. ఉద్యోగులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.74కోట్లు
మరణాలు-66.04 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 1080
మరణాలు - 5

**తెలంగాణలో**
తాజా కేసులు- 66
మృతులు -0

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:05/11/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 152386
2nd Prize Rs.7000/- 88173
3rd Prize Rs.3500/-
19613 21453 29241 31420 34915
55344 65705 69738 75013 96938
4th Prize Rs.200/-
0919 1588 2920 4390 6118 6649 7588
8383 9552 9650
5th Prize Rs.100/-
0662 2191 2720 5203 5300 5468 7016
7322 8988 9457
6th Prize Rs.50/-
0032 1996 3998 5707 6992 8093 8890
0070 2029 4072 5903 7025 8103 8939
0217 2082 4129 5912 7043 8118 8992
0333 2333 4245 5938 7091 8143 9158
0342 2598 4336 5948 7103 8246 9235
0386 2746 4514 6200 7106 8251 9257
0672 2955 4759 6437 7229 8320 9384
1276 2982 4815 6486 7244 8331 9503
1309 3180 4899 6576 7452 8354 9919
1327 3371 5036 6619 7460 8573 9974
1437 3407 5144 6722 7478 8653
1487 3522 5475 6767 7744 8742
1603 3646 5480 6827 7907 8758
1616 3730 5482 6953 7959 8825
1930 3873 5527 6971 7981 8868

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 851694
2nd Prize Rs.7000/- 18468
3rd Prize Rs.3500/-
13386 37127 60248 61909 66284
73501 74796 78243 89631 98911
4th Prize Rs.200/-
0568 1188 3832 5686 6164 6388 7877
8226 8681 9416
5th Prize Rs.100/-
0272 0411 0983 1221 1997 3670 5282
5425 8575 9162
6th Prize Rs.50/-
0072 1170 3033 5140 6653 7638 8875
0081 1355 3143 5193 6738 7720 9018
0149 1444 3156 5229 6743 7832 9114
0177 1494 3269 5430 6750 7851 9222
0208 1770 3336 5482 6873 8020 9231
0400 1862 3816 5721 6991 8048 9607
0546 1947 3839 5772 6992 8061 9853
0608 2215 3910 6127 7190 8066 9917
0624 2220 4229 6133 7248 8088 9926
0725 2442 4522 6168 7385 8229 9986
0901 2679 4578 6171 7397 8387
0925 2680 4820 6405 7412 8390
1040 2732 4955 6407 7494 8453
1069 3005 5008 6495 7524 8555
1096 3018 5104 6533 7618 8790

### ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:05/11/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 468257
2nd Prize Rs.7000/- 81308
3rd Prize Rs.3500/-
06876 20760 38368 39570 49021
68022 69374 72307 85448 91989
4th Prize Rs.200/-
0116 0519 1582 2287 2323 5447 5510
6910 7354 7601
5th Prize Rs.100/-
0482 1265 1515 2032 2374 3917 5417
6529 9838 9934
6th Prize Rs.50/-
0098 1357 2363 4497 5805 7505 8993
0164 1413 2729 4554 5908 7638 9145
0308 1417 2756 4654 6144 7676 9285
0343 1463 2774 4755 6419 7721 9491
0517 1508 2813 4780 6481 7796 9524
0707 1735 2926 4843 6557 7845 9577
0721 1739 3026 4877 6562 7983 9850
0758 1861 3463 4910 6593 8046 9877
0768 1888 3672 4944 6721 8069 9878
1065 1927 3894 5002 6748 8212 9917
1083 2146 3905 5028 7101 8258
1157 2197 3998 5118 7157 8310
1279 2217 4042 5293 7349 8618
1284 2233 4415 5531 7360 8629
1324 2309 4487 5721 7487 8868

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 959683
2nd Prize Rs.7000/- 41218
3rd Prize Rs.3500/-
19209 21261 39350 39996 50566
52059 68744 73230 75628 93204
4th Prize Rs.200/-
0345 0871 2798 3470 4580 5112 5250
6670 6741 9420
5th Prize Rs.100/-
0033 1705 2486 2779 3687 4282 5968
8871 9365 9596
6th Prize Rs.50/-
0156 1269 2691 4696 6819 8170 9450
0236 1286 2934 5307 7084 8188 9478
0365 1303 2981 5398 7370 8259 9494
0427 1410 3101 5626 7474 8327 9725
0496 1569 3152 5668 7511 8360 9795
0532 1669 3260 5701 7616 8503 9805
0579 1732 3288 5813 7719 8767 9881
0616 1883 3820 5953 7809 8846 9891
0638 1911 3968 6322 7896 8874 9935
0681 1927 4100 6357 7937 9031 9937
0710 2135 4123 6386 8041 9092
0861 2231 4284 6530 8079 9141
0919 2391 4307 6612 8083 9203
1245 2399 4330 6727 8127 9408
1248 2454 4431 6757 8133 9436

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:05/11/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 519929
2nd Prize Rs.7000/- 04265
3rd Prize Rs.3500/-
04713 07412 09180 15043 29802
38083 62542 66959 76941 84549
4th Prize Rs.200/-
1498 3918 5099 6606 6744 7355 8730
8810 8825 9687
5th Prize Rs.100/-
0048 0225 0270 1392 2404 3591 6160
6336 6392 7722
6th Prize Rs.50/-
0014 1280 3190 5168 6581 8310 9232
0049 1610 3326 5258 6803 8340 9477
0163 1714 3897 5279 6982 8615 9557
0251 1728 3949 5820 6991 8619 9560
0275 2120 3959 5832 7069 8626 9597
0314 2162 4028 5904 7265 8633 9640
0581 2504 4152 6071 7311 8711 9674
0737 2560 4156 6127 7340 8738 9692
0742 2613 4281 6144 7399 8767 9920
0765 2662 4369 6149 7508 8847 9981
0839 2668 4450 6180 7782 8880
0900 2787 4666 6270 7813 8931
1026 2828 4670 6386 8143 8980
1065 2917 4736 6423 8237 9065
1247 3117 4743 6545 8241 9076

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 287241
2nd Prize Rs.7000/- 00832
3rd Prize Rs.3500/-
02957 38854 41024 54825 61744
65401 73576 76950 78476 82337
4th Prize Rs.200/-
2416 2813 3098 3305 4351 5204 6255
7676 7726 9784
5th Prize Rs.100/-
0926 3258 3602 6550 8165 9046 9159
9564 9720 9897
6th Prize Rs.50/-
0013 1347 2940 4725 6235 7541 8953
0080 1374 2945 4823 6706 7547 8982
0112 1510 3281 4948 6774 7628 9015
0134 1923 3463 5160 6818 7782 9262
0259 2054 3617 5168 6856 7914 9397
0581 2083 3690 5264 6877 7930 9477
0592 2105 3784 5416 6915 8082 9557
0697 2107 3938 5521 6947 8088 9566
0760 2114 4215 5747 7024 8100 9601
0879 2275 4368 5978 7099 8344 9667
1239 2332 4408 5997 7182 8393
1245 2507 4427 6040 7205 8574
1267 2618 4439 6089 7272 8641
1290 2745 4552 6155 7296 8671
1294 2844 4685 6158 7361 8792

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:05/11/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 736130
2nd Prize Rs.7000/- 84865
3rd Prize Rs.3500/-
03266 11401 11865 38215 60693
66135 79468 81202 89719 96603
4th Prize Rs.200/-
0731 2178 2897 3145 6301 6678 7235
7249 7636 8868
5th Prize Rs.100/-
0318 0990 1350 2640 3293 3519 5459
5531 5601 9590
6th Prize Rs.50/-
0033 1524 2542 4451 6028 7827 9049
0178 1631 2973 4526 6086 7979 9208
0202 1790 2996 4775 6094 8009 9227
0254 1812 3055 4982 6433 8160 9327
0476 1821 3089 5124 6492 8263 9475
0499 1948 3173 5147 6617 8265 9501
0569 2114 3327 5344 6753 8355 9612
0594 2137 3334 5345 6970 8371 9706
0596 2171 3632 5462 7160 8460 9822
0675 2305 3680 5463 7404 8474 9847
0811 2317 3689 5494 7405 8527
1262 2326 3736 5560 7557 8579
1274 2426 3751 5741 7781 8591
1427 2476 4180 5916 7799 8709
1482 2518 4182 5979 7811 8796

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 336475
2nd Prize Rs.7000/- 56193
3rd Prize Rs.3500/-
03989 09372 18110 22109 69601
69788 71369 74510 82236 94749
4th Prize Rs.200/-
0187 1737 2175 3136 3854 7468 8095
8570 9580 9644
5th Prize Rs.100/-
0027 1455 2007 3495 3883 4011 4556
6312 7209 8175
6th Prize Rs.50/-
0049 0954 3160 4753 6107 7268 8750
0075 1022 3227 4942 6132 7471 8873
0196 1132 3300 4975 6140 7512 8955
0286 1621 3403 4985 6303 7583 9050
0423 1834 3618 5130 6315 7755 9083
0471 1874 3649 5187 6401 7825 9549
0613 2189 3658 5263 6477 7936 9589
0652 2244 3888 5338 6547 7968 9591
0663 2285 3908 5357 6578 8024 9770
0708 2316 4056 5553 6819 8109 9849
0715 2372 4273 5773 6882 8161
0763 2431 4311 5964 7024 8183
0776 2562 4383 5981 7105 8341
0885 2970 4509 6007 7149 8387
0929 2974 4664 6068 7188 8421

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:05/11/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 232377
2nd Prize Rs.7000/- 56682
3rd Prize Rs.3500/-
02398 04872 05804 06917 26667
28269 39046 45038 59654 89244
4th Prize Rs.200/-
3844 3887 4270 5065 5929 7187 7815
8818 8857 9568
5th Prize Rs.100/-
0598 1315 1474 3298 3910 4950 6324
6483 7672 8017
6th Prize Rs.50/-
0270 1496 3324 4912 6396 7418 8993
0298 1770 3461 4920 6562 7513 9078
0436 1830 3479 4936 6675 7565 9188
0484 2054 3490 5071 6726 7718 9199
0584 2127 3637 5180 6888 7768 9293
0641 2755 3750 5212 6894 7861 9414
0867 2814 3935 5310 6942 7972 9533
1074 2820 4043 5364 6967 8022 9677
1080 2837 4325 5397 7009 8219 9753
1098 2968 4356 5398 7092 8265 9986
1188 3008 4362 5551 7119 8400
1262 3135 4648 5798 7155 8422
1310 3239 4741 5820 7240 8735
1399 3245 4799 5923 7314 8739
1483 3321 4834 6222 7323 8967

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 943631
2nd Prize Rs.7000/- 62728
3rd Prize Rs.3500/-
06874 25610 28415 36938 45110
53835 63452 69221 83022 84331
4th Prize Rs.200/-
1249 3466 4129 7250 7747 8008 8163
8557 8836 9114
5th Prize Rs.100/-
3035 3936 4053 4562 4638 5526 8655
9458 9594 9723
6th Prize Rs.50/-
0265 1810 3295 4486 6523 7914 9268
0366 1873 3386 4528 6540 7973 9354
0746 1937 3477 4536 6842 8070 9460
0758 2014 3505 4833 6963 8095 9519
0780 2110 3558 4866 7011 8287 9539
1016 2306 3683 5075 7040 8511 9571
1169 2364 4004 5090 7048 8680 9600
1220 2369 4007 5211 7218 8740 9631
1238 2394 4015 5300 7317 8853 9801
1314 2810 4041 5569 7354 9032 9852
1385 2842 4179 6024 7529 9049
1492 3026 4191 6088 7621 9074
1561 3139 4192 6227 7645 9147
1566 3168 4193 6234 7697 9206
1786 3233 4275 6499 7873 9213

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:05/11/22

SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 139214
2nd Prize Rs.7000/- 41112
3rd Prize Rs.3500/-
17217 28537 39341 41721 52402
63116 63969 74834 85636 96545
4th Prize Rs.200/-
0396 1187 1343 1411 1931 4856 6908
7578 8425 9183
5th Prize Rs.100/-
0069 0590 1694 3550 4137 4682 5291
7016 7422 8556
6th Prize Rs.50/-
0167 1590 3310 4335 5663 7368 9104
0266 1609 3356 4477 5693 7388 9309
0362 1732 3391 4489 5717 7415 9347
0444 1943 3468 4512 5718 7418 9555
0524 2100 3480 4574 5795 7588 9599
1014 2455 3584 4657 6166 7628 9727
1107 2477 3610 4663 6195 7914 9741
1108 2714 3639 4991 6403 8123 9773
1113 2722 3984 5118 6478 8321 9919
1331 2789 3990 5144 6550 8480 9927
1398 3007 4001 5447 6829 8562
1419 3068 4004 5512 6879 8573
1485 3173 4051 5528 7084 8613
1523 3280 4243 5547 7117 8724
1559 3292 4263 5645 7126 8997

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 351209
2nd Prize Rs.7000/- 73109
3rd Prize Rs.3500/-
16964 23314 38483 49421 51753
62653 73402 73732 84341 95541
4th Prize Rs.200/-
1487 2992 3878 5327 5552 6281 6461
6922 8981 9580
5th Prize Rs.100/-
0043 0502 2522 2758 4902 5467 5857
6507 8398 9206
6th Prize Rs.50/-
0211 1773 3179 4659 6187 7543 9383
0344 1779 3253 4754 6209 7666 9423
0434 1824 3387 5062 6256 8008 9444
0516 2113 3766 5132 6257 8027 9564
0543 2355 3994 5138 6299 8033 9663
0768 2448 4124 5148 6395 8128 9739
0805 2549 4143 5478 6611 8203 9884
0939 2660 4155 5777 6805 8375 9886
0969 2748 4177 5835 6905 8551 9891
1029 2826 4398 5939 6907 8802 9961
1040 2958 4431 6061 6974 8807
1304 2986 4439 6095 7111 9012
1458 2995 4498 6109 7242 9318
1555 3145 4569 6149 7289 9367
1612 3156 4614 6169 7296 9378

# విద్యార్థులకు అవసరమైన వైద్యాన్ని అందిస్తున్నాం

## వైద్యుల పర్యవేక్షణలో విద్యార్థులు - ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

**కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్**

**శ్రీకాకుళం, నవంబర్ 5 ప్రభాతవార్త** ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటిలో విద్య నభ్యసిస్తూ అస్వస్థతకు గురైన విద్యార్థులకు అవసరమైన వైద్యాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రతి నిమిషం కూడా ప్రత్యేక దృష్టి సారిస్తూ పర్యవేక్షించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షిని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు సాధారణ ఆరోగ్య స్థితికి చేరుకునేంత వరకు ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువ అస్వస్థతకు గురైన విద్యార్థులను వేరే ఆసుపత్రికి పంపేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, మందులు ద్వారా సాధారణ స్థితికి చేరుకుంటారని వైద్యులు తెలియజేసినట్లు కలెక్టర్ వివరించారు. రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని ట్రిపుల్ ఐటిలో శుక్రవారం అస్వస్థతకు గురైన విద్యార్థులను కలెక్టర్ శనివారం ఉదయం పరామర్శించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీసిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. తదుపరి విశ్వవిద్యాలయంలోని వాటర్‌ప్లాంట్‌ను, మెస్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ కలుషిత ఆహారం కారణంగా శుక్రవారం నుంచి వాంతులు, కడుపునొప్పితో ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. అందులోకొంత మంది విద్యార్థులకు వైద్యాన్ని అందించి హాస్టల్‌కు పంపించడం జరిగిందని వివరించారు. మరికొందరు విద్యార్థులకు హాస్టల్‌లోనే సెలైన్ ఉంచి వైద్యాన్ని అందించినట్లు తెలిపారు. శనివారం కూడా కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురి కాడం వలన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మరియు వారి వైద్య బృందం దగ్గరుండి వైద్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. కొంత మంది ఎక్కువ అస్వస్థతకు గురైన వారిని వేరే ఆసుపత్రికి పంపే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కావున విద్యార్థులు, తల్లి దండ్రులు గాని ఆందోళన చెందన వసరం లేదన్నారు. విద్యార్థులను యాంటీ బయోటిక్స్ మందులు ద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతులవుతారని వైద్యులు సూచిం చినట్లు చెప్పారు. ప్రస్తుత విద్యార్థులకు పరిస్థితి విషమించకుండా ఉండేందుకు వైద్యులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అదే విధంగా కలుషిత ఆహారం జరగడానికి గల కారణాలను త్వరితగతిన తెలుసుకోవాలని, నిర్లక్ష్యం వలన జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంచాలకులు పి.జగదీశ్వరరావును కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ట్రిబుల్ ఐటి కళాశాల డైరెక్టర్ పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.మీనాక్షి, రెవెన్యూ డివిజనల్ అధికారి బొడ్డేపల్లి శాంతి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# శివయ్య సేవకు పోటెత్తిన భక్తులు

## 30వేల మంది దర్శనం రికార్డు స్థాయిలో అభిషేకాలు



**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** కార్తీక మాసం,వారంతంలో రద్దీ చోటు చేసుకుంది. తిరుపతిజిల్లాలోని తిరుమలేశుని సన్నిధి, తిరుచానూరులోని అమ్మవారి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయం భక్త జనులతో కిట కిట లాడుతున్నాయి.జనంలో భక్తి భావం పెరుగుతుంది. దాంతో ఆలయాలు కిట కిట లాడుతున్నాయి.అయితే ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనానికి తిప్పలు తప్పటం లేదు.దళారుల బాధ తొలగటం లేదు.వచ్చిన భక్తులు తమ ఇష్టదైవమైన భోళాశంకరుని దర్శించుకోవాలనే లక్ష్యంతో దర్శించుకుంటున్నారు. కార్తీక మాసం శివాలయ దర్శనం, ఇక్కడ దీపాలు వెలిగిస్తే మంచిదనే భావంతో భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ముఖ్యంగా శనివారం ఆలయానికి సుమారు 30వేల మంది భక్తులు వచ్చినట్లు సాయంత్రం దేవస్థానం అధికారులు అందించిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అయితే వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అలాగే భద్రత విషయంయంలో ఆచి తూచి అడుగులేస్తున్నారు. సంస్కరణలు చేపడుతున్నారు.అయినా ఇక్కడకు వచ్చిన భక్తులను దళారులుఏదో ఒక రూపంలో మభ్యపెడుతున్నారు. భక్తులను ఇబ్బంది పెడుతున్నారు. సంస్కరణలు చేపడుతున్న అధికారులు అమలులో విఫలమౌతున్నారు. దాంతో దొడ్డిదారి దర్శనలు పెరుగుతున్నాయి. సామాన్య భక్తులకు తిప్పలు తప్పటం లేదు.

**సంస్కరణలు ఘనం: ఆచరణ శూన్యం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి లెక్కలేనంత మంది అతిథులు వస్తున్నారు. దాంతో ఈ ఆలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తుల దర్శనం పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. అతిథుల ముసుగులో కొందరు తమ పబ్బం గడుపుకుంటున్నారు.ఆలయాధికారి ఏమో మధ్యవర్తులను కట్టడి చేయటానికి ఎంతో ప్రయత్నిస్తున్నారు కానీ పేరుకు సంస్కరణలు, రికార్డులు, నమోదులు. అయితే మధ్య వర్తుల దందా యథేచ్ఛగా సాగుతుంది. ఇక్కడి ఆలయంలో లెక్కకు మించి ఎపిఆర్ఓలు ఉండటంతో ఎవరు ఎవరిని దర్శనాలకు తీసుకెళుతున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆదివారం సాయంత్రం అందిన సమాచారం మేరకు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు వివరించారు.ఉదయం రాహుకాల సమయంలో శనీశ్వరస్వామి, రాహుకాల మండపాల వద్ద కిట కిట లాడారు. అలాగే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కిక్కిరిసి కనబడ్డారు. అయితే నిత్యం ఇఓ వికె సాగర్‌బాబు,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలో పరిశీనలు జరుపుతున్నారు. రాహుకేతుదోష నివారణ మండపాల్లో నిఘా పెట్టారు.అయితే దళారుల దందా కొనసాగుతూనే ఉంది.తెరచాటున సంభావనలు తీసుకుంటూనే ఉన్నారు. దొడ్డిదారి పూజలు నిరాటంకంగా సాగుతున్నాయి. ఓ వైపు అధికారులు నిబంధనలు ఉల్లఘించినారంటూ సస్పెషన్లు' చేస్తునే ఉన్నారు.అయినా ఇక్కడ కట్టడి కావటం లేదు. సామాన్య భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది.

**అభిషేకాల్లో రద్దీ రద్దీ రద్దీ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఉదయం నుంచి ఓ వైపు అభిషేకాలకు,మరో వైపు కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉదయం నుంచే కాకుండా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు రద్దీ ఏర్పడుతుంది. దాంతో అభిషేకాలకు హాజరయ్యే భక్తులు అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు.శనివారం కూడా అభిషేకాలకు సొమ్ములు చెల్లించిన వారు రన్నింగ్ క్యూతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. సాయంత్రం అభిషేకాలకు కూడా ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది.

**రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 1130 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 2076 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 2347 మంది, రూ.750టిక్కెట్లతో 1019, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 233 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 192 మంది, రూ.5వేల టిక్కెట్లు 55 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 61 శనీశ్వరాభిషేకాలు 72,మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 30 జరిగినట్లు సమాచారం అందించారు.



ఎస్ఆర్ఎంలో స్పేస్ ఎగ్జిబిషన్‌కు హాజరైన విద్యార్థులు

## ఎపి రాజధానిలో షార్ విజ్ఞాన ప్రదర్శనలు

**శ్రీహరికోట (తడ), నవంబర్ 5 ప్రభాతవార్త:** ఏపీ రాజధానిలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన మూడో రోజు కూడా విద్యార్థుల సందడితో కొనసాగింది. ఏపీఎస్ఆర్ఎం యూనివర్శిటీ క్యాంపస్‌లో మూడురోజుల పాటు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించాలని ముందుగా భావించినప్పటికీ జనం రద్దీ కారణంగా నాలుగో రోజు ఆదివారం దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు షార్ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, అణు ఇంధన శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇందులో షార్ నుంచి ప్రయోగించిన వివిధ రాకెట్ నమూనాలను తిలకించడానికి విద్యార్థులు ఆసక్తి చూపారు. శనివారం కూడా భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఇండియన్ అకాడమి ఆఫ్ సైన్సెస్ 88వ వార్షిక సమావేశాల సందర్భంగా ఈ సారి ఇస్రో అక్కడ తమవంతు పాత్ర పోషించింది.

# రేపు యాగంటిలో కార్తీక దీపోత్సవం

## 14న విశాఖపట్నంలో -తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు :టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో లోకక్షేమంతోబాటు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కార్తీకమాస దీపోత్స వాలను రేపు 7వ తేదీ సోమవారం ప్రసిద్ధ శైవపుణ్యక్షేత్రం యాగంటిలో జరుపుతోంది. అలాగే ఈనెల 14వతేదీ సోమవారం విశాఖపట్నంలో కార్తీకదీపోత్స వం వేడుకలు నిర్వహిస్తుంది. తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కార్తీకమాస బ్రహ్మోత్స వాలు ఈనెల 20వతేదీ నుంచి 28వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. వీటికి విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమంలో భాగంగా ముందుగా భక్తులనుద్దేశించి మాట్లాడారు. కార్తీకమాసంలో పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్స వాలువిజయవంతంగా నిర్వహించడంలో భాగంగా 24న గజవాహనం, 25న గరుడవాహనం, 27న రథోత్స వం, 28న పంచమీతీర్థం, 29న పుష్పయాగం జరుగుతాయన్నారు. అమ్మవారి బ్రహ్మోత్స వాల్లో చివరగా ఈనెల 28న జరిగే అమ్మ వారిపంచమీ తీర్థంకు లక్షలాదిగా విచ్చేసే భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడతామన్నారు. సామాన్య భక్తులు సులభంగా తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించు కునేందుకు వీలుగా తిరు పతిలోని శ్రీనివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్, గోవింద రాజస్వామి ఉచితసత్రాలు 2 వద్ద మొత్తం 30 కౌంటర్లులో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీజరుగుతోందన్నారు. ఈ టోకెన్లు శని, ఆది,సోమవారాల్లో 25వేలు, మిగతారోజుల్లో రోజుకు 15వేల టోకెన్లు జారీచేస్తున్నామన్నారు. నిర్ధేశిత కోటాపూర్తవగానే కౌంటర్లు మూసివేస్తున్నామన్నారు. టోకెన్ పొందిన భక్తులు తమకు కేటాయించిన సమయంలోనే తిరుమలకు చేరుకుని ఆలయంలోనికి రావాలన్నారు. కార్తీకమాసంలో విశేషపూజలు నిర్వహిస్తున్నామన్నారు. 9వతేదీ ఒంగోలులో శ్రీవారి కల్యాణం, ప్రపంచవ్యాప్తంగా ఈ కల్యాణాలను జరిపిస్తున్నామన్నారు.నవంబర్ 6నుంచి 13వరకు విదేశాల్లో శ్రీనివాసకల్యాణాలు నిర్వహిస్తున్నామని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా గడచిన అక్టోబర్ నెలలో 22.74లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, కానుకల రూపంలో హుండీ ఆదాయం 122.83కోట్లు రూపాయలు లభించిందన్నారు. 1.08కోట్లలడ్డూలు విక్రయాలు జరిగాయన్నారు. 10.25లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించినట్లు ఇఓ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఓ సదాభార్గవి , సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.



# ఎస్వీ గోసంరక్షణకు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి చెందిన పలు రకాల ట్రస్ట్‌లలో ఎస్వీగోసంరక్షణ ట్రస్ట్‌కు శనివారం 10లక్షల రూపాయలు విరాళాలందాయి. భువనేశ్వర్‌కు చెందిన శివం కాండెన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి రాఘవేంద్ర 10లక్షల విరాళాల చెక్కును ఇఓ ఏవి ధర్మారెడ్డికి అన్న మయ్య భవనంలో అందజేశారు.



# జగన్ అసమర్ధ ముఖ్యమంత్రి

## పిసిసి అధ్యక్షుడు డాక్టర్ శైలజానాథ్

**విజయవాడ.నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జగన్ ఆధ్వర్యంలో రాక్షస పాలన సాగుతోందని ఏపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజానాథ్ ఆరోపించారు.దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్ అండ్ కో పనిచేస్తున్నారని విమర్శించారు.శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ అసమర్ధ పాలనలో ప్రజలంతా అల్లాడుతున్నారన్నారు. ఆం ధ్రా విశ్వవిద్యాలయం బీఏ ప్రశ్నాపత్రంలో వైకాంగ్రెస్ పార్టీ విధానాలు, కార్యక్రమాలు గురించి ప్రశ్న ఇస్తారా అని ప్రశ్నించారు. విద్యార్థులకు విద్య నేర్పుతున్నారా! విద్వేషాలు రెచ్చగొడుతున్నారా? ఆ ప్రశ్నకు సమాధానంగా జగన్ మాట తప్పి మడమ తిప్పి మోసం చేయడం గురించి రాయామంటారా అని ప్రశ్నించారు. విపక్షాలపై కుట్రలు, కుతంత్రాలతో అక్రమ కేసులు,అరెస్టులు చేయిస్తున్న సంగతి అధికార పార్టీ విదానమని రాయాలా?,ఇసుక, మైనింగ్, మద్యం మాఫియాలతో పాటు, భూకబ్జాలే వైకాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మక కార్యక్రమాలని రాయాలా? అడ్డగోలుగా దోచుకోవడం, దాచుకోవడం, అక్రమంగా కేసులు పెట్టడమే జగన్ పాలన అని రాయాలా? రివర్స్ టెండరింగ్ పేరుతో,రాష్ట్రాన్ని రివర్స్ లో తిరోగమన దిశగా చేయడమే జగన్ విధానమని రాయాలా? విద్యార్థుల మేధోశక్తిని పెంచాల్సిన ప్రభుత్వం ఇటువంటి ప్రశ్నలు ఇస్తుందా? జగన్‌రెడ్డి, బొత్స కు మతి లేదు, ఐఏఎస్‌లు చదివిన వారికైనా ఉండాలా? అని ప్రశ్నించారు.

# శివయ్య సేవలో దేవరకొండ ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** దక్షిణ కాశిగా ప్రఖ్యాతి చెందిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో అతిధుల తాకిడి పెరుగుతుంది. ఈనేపధ్యంలో శనివారం తెలంగాణ నల్గొండ జిల్లా దేవరకొండ శాసనసభ్యుడు రవీంద్రకుమార్ కుటుంబసభ్యులతో విచ్చేసారు.వారికి ఆలయచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు.ఇక్కడకు వచ్చిన రవీంద్రకుమార్ ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు.

ఎపిఆర్ఓ శ్రీనాధ్ ఏర్పాట్లు చేసారు.సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఆయనకు పూజలకు ఏర్పాటు చేసారు. పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆయనకు ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.తరువాత స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆలయ ఏసి మల్లికార్జున్ ప్రసాద్,ఎపిఆర్ఓ శ్రీనాధ్‌లు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# శివయ్య సేవలో ప్రభుత్వ చీఫ్ విప్



ప్రభుత్వ చీఫ్ విప్ ప్రభాకర్‌రెడ్డికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందిస్తున్న వైకాపా నాయకులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్‌సి గంగుల ప్రభాకర్‌రెడ్డి కుంటుంబసమేతంగా పాల్గొన్నారు. వారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకానికి ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది.గతంలో ఉదయమే అభిషేకాలు నిర్వహించే వారు. అయితే సాయంత్రం వచ్చే విఐపిలకు ఈ దర్శన భాగ్యం లభించేది కాదు.ఈ సమస్యను గుర్తించిన గత పాలకమండలి ఇక్కడ మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని ప్రవేశ పెట్టారు. దాంతో మధ్యాహ్నం వచ్చే విఐపిలకు కూడా స్వామి అమ్మవార్ల సన్నిధిలో అభిషేకం భాగ్యం కల్గుతుంది.ఈ నేపధ్యంలో ప్రభుత్వ చీఫ్ విప్ గంగుల ప్రభాకర్‌రెడ్డి రాగా వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మెన్ ఆలయమర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.స్వామి సన్నిధానంలోని సంకల్పమండపం వద్ద వారికి వేదపండితులు సంకల్పం చేసారు. స్వామి అమ్మవార్ల అభిషేకంలో ప్రభాకర్‌రెడ్డి కుటుంబం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలను అందించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యుడు తాటిపర్తి చెంచురెడ్డి, రాజేంద్రప్రసాద్,ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# తిరుప్పావై ప్రవచనాల నిర్వహణకు అంగీకార పత్రాల ఆహ్వానం

## 25 లోపు పంపుకోవాలి

**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో ఈ ఏడాది రానున్న డిసెంబర్ 17నుంచి జనవరి 14వతేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించేందుకు సమర్ధులైన శ్రీవైష్ణవ సిద్దాంతం తెలిసిన విద్వాంసుల నుంచి అంగీకారపత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది. 2015 వ సంవత్స రం నుండి 2022 వరకు తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించిన విద్వాంసులు ఈ సంవత్స రం కూడా నిర్వహించేందుకు అంగీకారపత్రం తెలపాలని కోరింది. హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహిస్తోంది. అర్హులైన వారు ఈనెల 25వతేదీ సాయంత్రం 5గంటల లోపు "ప్రత్యేక అధికారి ,ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు,శ్వేత భవనం,టిటిడి తిరుపతి-517502" చిరునామాకు అంగీకారపత్రాలు పంపాల్సి ఉంటుంది. నమూనా అంగీకారపత్రాన్ని "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి"వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పూర్తి వివరాలకు టిటిడి ధార్మిక ప్రాజెక్టుల కార్యాలయాన్ని 9676120226 నంబర్‌కు కార్యాలయం పనిరోజుల్లో సంప్రదించాల్సి ఉంటుంది.

# 8న 12గంటలు శ్రీవారి ఆలయం మూత

**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రగ్రహణం సందర్భంగా 8వతేదీ మంగళవారం మరోసారి దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయం మూతబడనుంది. అన్ని రకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. 8వతేదీ ఏకంగా 12గంటల పాటు ఆలయ తలుపులు మూసివేస్తారు. చంద్రగ్రహణం కారణంగా 8వతేదీ మధ్యాహ్నం 2.39గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా మంగళవారం ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటల వరకు ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. బ్రేక్ దర్శనం, శ్రీవాణి, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, అన్ని రకాల ప్రత్యేక దర్శనాలురద్దుచేశారు. కల్యాణోత్స వం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్స వం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుతినిస్తారు.




GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE
EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME
STATION HQ (ECHS CELL) : SECUNDERABAD

EMPLOYMENT NOTICE

1. ECHS invites applications to engage following Medical & Para-Medical Staff on contractual basis in 16 x ECHS Polyclinics under the AOR of HQ TASA, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of ESM and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs.) | Vacancies | Location of vacancies (ECHS Polyclinics) | Interview Date |
|---|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Reserved for Retd Defence Officers) | 75,000/- | 03 | 01 x Karimnagar, 01 x Giddalur & 01 x Gulbarga | 05.12.2022 |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 04 | 01 x Giddalur, 01 x Golconda & 02 x Secunderabad-I (Trimulgherry) | |
| Gynaecologist | MD/MS Gynaecology | 1,00,000/- | 01 | Secunderabad-I (Trimulgherry) | |
| Medical Officer | MBBS | 75,000/- | 15 | 01 x Chittoor, 01 x Eluru, 02 x Giddalur, 01 x Golconda, 02 x Guntur, 01 x Karimnagar, 01 x Kurnool, 03 x Secunderabad-I (Trimulgherry), 02 x Secunderabad-II (Monda Market) & 01 x Regional Centre, Hyderabad | 06.12.2022 |
| Dental Officer | BDS | 75,000/- | 05 | 01 x Anantapur, 01 x Chittoor, 01 x Eluru, 01 x Kurnool & 01 x Vijayawada | MDS – 07.12.2022 BDS – 08.12.2022 |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 04 | 01 x Karimnagar, 01 x Golconda, 01 x Gulbarga & 01 x Guntur | 08.12.2022 |
| Lab Technician | B Sc Medical Lab Tech OR 10+2 with Science and Diploma in MLT | 28,100/- | 06 | 01 x Anantapur, 01 x Golconda, 01 x Gulbarga, 01 x Guntur, 01 x Karimnagar & 01 x Nellore | 09.12.2022 |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 01 | 01 x Golconda | |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 03 | 01 x Chittoor, 01 x Giddalur & 01 x Golconda | |
| Nursing Assistant | GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 01 | 01 x Kurnool | 10.12.2022 |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science stream (Physics, Chemistry & Biology) and Diploma in Pharmacy | 28,100/- | 12 | 01 x Chittoor, 01 x Eluru, 02 x Guntur, 01 x Khammam, 01 x Giddalur, 01 x Golconda, 01 x Gulbarga, 01 x Nellore, 02 x Secunderabad-I (Trimulgherry) & 01 x Vijayawada | |

2. **For Terms & Conditions, Application Form & Remuneration.** For detailed qualifications, work experience, age limits and other eligibility criteria, kindly see **www.echs.gov.in>Polices>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022**. Application Form can be collected from nearest Stn Headquarters or ECHS Polyclinic. For additional details, contact on Tele No. **7382361574** & email ID: **echsstnhqsecbad@gmail.com**. Preference will be given to the Ex-Servicemen. 3.**Submission of Applications. Station HQ ECHS Cell, c/o Bison URC Complex, Nag Mandir Road, Trimulgherry Post, Secunderabad 500015 Telangana State.** 4. **Last Date of Receipt of Applications. 19 November 2022.** No online applications will be accepted 5. **Interview Date, Timing & Venue.** Candidates must reach **Headquarters Telangana & Andhra Sub Area, Secunderabad at 08:00hrs** on the day of the interview. 6. Only candidates meeting the Qualitative Requirements should apply. 7. Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/diploma/any other course, work experience, proof of identity (Aadhar, Passport etc) and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. 8. No TA/DA is admissible. 9. Knowledge in Computers is desirable. 10. In the event of any posts falling vacant due to resignation/illness of present employees in any Polyclinic of HQ TASA between the date of publication of this notice and date of interview, the same will also be filled up through this interview of which the advertisement shall be given in all ECHS Polyclinics, Unit Run Canteens and Army Placement Node

కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగాఉందని, ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల ఓటింగ్ శాతం పడిపోయి,కనీసం డిపాజిట్ కూడా కష్టమేనన్న వాదనవినిపిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ భరోసాయాత్ర తరువాత అయినా నేతల పరిస్థితి ఎలాఉంటుందో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రాహుల్ భారత్‌జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. జిల్లాలోనేతలు ఉత్సాహంతో పాల్గొంటున్నారు. రాహుల్‌గాంధీ ప్రతి జిల్లాలో అన్నివర్గాల నేతలతో మమేక మవుతున్నారు.శనివారం నాటికి దాదాపుగా పది రోజుల యాత్రను పూర్తిచేశారు. దాదాపు 20 నుంచి 25 కిలోమీటర్ల మేర సాగి స్తున్న యాత్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిస్తున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి,రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌లు రెండు ప్రజా వ్యతిరేకవిధానాలకు పాల్పడుతున్నాయని, వేల కోట్ల భూములను అమ్మకాలు చేస్తున్నాయని, ప్రభుత్వరంగం సంస్థలను తమ అనుయాయులకు దారదత్తం చేస్తున్నారని మండిపడుతున్నారన్నారు. భారత భూ భాగాన్ని చైనా ఆక్రమించినా మోడీ చోద్యం చూస్తున్నారని మండిపడు తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి కమిషన్లకు తప్ప మరోదానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దేశాన్ని ఏకతాటిపై తీసుకుని రావడానికి ఈ యాత్ర లక్ష్యమని రాహుల్ అంటున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. ప్రధానంగా రాష్ట్రాలలో ఉన్న అధ్యక్షులు కింది స్థాయిలో ఉన్న కేడర్‌తో మమేకం కావాల్సింది ఉంది. అంతేకాకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు మేము ఉన్నామంటూ భరోసా కావాలి. భారత్ జోడో యాత్ర ప్రజలకు భరోసాతో పాటు తాము ఉన్న నమ్మకాన్ని కల్పిస్తుంది. ఈ జోష్‌ను ఎన్నికల వరకు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే.

# భారత్ జోడో యాత్రతో నేతల్లో నూతనోత్సాహం

**తిరుమలరావు**

తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో నూతనోత్సాహం నింపింది. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. కానీ తెలంగాణలోనే అధికారం పాకులాడాల్సిన దుస్థితి ఉంది. ప్రజలలో నమ్మకం కలిగించే నాయకుడు కానీ, పార్టీపై పట్టు ఉన్న నాయకుడు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అతీగతీలేకుండా పోయింది. కొందరు నేతలు పార్టీ మారితే, మరికొందరు పార్టీలో ఉన్నప్పటికీ తమకెందుకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీలో కోవర్టు ఉన్నారంటూ నేతలు ఒకరికొకరు తిట్టుకునే పరిస్థితులు ఉన్నాయి. పార్టీలో ఉన్న నేతలందరిని ఒక్క తాటిపై తేవడం అధిష్టానానికి, పార్టీ అధ్యక్షులకు కష్టంగా మారింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలోకి ఉద్యమ టిఆర్‌ఎస్ పార్టీ వచ్చింది. ఆ పార్టీని ఎదిరించే నాయకులు అంటూ లేకుండా పోయారు. తెలంగాణ వచ్చిన తరువాత రెండవసారి జరిగిన ఎన్నికల తరువాత ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోయి దారుణమైన పరిస్థితికి చేరింది. త్వరలో మరోసారి ఎన్నికలు రానున్నాదయి. అయినప్పటికీ ఇప్పటికీ నేతల మధ్య సయోధ్య ఏమాత్రం కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితులలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర నేత కొంతమేర ఉత్సాహాన్ని నింపిందని చెప్పొచ్చు. గత కొంత కాలంగా స్తబ్దతతగా ఉన్న రాష్ట్రకాంగ్రెస్ నేతలు ప్రస్తుతం రాహుల్‌గాంధీ యాత్రలో కలిసి కట్టుగా ముందుకు సాగుతున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన ఈ యాత్ర కాంగ్రెస్ కార్యకర్తలలో ఒక భరోసాను నింపుతుందని చెప్పొచ్చు. కాంగ్రెస్ పార్టీ పలు రాష్ట్రాలలో కనుమరుగు అవుతున్న నేపథ్యంలో భారత్ జోడో యాత్ర భరోసా కల్పిస్తుంది. కింది స్థాయి కేడర్ మొదలు రాష్ట్ర అధ్యక్షుల వరకు ప్రజలలోకి వెళ్లి సమస్యలు తెలుసుకునే వీలుతో పాటు, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందని, పరిస్థితులు, వాస్తవాలను అంచనావేసే తెలుసుకునే వీలు కలుగుతుంది. ఎదరించేవాడు లేకపోతే బెదిరించేవాడితే రాజ్యం అవుతుందని, చెడుపై యుద్ధానికి కాలమెప్పుడు ఓ వీరుడిని సృష్టిస్తుంది, అందుకే తామందరం రాహుల్‌గాంధీ అడుగులో అడుగు వేస్తూ అందరిని కలుపుతూ ముందుకు పోతున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. దేశంలో బెదిరించే వాడు రాజ్యం ఏలుతున్నాని అందుకే తమ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టారని, ఈ యాత్రను దేశ వ్యాప్తంగా సాగుతుందని, భారత్ జోడో యాత్ర కొత్త శకానికి నాంది పలుకుతుందన్న ధీమాను కాంగ్రెస్ శ్రేణులు వ్యక్తంచేస్తున్నారు. దేశంలో బిజెపి విద్వేష, మతతత్వం రాజకీయాలకు వ్యతిరేకంగా జాతీ సమైక్యత



కోసం రాహుల్‌గాంధీ ఎన్నో సంచలనాలు సృష్టిస్తున్నారని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు సాగుతున్న రాహుల్‌గాంధీ కవాతు తెలంగాణలో నేతలను ఏకధాటిపై నిలిచేలా చేసిందని చెప్పొచ్చు. తెలంగాణ కంటే ముందు జోడో యాత్ర నాలుగు రాష్ట్రాలలో 1500 కిలోమీటర్ల యాత్రను పూర్తి చేసితెలంగాణలోనఅడుగుపెట్టింది. కర్నాటకలోని రాయచూర్ నుంచి అక్టోబరు 23వ తేదీ ఉదయం 10గంటలకు తెలంగాణలో అడుగుపెట్టి, యాత్ర కొనసాగుతుంది. తెలంగాణాలోని మహబూబ్‌నగర్ జిల్లా గూడబెల్లూరుకు చేరి అక్కడి నుంచి యాత్ర కొనసాగింది. అయితే దీపావళి పండగ ఉండడంతో నాలుగు రోజులు బ్రేక్ తీసుకుని, 27వ తేది నుంచి తిరిగి మొదలైంది. తెలంగాణలో 16 రోజుల పాటు యాత్రకు ఉండేలా నేతలు ప్రణాళిక సిద్ధం చేశారు. మొత్తం 16 రోజుల పాటు 19 అసెంబ్లీ నియోజక వర్గాలు, ఏడు పార్లమెంటు నియోజకవర్గాల మీదుగా మొత్తం 375 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగేలా ప్రణాళిక సిద్ధం చేసి, ఆ దిశగాయాత్ర సాగుతుంది. ఈ యాత్ర తెలంగాణాలో నవంబరు 7వ తేదితో ముగియనుంది. తెలంగాణలో యాత్రను ముగించుకుని మహారాష్ట్రలోకి వెళ్తుంది. తెలంగాణలో ప్రతి రోజు 20-25కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతుంది. కొన్ని ప్రాంతాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, కార్నర్ మీటింగ్‌లతో యాత్ర ఉత్సాహంగా సాగు తుంది. తెలంగాణలో భారత్ జోడోయాత్ర ఉత్సాహం నింపింది. పార్టీ నేతలందరూ ఈ యాత్రలో పాల్గొంటున్నారు. దేశ వ్యాప్తంగా పరిస్థితులు పక్కనపెడితే రాష్ట్ర కాంగ్రెస్‌లో మాత్రం ఈ భారత్ జోడో యాత్ర ఎంతో ఉత్సాహాన్ని నింపుతున్నది. నేతలందరూ ఒకేదాటిపై వచ్చి యాత్రలో పాల్గొంటున్నారు. అయితే ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే క్షేత్రస్థాయిలో ఉన్న నేతల్లో భరోసా కనిపిస్తుంది. అయితే రాష్ట్రస్థాయిలో ఉన్న నేతలు ఇదేవిధంగా కలిసికట్టుగా ఉంటే భవిష్యత్తు భరోసా ఉంటుంది. అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో ఉన్న కేడర్‌కు సైతం భరోసా ఇచ్చినట్లు అవుతుందన్న వాదన వినిపిస్తుంది. కాంగ్రెస్ నుంచి ఇతర పార్టీలోకి వెళ్లే అవకాశాలు తక్కువగా ఉంటాయి. కానీ రాష్ట్ర కాంగ్రెస్ పరిస్థితి కొంత భిన్నంగా ఉంటుంది. ఎప్పుడు కలిసి ఉంటారో, ఎప్పుడు గొడవలు పెట్టుకుంటారో, ఎప్పుడు ఎవరు ఎవర్ని తిడతారో, పొగుడుతారో అంచనా వేయడం చాలా కష్టం. ప్రతిసారి నేతలు కలిసికట్టుగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలంటూ పార్టీ అధిష్టానం సూచిస్తూనే ఉంటుంది. కానీ కొందరు నేతలు మాత్రం అధిష్టానం మాటలను పట్టించుకోదు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహారం ఉంటుంది. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు ముందు కాంగ్రెస్ నేతలు వ్యవహారంపై ఆ పార్టీకి చెందిన నేతలే మండిపడుతున్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉందని,ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల ఓటింగ్ శాతం పడిపోయి,కనీసం డిపాజిట్ కూడా కష్టమేనన్న వాదన వినిపిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ భరోసా యాత్ర తరువాత అయినా నేతల పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రాహుల్ భారత్‌జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. జిల్లాలోనేతలు ఉత్సాహంతో పాల్గొంటున్నారు. రాహుల్‌గాంధీ ప్రతి జిల్లాలో అన్నివర్గాల నేతలతో మమేకమవుతున్నారు.శనివారం నాటికి దాదాపుగా పది రోజుల యాత్రను పూర్తిచేశారు. దాదాపు 20 నుంచి 25 కిలోమీటర్ల మేర సాగిస్తున్న యాత్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిస్తున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి,రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌లు రెండు ప్రజా వ్యతిరేకవిధానాలకు పాల్పడుతున్నాయని, వేల కోట్ల భూములను అమ్మకాలు చేస్తున్నాయని, ప్రభుత్వరంగం సంస్థలను తమ అనుయాయులకు దారదత్తం చేస్తున్నారని మండిపడుతున్నారన్నారు. భారత భూ భాగాన్ని చైనా ఆక్రమించినా మోడీ చోద్యం చూస్తున్నారని మండిపడు తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి కమిషన్లకు తప్ప మరోదానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దేశాన్ని ఏకతాటిపై తీసుకుని రావడానికి ఈ యాత్ర లక్ష్యమని రాహుల్ అంటున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. ప్రధానంగా రాష్ట్రాలలో ఉన్న అధ్యక్షులు కింది స్థాయిలో ఉన్న కేడర్‌తో మమేకం కావాల్సింది ఉంది. అంతేకాకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు మేము ఉన్నామంటూ భరోసా కావాలి. భారత్ జోడో యాత్ర ప్రజలకు భరోసాతో పాటు తాము ఉన్న నమ్మకాన్ని కల్పిస్తుంది. ఈ జోష్‌ను ఎన్నికల వరకు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే. ●

---

గుజరాత్

# ఇదీ మరచిపోదామా!

**ఎ.వి.వి ప్రసాద్**

ఇలాంటి విషాదాలు ఇంకా ఎన్ని సంభవించాలి?ఇంకా ఎంత మంది సాధారణ ప్రజలు తమ ప్రాణాలను అర్పించాలి? మోర్బిలోని తీగలవంతెన కూలిపోయి దాదాపు 140 మంది పెద్దలు, పిల్లలు మరణించిన తర్వాత కలిగే ప్రశ్నలవి. అటువంటి ప్రశ్నలే గతంలోను పలుమార్లు వేసుకున్నాం. అవే ప్రశ్నలు మళ్లీ నెమరువేసుకుంటున్నాం. అయితే సమాధానాలే లేవు. ప్రభుత్వాలో,అధికారులో చెప్పే సమాధానాలు తాత్కాలికమే. ప్రకటించే పరిహారాలూ తాత్కాలికమే. వాటి వల్ల ఎలాంటి శాశ్వత ప్రయోజనమూ, ఫలితమూ సిద్ధించదు. కుటుంబ సభ్యులను పోగొట్టుకొని విలపించేవారికి ఓ రెండులక్షలో,పదిలక్షలో ఇచ్చినాఊరట కలగదు.అయినా ఒక మనిషి ప్రాణానికి కొంత డబ్బు ఎలా ప్రత్యామ్నాయమవుతుంది? కాదు, అటువంటప్పుడు ప్రభుత్వాలు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి కదా! తీసుకోనప్పుడు ప్రజలు ఏంచేయాలి? అదే ఇప్పుడు ఆలోచించవలసి ఉంది.మాచ్చు నదిపైగల తీగలవంతెన గత ఆదివారం (30,అక్టోబరు) ప్రజాస్వామ్య పాలన చేస్తున్నామనుకునే ప్రభుత్వాలకు, అధికార యంత్రాంగానికి ఒక చెంపదెబ్బ.అటువంటి ఘటన కొత్తదీకాదు. మళ్లీ జరగనిదీకాదు. ఆ తీగలవంతెన 143 సంవత్సరాల క్రితంనాటిది. అంతకంటె పురాతనమైన వంతెనలు మరికొన్ని కూడా ఉన్నాయి. ఏదైనా జరిగేవరకు ప్రజలు, అధికారులు వాటిని నిర్భయంగానే ఉపయోగిస్తుంటారు.మోర్బివంతెనను కూడా అలాగే భావించారు. ఇప్పుడది కూలిపోయి, భారీగాప్రాణనష్టం జరిగింది. గనుక ప్రస్తుతం దానిగురించి మాట్లాడుతున్నారు. ఆ విచారణ, ఈ విచారణ అంటూ కొద్ది రోజులు కాలక్షేపం చేస్తారు.ఆతర్వాత ప్రజలూ మరచిపోతారు. ప్రభుత్వాలూ మరచిపోతాయి. 2018లో కోల్‌కతాలో ఓ పెద్ద ఫ్లైఓవర్ కూలిపోయి 24 మంది చనిపోతే మరచిపోయాం. అంతకుముందు 2011లో ఓ పాదచారుల వంతెన అరుణాచల్‌ప్రదేశ్‌లో కూలిపోయి 30మంది మరణిస్తే అదీ మరచిపోయాం.దానికంటె ఇంకా వెనుక 2003లో దామన్ గంగాబ్రిడ్జి కూలిపోయి 28 మంది స్కూలు పిల్లలు మరణిస్తే దానినీ మరచిపోయాం. మహారాష్ట్రలోని మహద్‌లో బ్రిటిష్ కాలంనాటి మరో బ్రిడ్జికూలిపోయి దాదాపు 40మంది మరణించినా ఎప్పుడో మరచిపోయాం. రాజస్థాన్, బీహార్, ఆంధ్రప్రదేశ్,కేరళ,ఇంకా మరికొన్ని రాష్ట్రాలలోను ఎన్నోబ్రిడ్జిలు కూలిపోయాయి.కొన్ని వందలమంది మరణించారు కూడా.అయినా వాటిని ఎప్పటికప్పుడు మరచిపోతూనేఉన్నాం.అందుకే అటువంటి విషాదకర ఘటన ఎప్పుడు జరిగినా అదికొత్తగా కనిపిస్తూంటుంది. పరిష్కారాలు తాత్కాలికంగానే లభించడంతో, ఎక్కడి సమస్య అక్కడే ఉంటోంది. ఒకటి మరచిపోగానే,మరొకటి ఎక్కడో అక్కడ జరుగుతూనే ఉంటుంది. అది పాత వంతెనే.పలుమార్లు మరమ్మతులు చేయవలసి వచ్చింది కూడా. కానీ



కూలిన తీగల వంతెన

ఈసారి చేసిన మరమ్మతులే బెడిసికొట్టాయి. నిర్మాణ అనుభవంలేని ఓ గడియారాల కంపెనీకి మరమ్మతుల బాధ్యత అప్పగించారని సమాచారం. మరమ్మతుల పనిలో ఫ్లోరింగ్ మార్చారుగానీ, వాటి కింద ఉంటే ఇనుపరాడ్‌లను పాతవాటినే వదిలేశారుట. నాలుగు లేయర్ల అమ్మోనియం షీట్లతో చేసిన ఫ్లోరింగ్‌ను పాత తీగలు ఆపలేకపోయాయిట. ఇది ఫోరెన్సిక్ నివేదికలో వెల్లడయిన వాస్తవం.అర్హతలేని కాంట్రాక్టర్లకు మరమ్మతు బాధ్యతలు అప్పగిస్తే ఏంజరగాలో అదే జరిగింది. ఓ 9మందిని అరెస్టు చేసి ఉండవచ్చు. వారందరు చిన్నఉద్యోగులే. నిర్ణయాలు తీసుకొనేది వారు కాదు. డిసెంబరు దాకా గడువుఉన్నా, గుజరాత్ కొత్త సంవత్సరం, దీపావళి పండుగలను దృష్టిలో ఉంచుకొని చాలాముందుగానే వంతెనను వినియోగంలోకి తెచ్చినట్లు కనిపిస్తోంది.దీనికి బాధ్యులెవరు? ఆ ఉద్యోగులు కాదుకదా! ఎఫ్‌ఐఆర్‌లో కీలక వ్యక్తుల పేర్లు కూడా లేవంటున్నారు.బ్రిడ్జి పునఃప్రారంభానికి రెండు రోజుల ముందు అంటే అక్టోబర్ 24న ఒరేవా వాచ్‌లతయారీ కంపెనీ ఎండిజయసుఖ్ భాయ్‌పటేల్ ఓప్రకటన చేశారు. అది వింటే ఇంకా ఆశ్చర్యం కలుగుతుంది. వంతెన మరమ్మతులకు కేటా యించింది రెండు కోట్ల రూపాయలు.వంతెన మరో 10సంవత్సరాలుసురక్షితంగా ఉండేట్లుమరమ్మతులు చేశామనీ,వంతెన సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవడం తమకుఅప్పగించిన బాధ్యతలో లేదనీ అన్నారు.వంతెన సామర్థ్యం అంతంత మాత్రంగానే ఉన్నట్లు ఆయన ఈప్రకటనలో చెప్పనట్లే చెప్పారు.వంతెన సామర్థ్యం 150 అయితే 650పైగా టిక్కెట్లు అమ్మారు. 'అజంతా ఒరెవా'అనే ఆగడియారాల కంపెనీ తనకు తెలియనివేవో మరమ్మతులు చేసి,చేతులు దులిపేసుకొంది. ఆపాపం ఫలితం తర్వాత రెండు రోజులకే ఓ 140మందికి శాపంలా పరిణమించింది.ఘటన జరిగిన తర్వాత ఆ ప్రదేశానికి ప్రధాన మంత్రి వచ్చారా? ముఖ్యమంత్రివచ్చారా? అనేది విషయంకాదు.ఎందుకంటే వారు రావద్దన్నా వస్తారు. అధికారులూవస్తారు. ఏవో ఉపశమన వాక్యాలు పలుకుతారు, వెళ్లిపోతారు.కానీ బాధితుల ఇళ్లలో విషాదం కొన్ని సంవత్సరాలపాటు అలాగే గూడుకట్టుకొని ఉంటుంది. అందరూ మరచిపోవచ్చు.కానీ వారు మరచిపోలేరు. బాధ్యతారహితమైన ప్రభుత్వాలు అధికారంలో సాగుతున్నంత కాలం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. అది ప్రకృతి విపత్తుకాదు. దైవలీల అని సరిపెట్టుకోడానికి రాజకీయ నాయకుల కనుసన్నల్లో పనిచేసే కాంట్రాక్టర్ల లీల. అంటే పూర్తిగా మానవ తప్పిదం.మోర్బి ఘటన మరో మానవ తప్పిదం.ఇదీ మరచిపోదామా! సుప్రీం కోర్టులో విచారణ జరిగిన మరికొందరికి శిక్షలు పడితే పడవచ్చు. కానీ మూలం కమీషన్ల కోసం పనిచేసే కంట్రాక్టర్లు, వారిని నియమించే నాయకులే. అది మారనంతవరకు ఎన్నిసార్లయినా అన్నీ మరచిపోతూ ఉండవలసిందే!. ●

---

ఇజ్రాయిల్

# అతివాదులతో కొత్త సంకీర్ణం!

**గన్ని మోహన్**

నాలుగేళ్లలోపు ఐదు ఎన్నికలు చవిచూసిన ఇజ్రాయిల్ దేశంలో మళ్లీ నెతన్యాహు పాలనాపగ్గాలు చేపట్టేందుకు సర్వం సిద్ధంచేసుకున్నారు. 120 సీట్ల పార్లమెంటు నెస్సెట్‌లో నెతన్యాహుకు చెందిన లికుడ్‌పార్టీ 32 సీట్లను గెలుచుకుంది. మరో రెండు ఛాందసవాద యూదు పార్టీలకు 18,మతపరమైన జియోనిజం అని పిలిచే అతివాద కూటమికి 14 కలిపి నెతన్యాహుకు మద్దతిచ్చే మితవాద కూటమికి మొత్తం 64సీట్లు వచ్చాయి. ఇప్పటివరకూ కేర్‌టేకర్ ప్రధానిగా వ్యవహరించి యాయిర్ లాపిడ్ ఆధ్వర్యంలోని సెంట్రిస్ట్‌కూటమి 51సీట్లు గెలిచింది. దీనితో నెతన్యాహు మళ్లీ పాలనాపగ్గాలు చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అవినీతిపరమైన ఆరోపణలపై నెతన్యాహు గద్దెదిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలతో ఇజ్రాయిల్‌లో నెలకొన్న రాజకీయ ప్రతిష్టంభనకు తెరపడుతుందని ప్రస్తుత స్థితి తేటతెల్లం చేస్తోంది. ఇజ్రాయిల్ పాలస్తీనియన్ల మధ్య పెరుగుతున్న హింసాకాండ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఇజ్రాయిల్‌వైపు అనేక రాకెట్లు ప్రయోగించినందుకు స్పందనగా దిగ్బంధించిన ఘాజా స్ట్రిప్‌లోని రాకెట్ల తయారీ ప్రదేశాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్వంసంచేసాయి. ఇక స్వదేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుపై నెతన్యాహు దృష్టికేంద్రీకరించారు. మితవాద వ్యక్తులను కీలక స్థానాల్లోకి పంపించడంవల్ల విదేశాల్లో సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉందని నెతన్యాహుకు రాజకీయ నిపుణులు సలహాలిస్తున్నారు. నెతన్యాహు మళ్లీ అధికారంలోకి రావడాన్ని ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, హంగరీ విక్టర్ ఓర్బన్ తదితరులు స్వాగతించారు.73 ఏళ్ల ఫైర్ బ్రాండ్ నాయకుడుగా ముద్రపడిన నెతన్యాహు ఇపుడు దేశంలోని అత్యున్నత పదవిని మళ్లీ అధిష్టించబోతున్నాడు. 14నెలల పాటు విపక్షంలో ఉన్న నెతన్యాహు ఎట్టకేలకు తన రాజకీయ చాతుర్యంతో మళ్లీ ప్రధాని పీఠంపైకి వస్తున్నాడు. అనేక అవినీతి ఆరోపణలు, మోసం వంటి అభియోగాలతో గద్దెదిగిన నెతన్యాహు ఎట్టకేలకు శాంతియుతంగా పదవిని చేపడుతున్నాడు. ఆపద్ధర్మ ప్రధాని యాయిర్ లాపిడ్ తన ఓటమిని అంగీకరించి నెతన్యాహును స్వాగతించారు. లికుడ్ 32 స్థానాలతో పాటు యెష్ అటిడ్ ల్యాపిడ్‌పార్టీకి 24 జియోనిజమ్‌కు 14, నేషనల్ యూనిటీకి 12, షాస్‌కు 11, యునైటెడ్ టోరాహ్ జుదాయిజమ్‌కు ఏడ స్థానాలు లభించాయి. వీటితోపాటు ఇజ్రాయిల్ మేతెనుకు ఆరు, హదస్ తాల్‌కు ఐదు, రామ్‌కు ఐదు, లేబర్ పార్టీకి నాలుగు చొప్పున పార్లమెంటు స్థానాలు దక్కాయి. పోలింగ్‌లో ఓటర్లు కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. 78.6 శాతం పోలింగ్ నమోదయింది. 2015 తర్వాత అత్యధిక శాతం పోలింగ్ జరిగిందని ఆదేశ కేంద్ర ఎన్నికల కమిటీయే ధృవీకరించింది. ఇపుడు సంకీర్ణ కూటమి ఏర్పాటు కోసం నెతన్యాహు చకచకా పావులు కదిపారు.



నెతన్యాహు

చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అతివాద సంకీర్ణ కూటమి సర్కారు ఏర్పాటుకు నెతన్యాహు మొగ్గు చూపుతున్నారు. వచ్చే వారమే నెతన్యాహును అధ్యక్షుడు ఇజాక్ హాజ్‌రోగ్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానించే అవకాశాలు కూడా ఉన్నాయి. రానున్న 42 రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసి తన మెజార్టీని నెతన్యాహు నిరూపించుకోవాలి. ఈ అతివాద కూటమి లికుడ్, జియోనిజమ్, షాస్, యునైటెడ్ టోరా జుదాయిజమ్ పార్టీల కూటమి మొత్తంగా 64 ఓట్లు సాధించింది. 120 మంది సభ్యుల పార్లమెంటు నెస్సెట్‌లో అవసరమైన మెజార్టీ మార్కుకంటే మూడుస్థానాలు ఎక్కువ ఉన్నాయి. ఇక ఇతరత్రా తాత్కాలిక ప్రధాని లాపిడ్ కూటమి 51 స్థానాలు గెలుచుకుంది. ఈసారి నెతన్యాహుకు చెందిన లీకుడ్ పార్టీకి శక్తివంతమైన భాగస్వామి అతివాద భావజాలం ఉన్న జియోనిజం పార్టీ ముందుకు వస్తోంది. ఇటామార్ బెన్‌గ్విర్ అధ్యక్షతన ఆ పార్టీ నడుస్తోంది. ఈసారి సుస్థిర ప్రభుత్వం కొనసాగించేందుకు వీలుగా నెతన్యాహు తన అతివాద భాగస్వామ్య పార్టీలకు ఎక్కువ కేబినెట్ పదవులు ఇచ్చే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అందుకోసమే ప్రజాభద్రత మంత్రిత్వశాఖను జియోనిజం అధ్యక్షుడు బెన్‌గ్విర్‌కు కట్టబెట్టవచ్చని అంచనా. అయితే ఈయన అరబ్ వ్యతిరేక వైఖరితో ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో పాలస్తీనియన్లపై ఉక్కుపాదం మోపేందుకు వెనుకాడడని కూడా అంచనా. గతంలో కూడా వెస్ట్‌బ్యాంక్‌ను మొత్తం దండయాత్రచేసి ఆక్రమించుకోవాలని పిలుపునిచ్చిన జియోనిజం పార్టీనేత ఈసారి కూడా అదేపనికి పూనుకుంటాడని ఇజ్రాయిల్ రాజకీయ అధ్యయనకారులు చెపుతున్నారు.నెతన్యాహు సంకీర్ణ భాగస్వాములు కూడా రెండు దేశాల పద్ధతిని వ్యతిరేకిస్తూ వెస్ట్‌బ్యాంక్‌పై దండ యాత్రచేసి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలనే కోరుతున్నారు. అయితే ఇందుకు సంబంధించి పాలస్తీనియన్లు తీవ్రస్థాయిలో ప్రతిఘటించారు. ఇపుడున్న అతివాద సంకీర్ణం పాలనా పగ్గాలు చేపడితే ఈ ఏడాది ఇప్పటివరకూ వందమందికిపైగా చనిపోయిన వెస్ట్‌బ్యాంకులో మరింతగా పాలస్తీనియన్ల మరణాలు ఉంటాయని కలవరం వ్యక్తం అవుతోంది. అంతేకాకుండా ఆక్రమణల పర్వం మరింత పెరుగుతుందని పాలస్తీనా విమోచన సంస్థ చెపుతోంది. ఏది ఎలా ఉన్నా ఈసారి ఎన్నికైన నెతన్యాహు సుదీర్ఘకాలం కొనసాగేందుకు పావులు కదుపుతున్నారు. తన స్థానం పదిలం చేసుకునేందుకు వీలుగా విపక్ష కూటమికి చిక్కకుండా అతివాద వామపక్ష కూటమి పార్టీలతో జతకట్టి మరోసారి తన ప్రాభవాన్ని ప్రపంచదేశాలకు చూపించేందుకు నెతన్యాహు తహతహలాడుతున్నట్లు ప్రస్తుత సమీకరణలే చెప్పకచెపుతున్నాయి. ●

---

# పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇదేమి రాజకీయం!



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశంలో జరిగిన అనేక ఉద్యమాలలో తెలంగాణ ఉద్యమానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. 1969 ఉద్యమంలో హింసాత్మక ఘటనలు జరిగినా ప్రత్యేకరాష్ట్రం కోసం జరిగిన మలిదశ ప్రజా ఉద్యమం ప్రజల భాగస్వామ్యం, ప్రజలు పోరాడిన విధానంతో తెలంగాణ ప్రజలు తమ రాష్ట్రసాధన కలను నిజం చేసుకున్న అపురూప దృశ్యం ఉద్యమ ఘట్టాలను ఇంకా తెలంగాణ ఉద్యమకారులు ప్రజలు మర్చిపోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయితే అద్భుతాలు జరుగుతాయని, దేశంలోనే ఒక గొప్ప రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని ఉద్యమకాలంలో ప్రజలు బలంగా నమ్మారు కాబట్టే తెలంగాణ ప్రాంతంలో ఒక బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణం జరగడం వలన రాష్ట్ర సాధనకు బాటలు పడ్డాయి. తెలంగాణ ప్రజల కల సహకారమైన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో రాష్ట్రం సాధించినఅభివృద్ధి సంక్షేమం తోపాటు పాలన రాజకీయాలు రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న వైఖరి చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు దగాపడ్డారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భాష ప్రాంతం సంస్కృతి భౌగోళిక అంశాల ఆధారంగా కొత్త రాష్ట్రాల ఏర్పాటు జరిగితే ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రం ప్రజల ఆకాంక్షల మేరకు అణచివేతకు వివక్షతకు వ్యతిరేకంగా ఏర్పడిన రాష్ట్రంగా దేశంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఉద్యమకాలంలో నీళ్ల నిధులు నియామకాలలో ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతూ సుపరిపాలన ఆత్మగౌరవం సామాజిక న్యాయం అనే నినాదాలను ప్రజల ముందు పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని కోరాం. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజలు ముఖ్యంగా కింది వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పాలనలో ప్రజల పక్షాన గుణాత్మకమైన మార్పువస్తుందని ప్రజలు ఆశించారు. కానీ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గడిచిన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణలో పాలన జరగలేదు. సమస్యలు పరిష్కారం కాలేదు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యంలాంటి రంగాలలో ఆశించిన స్థాయిలో మార్పురాలేదు. అలాగే వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరిగినా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించలేక పోయినాం. కంటితుడుపు లాంటి సంక్షేమ పథకాలతో కింది వర్గాలకు పెద్దగా ప్రయోజనం లేకపోవడం వలన దగాపడ్డామా అనే భావన తెలంగాణ ప్రజలలో మొగ్గ తొడుగుతుందనేది వాస్తవం. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల భవిష్యత్తు అభివృద్ధికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టంలో హామీలు ఇవ్వడం జరిగింది. కానీ ఎనిమిది సంవత్సరాల కాలంలో విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను సాధించడానికి రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసినట్లుగా కనిపించలేదు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, రైల్వేల అభివృద్ధి కాజీపేట కోచ్ వ్యాగన్ ఫ్యాక్టరీలు పిరియాడికల్ ఓవర్ హాలింగ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ జాతీయ విద్యాసంస్థల ఏర్పాటు రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకాలు నీటి వనరుల పంపకాలు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కావలసిన నిధులను సాధించడంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ పెద్దగా కనిపించదు. విభజన హామీలను నెరవేర్చే విషయంలో రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేసుకుంటూ రాష్ట్రానికి, ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ ఒత్తిడి లేకపోవడం వలన విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు కార్యరూపం దాల్చడం లేదు అనే భావన వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినతర్వాత రాజకీయాలు పార్టీలు ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాయని ప్రజలు ప్రగాఢంగా విశ్వసించారు. 2014 మొదటి శాసనసభ ఎన్నికలు అయిన తర్వాత ఉద్యమపార్టీ రాజకీయ పార్టీగా ప్రకటించుకోవడమేకాదు పార్టీ ఫిరాయింపులకు వలసలకు తెరలేపారు. సాధారణ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన అధికార పార్టీలోకి బహుజన సమాజ్ పార్టీనుండి గెలిచిన





ఇద్దరు శాసనసభ్యులతో ప్రారంభమైన పార్టీ ఫిరాయింపులు టిడిపి నుండి కాంగ్రెస్‌నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి కమ్యూనిస్టు పార్టీనుండి గెలుపొందిన దేవరకొండ శాసన సభ్యుడు రవీంద్రకుమార్ నాయక్‌లతో సహా శాసనసభ్యులు అధికార పార్టీలోకి ఫిరాయించారు. పార్టీలు ఫిరాయించిన వారికి డబ్బులు కాంట్రాక్టులు పదవులతో ప్రలోభ పెట్టారనే ఆరోపణలు వచ్చాయి. బిఎస్పీ నుండి ఫిరాయించిన ఇంద్రకరణ్ రెడ్డికి టిడిపి నుండి ఫిరాయించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు వారి శాసనసభ సభ్యత్వాలకు రాజీనామాలు చేయించకుండా మంత్రి వర్గంలోకి తీసుకోవడం వలన ఆ ఆరోపణలకు బలం చేకూరింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ నుండి టిడిపి నుండి అధికార టిఆర్‌ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యేలు ఫిరాయించడం తెలంగాణలో పార్టీ ఫిరాయింపులు పరాకాష్ఠకు చేరాయి. తెలంగాణలో ప్రతిపక్షం లేకుండా చేయడం రాజకీయంగా శాసన సభ వేదికగా ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతులకు బలం లేకుండా ఏకపక్ష పాలనకు అడ్డులేకుండా చేయాలనే పాలక పక్షం చర్యలు ఆలోచన తెలంగాణలో రాజకీయాలను దిగజార్చామనే చెప్పాలి. 2017 ఎమ్ఎల్‌సి ఎన్నికల సందర్భంగా టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించడానికి కావలసిన ఒక్క ఎమ్మెల్యే మద్దతు కోసం నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్‌నీ ప్రలోభ పెట్టే సందర్భంలో అధికారపార్టీ పన్నిన ఉచ్చులో చిక్కుకున్న తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాజకీయాలలో ఎంతగా బలహీనపడిందో మనకు తెలుసు. ఇప్పుడు కూడా ఓటుకు నోటు తరహాలోనే మొయినాబాద్ ఫామ్‌హౌస్ ప్రలోభాలు ఒక్కొక్క ఎమ్మెల్యేని కొనడానికి 100 కోట్ల రూపాయల భేరసారాలు జరిగినట్లుగా వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాల భ్రష్టత్వాన్ని బయటపెట్టింది. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీలు వలసలను ప్రోత్సహించడమే కాదు ఒక పార్టీపై మరొక పార్టీపై చేయిసాధించే క్రమంలో జరిగిన ఫామ్‌హౌస్ ప్రలోభాలు తెలంగాణలో రాజకీయాల పరువుని బజార్‌కి ఈడ్చినాయి. తెలంగాణలో జరుగుతున్న రాజకీయాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారడమే కాదు. తెలంగాణ రాష్ట్ర పరువుని ప్రజల ఉద్యమ చరిత్రను మసకబారుస్తున్నాయనే భావన కలుగుతుంది. 2018తెలంగాణ శాసనసభ ఎన్నికల తరువాత జరిగిన నాలుగు శాసనసభ ఉప ఎన్నికలతోపాటు మునుగోడు శాసనసభ ఉపఎన్నిక స్థానిక సంస్థల ఎన్నికలలో పాలక ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరు ఎన్నికలవ్యవస్థనే అపహాస్యం చేసేవిధంగా ఉన్నాయి. ప్రతి ఎన్నికను ప్రతిష్టాత్మకంగా భావించిన పార్టీలు విచ్చలవిడిగా డబ్బు, మద్యాన్ని పంపిణీ చేసి గెలవడానికి పార్టీలు ప్రయత్నించడంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు అత్యంత ఖరీదు అయినవిగా మారిపోయినాయి. హుజురాబాద్ ఉప ఎన్నికలో గెలవడానికి అధికార పార్టీ అనుసరించిన రాజకీయ ఎత్తుగడలు పంపిణీ చేసిన డబ్బులు ఎన్నికల ఔన్నత్యాన్ని దెబ్బతీశాయి. మునుగోడు ఉప ఎన్నికలో గెలుపు కోసం పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్న తీరు చూస్తుంటే తెలంగాణలోని రాజకీయ పార్టీలకు ఎన్నికలు గెలుపుపై ఉన్న ఆసక్తి ప్రజాసమస్యలపైన వాటి పరిష్కారంపైన లేదనేదిస్పష్టంగా కనబడుతుంది. ఉపఎన్నిక వస్తేనే నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయనే అభిప్రాయం ప్రజలలో బలంగాఏర్పడింది. స్థానిక నాయకత్వంలో జరగాల్సిన ఉపఎన్నికలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన లక్ష మంది కార్యకర్తలు మునుగోడు ఉప ఎన్నికలో మోహరించారు. అంటే తెలంగాణలో పార్టీలు ఎన్నికలను ఎంత అపహాస్యంపాలు చేస్తున్నాయో అర్థమవుతుంది. ఈ ప్రాంతం అనేక సామాజిక ఆర్థిక సమస్యలకు నిలయంగా మారిపోయింది. కాబట్టి ప్రత్యేక రాష్ట్రసాధన ద్వారా ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని భావించాం. కానీ అధికారంలోకి వచ్చిన పార్టీ ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలపై పెట్టిన దృష్టి ప్రజాసమస్యల పరిష్కారంపై పెట్టలేదు. ప్రజాసమస్యలను గాలికి వదిలేసి పార్టీలను కాపాడుకోవడానికి అధికారంలోకి రావడానికి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి పార్టీలు ప్రయత్నాలుచేస్తున్నాయి. కానీ ప్రజాసమస్యలు ఎవరికి పట్టడంలేదనేది ప్రజలఅభిప్రాయం. తెలంగాణ రాష్ట్రం దేశంలో నిరుద్యోగంలో 8వస్థానం, పేదరికంలో 13వస్థానం, రైతుల ఆత్మహత్యలలో నాలుగోస్థానంలో ఉండటమేకాదు. కీలకమైన విద్యా ఆరోగ్యరంగాలలో తెలంగాణ రాష్ట్రం ఏమాత్రం ఆశాజనకంగా లేదు అని నీతిఆయోగ్ తన మొదటి సుస్థిరాభివృద్ధి సూచికలో పేర్కొంది. అంటే తెలంగాణ రాష్ట్రంలో సమస్యల తీవ్రత ఏవిధంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రంలో ఆదాయం తలసరిఆదాయం పెరిగిందని ప్రభుత్వాలు చెబుతున్నా దానివలన ప్రజలకు ఒరిగిందేమీ లేదు అనేది వాస్తవం. ●

# అదనపు గదుల నిర్మాణం వేగవంతం

## - కంటి ఆపరేషన్లు ఇక్కడే జరిగేలా చర్యలు

**సత్తెనపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త :** ఏరియా వైద్యశాలలో జరుగుతున్న అదనపు గతుల నిర్మాణాలను త్వరిగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, కంటి శుక్లముల ఆపరేషన్లు ఇక్కడే జరిగేలా నేత్ర వైద్యులు కృషి చేయాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం స్థానిక ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో




ముందుగా ఎజెండాలో ఉన్న అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్పటల్లో కంటి వైద్యం ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా త్వరలో మన స్థానిక హాస్పటల్లో కంటి ఆపరేషన్ చేయాలని డాక్టర్‌కు సూచించారు. దానికి కావాల్సిన పరికరాలు మొత్తం అతి త్వరలో ప్రభుత్వం నుంచి వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హాస్పటల్ వెనుక కొత్తగా ఏర్పాటు చేసిన జనరేటర్, ట్రాన్స్‌ఫార్మర్లు వాడుకలోకి తీసుకురావాల్సిందిగా మెగా ఇంజనీరింగ్ కంపెనీ వారిని ఆదేశించారు. డిసెంబర్ 31 కల్లా పైన నిర్మిస్తున్న కొత్త బిల్డింగ్ పూర్తి పనులు పూర్తి కావాలన్నారు. కొత్తగా వచ్చిన వైద్యులను అందరిని సన్మానించారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ సహకారంతో సుమారు రూ.15 వేల విలువ గల నెబిలైజర్స్ హాస్పటల్‌కి దానం చేశారు. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ చలికాలంలో నెబిలైజర్స్ అవసరం ఎంతో ఉంటుందన్నారు. ప్రభుత్వం నుంచి నెబిలైజర్స్ సప్లయ్ లేకపోవడం వలన పేషెంట్లు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో వీటిని వైద్యశాలకు అందించడం జరిగిందన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన అందరికీ చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, హాస్పటల్ సూపరింటెండెంట్ వెంకట్రావు, తహశీల్దార్ శోభారాణి, డాక్టర్ గిరిజ, సయ్యద్ ఖాజా, ఏపి ఎమ్మెస్ ఐడి ఈఈ శ్రీధర్, డిఈ ధనుంజయ్, భాగ్యలక్ష్మి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేస్తున్న శ్రీవేంకటేశ్వరుని ఉత్సవాలు

**పొన్నూరు, నవంబర్ 5,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం సమీపంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న వార్షిక కళ్యాణోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం శ్రీ స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గులాబీపూలతో సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం స్వామివారికి కళ్యాణోత్సవం నిర వ్హించారు. ఉభయదాతలు ఉత్సవాలలో పాల్గొని స్వామివారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు అందజేశారు.



కళ్యాణోత్సవం అనంతరం స్వామి, అమ్మవార్లు గరుడ వాహనంపై భక్తులకు కనువిందు చేశారు. భక్తులకు తీర్ధప్రసాద వినియోగం జరిగింది. కమిటి ఛైర్మన్ కోట రవిశంకర్, కార్యదర్శి కొల్లిపర రమేష్‌బాబు, కోశాధికారి అవ్వారు ఆంజనేయులు, సభ్యులు అన్నవరపు నాగ వెంకట కృష్ణారావు, భాస్కరుని ధనుంజయరావు, యామా రామమోహనరావు, సిహెచ్ఎల్ఎన్ ప్రభాకర్, కోట సురేష్, తదితరులు ఏర్పాట్లు చేశారు.

# వేర్వేరు ప్రమాదాల్లో ఇరువురు మృతి

**గుంటూరు క్రైం, నవంబరు 5, ప్రభాతవార్తః** నగర, శివారు ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. శనివారం ఉదయం గుంటూరు జిన్నాటర్ సెంటర్ కూడల్లో ఆనంద్‌పేటకు చెందిన జర్రిపోతు ఫాలు(60) అతను రోడ్డు దాటుతుండగా మార్కెట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వైపు వెళుతున్న గుర్తుతెలియని వాహనం అతన్ని ఢీకొట్టింది. సంఘటనలో అతను అక్కడే చనిపోయాడు. వాహనం అతని మీదగా దూసుకుపోవడంతో మృతదేహం గుర్తుపట్టలేని విధంగా చిధ్రమైనది. గుంటూరు తూర్పు విభాగం ట్రాఫిక్ సీఐ వీరనాయక్ సూచన మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టారు.అలాగే 4వ తేదీ సాయంత్రం 16వ నెంబరు జాతీయ రహదారిపై పొత్తూరు సమీపంలో రోడ్డుపై ఆగిఉన్న అశోక్‌లైలాండ్ మినీ లారీని వెనుక వస్తున్న మరొక మినీలారీ ఢీకొంది. సంఘటనలో లారీ క్యాబిన్‌లో ఉన్న కృష్ణబాబుకాలనీకి చెందిన చెన్నంశెట్టి వాణి(62) అనే వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. అనంతరం 108 సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నల్లపాడు సీఐ బత్తుల శ్రీనివాసరావు సూచన మేరకు ఎస్సై ఆంజనేయులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టారు.

# 'వికాస' ఎన్నికల నామినేషన్ల సందడి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు5, ప్రభాతవార్త:** ఏఎన్‌యు బోధనేతర సిబ్బంది అసోసియేషన్ (వికాస) ఎన్నికల హడావిడి మొదలైంది. బరిలో ఉన్న రెండు ప్యానల్ ఉద్యోగులు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఒక పా ్యనల్ నుంచి టి.అనిల్‌కుమార్, కావూరి శ్రీనివాసరావు, ఇతర కార్యవర్గ సభ్యులు, మరొక ప్యానల్ నుంచి నంబూరు యోబు, వై.వెంకటప్పారెడ్డిలతో పాటు కార్యవర్గ సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. ఉదయం ఎన్నికల కార్యాలయంకు మద్దతు దారులతో ఉద్యోగులు ర్యాలీగా



వెళ్ళి నామినేషన్‌లు పూర్తిచేసుకున్నారు. కావూరి శ్రీనివాసరావు, అనిల్‌కుమార్ ప్యానల్ అభ్యర్థులు వర్సిటీలోని ఆచార్య నాగార్జున, పూలే, అంబేద్కర్, గాంధీ, జగ్జీవన్‌రాం, అబ్దుల్‌కలాం, వైఎస్.ఆర్ విగ్రహాలకు నివాళి అర్పించారు. అనంతరం ఎన్నికల అధికారి ప్రొఫెసర్ మురళీమోహన్‌ను కలిసి నామినేషన్‌లు వేశారు. అలాగే ఫ్రెండ్స్ ప్యానల్ నుంచి పోటీలో నిలిచిన అభ్యర్థులు తమతమ బలగాలతో నామినేషన్ ప్రక్రియ పూర్తిచేశారు. దీంతో వర్సిటీలో ఎన్నికల సందడి నెలకొంది. తొలుత వికాస ప్యానల్ కూర్పులో తికమక మకతికగా ఉన్నా ఈనెల 7వ తేదీనాటికి నామినేషన్‌ల ఉపసంహరణ అనంతరం ఎవరుబరిలో ఉన్నారనేది తెలియనుంది.

# గోదాము నిర్మాణం చేపట్టాలి

## : సర్పంచ్‌కు రైతుల వినతి

**పొన్నూరు, నవంబర్ 5,ప్రభాతవార్త:** గ్రామంలో రైతుల ప్రయోజనం కోసం నిర్మాణం చేపట్టిన గోదాము నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయాలని గ్రామ రైతులు కోరుతూ సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో పండించిన ఉత్పత్తులను దాచుకొనేందుకు గోదాములు లేక దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని, గ్రామంలో గోదాము నిర్మాణం చేయడం ద్వారా రైతులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చొరవతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న



గోడౌన్ నిర్మాణంపై గత కొతకాలంగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సర్పంచికి వినతిపత్రం అందజేసినట్లు రైతులు చెప్పారు. గ్రామానికి చెందిన కొందరు కుట్రపూరితంగా గోడౌన్ నిర్మాణము నిలుపుదల చేసేందుకు చూస్తున్నారని, అందుకు సంబంధించిన వార్తలను వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొన్నట్లు రైతులు పేర్కొన్నారు. ఇటువంటి వారి చర్యల వల్ల మన గ్రామానికి మంజూరు అయిన గోడౌన్ నిర్మాణము ఆగకుండా రైతాంగానికి నష్టం జరగకుండా గోడౌన్ నిర్మాణము కొనసాగించేందుకు గ్రామ పంచాయితీ వారు తీర్మానము చేయాలని కోరారు. తీర్మానాన్ని ఉన్నతాధికారులకు, ప్రభుత్వ పెద్దలకు పంపి గ్రామ రైతాంగం తరపున కోరుతున్నట్లు రైతులు అర్జీలో పేర్కొన్నారు. అర్జీ అందజేసినవారిలో పుప్పాల మస్తానురావు, సూదా శివగంగాధరరావు, ఐ.నాగేశ్వరరావు, సూదా చంద్రశేఖరరావు, జి.బాలకృష్ణ, నక్కా నరసింహారావు, గోపాలం రవి, పుప్పాల వీరశేఖరరావు, అంబటి అంకమ్మరావు, చందు రామకోటేశ్వరరావు, బండి రాజు, మన్నెం సురేష్, పెరవలి రామకృష్ణతో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంబటి రాఘవయ్య, గ్రామ పెద్ద బండి శివరామప్రసాద్(బాబు) తదితరులున్నారు.

# గుంటూరు వార్త

# శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి రవీంద్రబాబు

**మాచర్ల, నవంబరు 5 ప్రభాతవార్తః** మాచర్ల పట్టణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామిని హైకోర్టు న్యాయమూర్తి రవీంద్రబాబు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటి సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి దంపతులకు మెమోంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో



ఆలయ కమిటి అధ్యక్షుడు గోపవరపు నాగేశ్వరరావు, పట్టణ సీఐ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఆంక్షలు ఛేదించుకుంటూ ఇప్పటంలో జనసేన అధినేత పర్యటన

**మంగళగిరి, నవంబర్ 5, ప్రభాతవార్త :** అరెస్టులు చేసుకున్నా...పోలీసులు అడ్డుకున్నా...కేసులు పెట్టుకున్నా మనం మాత్రం ముందుకే వెళ్దాం రండి...అంటూ...ఇప్పటం గ్రామ సందర్శనకు బయలుదేరిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి వెళ్ళారు.జనసేన కార్యాలయంల వెలుపల పోలీసులు అడ్డుకున్నప్పుడు తన వాహనం నుంచి దిగి నడుచుకుంటూ వెళ్ళారు పోలీసులు వాహనాన్ని అడ్డుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పవన్ కళ్యాణ్ ప్రజల్ని కలవడానికి వెళ్ళేందుకు ఆంక్షలు పెడతారా? అంటూ...నిలదీశారు.హత్యలు చేసిన వారిని పోలీసులు కాపాడుతున్నారు.ప్రజల కోసం నిలబడుతున్న వారిని అడ్డుకుంటున్నారంటూ పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తంచేశారు.ఎట్టిపరిస్థితుల్లోనైనా ఇప్పటం వెళ్ళితీరుతానన్న ఆయన నడుచుకుంటూ ముందుకు కదిలారు.





పార్టీ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలసి నడుచుకుంటూ ఇప్పటం గ్రామానికి వెళ్ళారు.ఇప్పటం చేరుకున్న పవన్ కళ్యాణ్ అక్కడ ఆడపడుచులు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు.తమకు అండగా నిలిచేందుకు పవన్ కళ్యాణ్ రావడంతో ప్రభుత ్వం తమ ఇళ్ళు కూల్చిందన్న విషయాన్ని మరచి...తమకోసం వచ్చిన ఆయనకు హారతులు పట్టారు.ఇప్పటం గ్రామంలో ప్రవేశించిన వెంటనే శుక్రవారం వైసీపీ ప్రభుత్వం కూల్చిన మొదటి ఇంటివద్ద కిందకు దిగి ధ ్వంసమైన ఇంటిని పరిశీలించారు.రోడ్డుఎంత ఉంది? ఎంత మేర ఇళ్ళు కూల్చారు అనే అంశాలను ఆరా తీశారు.జాతి నాయకుల విగ్రహాలను సైతం తీసివేసిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం చుట్టూ పోలీసు పహారా ఏర్పాటు చేయడం గురించి తెలుసుకొని "ప్రాణం ఉన్న మనుషులు నివశిస్తున్న ఇళ్ళకు లేని విలువ,ప్రాణం లేని విగ్రహానికి వైసీపీ ప్రభుత్వం ఇస్తుందా"ని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.ఇప్పటం గ్రామంలో 53 ఇళ్ళు కూల్చివేతకు గురి కాగా ఆ శిధిల ప్రదేశంలో నుంచే బాధితుల వద్దకు వెళ్ళి పరామర్శించారు.ఓ ఇంట్లో 8నెలల గర్భిణీ ఉంది..కూల్చవద్దని ఆ కుటుంబ సభ్యులు వేడుకున్నా అధికారులు కనికరం చూపలేదని భాదితులు చెప్పగా విని పవన్ ఆవేదన చెందారు.తనకు అండగా నిలిచినందుకు మీద ప్రభుత్వం కక్ష సాధిస్తుందన్న విషయం తెలిసిన వేంటనే మనసు ఆగక వెంటనే వచ్చేసినట్లు బాధితులకు పవన్ కళ్యాణ్ చెప్పారు.పోలీసులు అడ్డుకోవాలని చూసినా మీకు అండగా ఉండాలన్న లక్ష్యంతో వచ్చినట్లు చెప్పి బాధితులకు ధైర్యం నింపారు.పవన్ కళ్యాణ్ రాక నేపథ్యంలో ఇప్పటం గ్రామస్తులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించి జనసేన పార్టీ తరపున అండగా నిలవడానికి పార్టీ రాష్ట్ర నాయకత్వం,అన్ని జిల్లాల నుంచి నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి ఇప్పటం ప్రజలకు సంఘీభావం తెలిపారు.భారీ సంఖ్యలో తరలివచ్చిన జనసైనికులతో ఇప్పటం జనసంద్రంగా మారింది.

**--పూలరైతులు,కూలీలతో మాటామంతి...** ఇప్పటం గ్రామ సందర ్శన అనంతరం తిరుగు ప్రయానంలో పెదవడ్లమూడి-ఇప్పటం మధ్య మల్లె తోటల్లో రైతులు,కూలీలను పవన్ కళ్యాణ్ పలకరించారు. ఈ కార్యక్రమంలో పిఏసి సభ్యులు ముత్తా శశిధర్,పార్టీ ప్రధాన కార్యదర్శులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,చిలకం మధుసూదనరెడ్డి,పెదపూడి విజయ్‌కుమార్,చేనేత వికాస విభాగం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్,మునగపాటి వెంకట మారుతీరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఫుల్ ఉపాధ్యాయులు నిల్

**వట్టిచెరుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులు,అభ్యుదయ వాదులు,కొందరు ఉపాధ్యాయులు పాఠశాలల నిర్వహణలపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువ ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా విద్యాశాఖలో ఏర్పరచినా పెనుమార్పుల ఫలితంగా బాలబాలికలను విద్యాభ్యాసంలో ఎంతవరకు ముందుకు వెళ్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**--విద్యార్థులకు ఉన్నతవిద ్యను అందించడం,ఉన్నతంగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత**

సింగిల్ టీచర్ పాఠశాలలు,జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్లస్ టూ కళాశాలలో ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వం అమలుచేస్తున్న ఆన్‌లైన్ వర్క్‌యాప్‌లలో ఫోటోలు తీయడానికే



సమయం సరిపోతుందని విద్యార్థుల పరీక్షలకై బబుల్ మార్కింగ్ ఓఎమ్మార్ షిట్ల వినియోగం గురించి నెల క్రితమే ఉపాధ్యాయులకు సమాచారం ఉన్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించడానికి ఇప్పటికీ ఉపాధ్యాయులు తిప్పలు పడుతున్నారు. టిఎంఎఫ్,మిడ్ డే మిల్, జగనన్న విద్యాకానుక,మనబడి నాడు-నేడు గూగూల్ షీట్ వంటి ఆన్‌లైన్ వర్క్ యాప్‌లలో పోటోలు ఇతర వివరాలు నమోదు చేయడానికి సిఆర్‌పిఎస్ ఉద్యోగులకు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు అధిక శాలరీతో బాధ్యతలు అప్పగించినట్లుయితే ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులకు విద్యను బోధించడానికి విద్యార్థుల భవిష్యత్తును ఉద్దరించడానికి వీలవుతుందని అభ్యుదయ వాదులు వాపోయారు.

**--తరగతుల విలీనం అభినందనీయం**

3,4,5 తరగతులను జెడ్పి హైస్కూల్లో విలీనం చేయడం విద్యార్థుల భవిష్యత్తుకు మేలు చేకూరినట్లు అయింది.6నుంచి 10 తరగతుల ఉపాధ్యాయులు 3,4,5తరగతులు విద్యార్థులకు విద్యను బోధించడం వల్ల విద్యార్థులు పరిణితి చెందుతారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తంచేశారు.

**--కొర్నేపాడు జెడ్పి హైస్కూల్ ప్లస్‌టు కళాశాలకు భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడిని నియమించండి .సారూ**

అనంతవరప్పాడు జెడ్పి హైస్కూల్లో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కొర్నేపాడులోని గ్రంధి సుబ్బారావు నరసమ్మ జెడ్పి హైస్కూల్ ప్లస్ టు కళాశాల నందు భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు లేకపోవడంతో 3రోజులు అనంతవరప్పాడు జెడ్పి హైస్కూల్లో 3రోజులు కొర్నేపాడు హైస్కూల్ ప్లస్ టు లో విధులు నిర్వహిస్తున్నారు.ఉపాధ్యాయుల కొరత ఉంటే అధికారులు చేయవలసింది ఇదేలా అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తంచేశారు.డీఈఓ శైలజ సమస్య పట్ల స్పందించి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు.

# సేవాభావంతో విధులు నిర్వహించాలి

## - జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాము

**గుంటూరు రూరల్, నవంబరు 5, ప్రభాతవార్తః** గ్రామ సచివాలయం ఉద్యోగులు సేవాభావంతో విధులు నిర్వహించాలని జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనే యులు(లాలుపురం రాము) కోరారు. గుంటూరు మండలం లాలుపురం సచివాలయం ఉద్యోగుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన



సేవలు అందించడం కోసం సీఎం జగన్‌మోహనరెడ్డి సచివాలయం వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పారు. నిత్యం అంకితభావంతో సేవలు అందిస్తూ గ్రామానికి జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. అనంతరం సచివాలయం సిబ్బంది రామును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ కె.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి మీనాక్షి, చినపలకలూరు గ్రామ కార్యదర్శి రాయల్, సచివాయం ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయసేవాధికార సంస్థ సేవలుపై అవగాహన పెంచుకోవాలి

**గుంటూరు, నవంబరు 5, ప్రభాతవార్తః** సమాజంలోని ప్రతి ఒక్కరూ న్యాయసేవాధికార సంస్థ సేవలుపై అవగాహన పెంచుకోవాలని 48వ డివిజన్



కార్పొరేటర్ తనుబుద్ధికృష్ణారెడ్డి కోరారు. డివిజన్ పరిధి 206 సచివాలయంలో శనివారం గుంటూరు జిల్లా న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో పాన్ ఇండియా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్యానెల్ అడ్వకేట్ పచ్చల అనిల్‌కుమార్, ఒకటవ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వజ్రాల రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ లోక్ అథాలత్ ద్వారా పేద ప్రజలకు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చునని సూచించారు. ఈ విషయంపై సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం లోక్‌అదాలత్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్లు పఠాన్, మొయిద్దీన్, ద్రాక్షవల్లి, గంగాధర్, లోకేష్, కుమారి, మహంతితదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగానే ఆక్రమణలు తొలగింపు

**మంగళగిరి, నవంబర్ 5, ప్రభాతవార్త :**


జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై దురుదేశ్యంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దమ్ముంటే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళగిరిలో పోటీచేసి ఎమ్మెల్యే ఆర్కేపై గెలవాలని వైసీపీ నాయకులు సవాల్ చేశారు.నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు,ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబోతుల దుర్గారావు,తాడేపల్లి మండల వైసీపీ యూత్



కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి,గుంటూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేకా వెంకట్రామిరెడ్డి,ఇప్పటం గ్రామస్తులు మోదుగుల బ్రహ్మారెడ్డిలు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అజ్ఞానవాసి అని నిరూపించుకున్నాడని వైసీపీ నాయకులు అన్నారు.మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థలో వీలినమైన ఇప్పటం గ్రామానికి ఎమ్మెల్యే ఆర్కే మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రూ.6కోట్లతో అభివృద్ధినులు చేపట్టారన్నారు.రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆక్రమణలు మాత్రమే తొలగించడం జరిగిందని,ఏ ఒక్క ఇల్లు తొలగించలేదన్నారు.ఇప్పటం గ్రామాలో ఇళ్ళు తొలగించామని చెబుతున్న రాజకీయ పార్టీ నాయకులు ఒక్క ఇల్లు తొలగించినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు.కాపు సామాజిక వర్గాన్ని ఉద్దరిస్తానని చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్ టిడిపి ప్రభుత్వ పాలనలో ముద్రగడ పద్మనాభం కుటుంబాన్ని చంద్రబాబు బజారుకు ఈడ్చినప్పుడు పవన్ కళ్యాణ్ ఎక్కడ నిద్ర పోయారని ప్రశ్నించారు.తాడేపల్లిలో పుష్కరాల పేరుతో 300మంది పేదల ఇళ్ళు తొలగించినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు.పవన్ కళ్యాణ్ కు దమ్ముంటే 2024ఎన్నికల్లో 175సీట్లలో పోటీ చేసే సత్తా ఉందా? అని ప్రశ్నించారు.2024 పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న 175నియోజకవర్గాల పేర్లు చెప్పలేని పవన్ కళ్యాణ్ దిగజారుడు రాజకీయాలు చేస్తూ వారి జనసైనికులను వేరే పార్టీలకు ఊడిగం చేయించే పనులు మానుకోవాలని హితవు పలికారు.పార్టీ పెట్టినవాడు తాను సీఎం అవ్వాలని పోటీ చేయాలని,వేరే ఎవరినో అదే సీటులో కూర్చోబెట్టేందుకు కార ్యకర్తలను అభిమానులను బలి చేయవద్దన్నారు.జనసేన ఆవిర్భావ సభలో ఇప్పటం గ్రామాభివృద్ధికి పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ.50లక్షలు ఎందుకు అందజేయలేదని,గ్రామం మీద పవన్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలియజేసు్తందన్నారు.

# సమస్యల వలయంలో పత్తి రైతు

**యడ్లపాడు, నవంబర్ 5, ప్రభాతవార్త :** తీవ్ర వర్షాబాపరిస్తితులు..పెరిగిన పురుగు, ఎరువు మందుల ధరలు..భారీ పెట్టుబడులు..ఇంకనూ రాని దిగుబడులు..సమస్యల వలయంలో అన్న దాత... వీటన్నిటి మధ్య నలిగి శల్యమవుతున్న అన్నదాతను అదుకోవాలం టూ పరో ప్రక్క పోరాడుతున్న రైతు సంఘాలు. మండల పరిధిలో సుమారు 50వేల ఎకరాలల్లో ప్రత్తి సాగుచేపట్టారు. సీజన్ ప్రారంబమైనప్పటి నుండి ఇప్పటి వరకు అశాజనకంగా వర్షపాతం కాకపోయినా అక్టోబర్ మాసం చివరి నుండి నవంబర్ మాసం ఇప్పటి వరకు పడిన అధిక వర్షాలకు ఇబ్బందులు ఏదుర్కోంటున్నామని పలువురు రైతులు వాపోతున్నారు. ఎకరాకు 20నుండి30వేల రూపాయలు ఇప్పటికి పేట్టుబడులు పెట్టటం జరిగిందని, కౌలు రైతులు 10నుండి15వేల రూపాయలు అదనంగా కౌలుచేల్లించటం జరిగిందని, వీరి పరిస్తితి మరీ అధ్వాన్నంగా తయారైందని వారంటున్నారు. ఏరువులు, పురుగు మందులు ధరలు, కూలి రేట్లు



అధికంగా పేరిగిపోయి మరీ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, పంటలకోసం తేచ్చిన రుణాలు తీరే మార్గం ఎమిటో అర్దంగాని పరిస్తితులలో రైతాంగము తికమక పడుతున్నదని పలువురు రైతులంటున్నారు. అధిక వర్షాలకు మొక్కలు దెబ్బతిని ఎండుతున్నాయని, గాలులకు వాలిపోతున్నాయని అంటున్నారు. ప్రభుత్వం కరువు మండలంగా గతేఏడాది ప్రకటించారేగాని నేటికి ఎటువంటి సహయ చర్యలు చేపట్టలేదని వారంటున్నారు. రైతులను అదుకొనే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పలువురు రైతులు, రైతుసంఘం నాయకులు కొరుతున్నారు. వ్యవశాయం గిట్టుబాటు కావటంలేదని పలువురు రైతులు తమకున్న భూమిని అమ్ముకొనే విధంగా చర్యలుచేపడుతున్నారు. కాలక్రమోణా భూములన్నీ వ్యవశాయోతర భూములుగా మరే ప్రమాధము కానున్నదని పలువురు రైతులంటున్నారు. ఇదేవిధముగా జరిగితే రానున్న కాలంలో అహరధాన్యాల కొరత, పశువుల పెంపకందారుల సంఖ్య గణనియంగా తగ్గే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వం త్వరితగతిన రైతులకు మోలుజరిగే విధముగా చర్యలు చేపట్టవలసి అవసరం ఎంతైనా వున్నదని పలువురు విశ్లేషకులు అంటున్నారు.

# వైకాపా ప్రభుత్వాన్ని కూల్చే దమ్ము పవన్‌కు లేదు

## : మంత్రి అంబటి రాంబాబు



**తాడేపల్లి, నవంబరు 5, ప్రభాతవార్తః** వైసిపి ప్రభుత్వాన్ని కూల్చే దమ్ము జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు లేదని మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటం గ్రామంలో అసలు ఏం జరుగుతుందో పవన్ కల్యాణ్‌కు తెలుసా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి చేస్తామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కుక్కతోక పట్టుకుని గోదారి ఈదొద్దంటూ పవన్ కల్యాణ్ ఫాన్స్‌కు మనవి చేస్తున్నానని తెలిపారు. రోడ్లకు అడ్డంగా ఉంటే వైఎస్ విగ్రహాలను కూడా తొలగిస్తామని ఆయన తెలియజేశారు.

# 'ఉపాధ్యాయునిపై దాడిచేసిన వ్యక్తిని శిక్షించాలి'



**అమృతలూరు, నవంబరు 5, ప్రభాతవార్తః** మండలంలోని బోడపాడులో ఉపాధ్యాయునిపై దాడి చేసిన వ్యక్తిని శిక్షించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, ఎంపిడిఓ, తహశీల్ధార్, ఎంఇఓలకు వినతి పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయుడు జి శ్రీనివాసరావును ఆయా పోస్ట్ తన భార్యకు ఇవ్వాలని కనగాల వంశీ అనే వ్యక్తి మాజీ సర్పంచ్ ప్రోద్భలంతో తిట్టి చేయి చేసుకోవటమేకాక డ్యూటీకి ఎలా వచ్చి వెళతావో చూస్తా అంటూ బెదిరించారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, మణిబాబు, ధనరాజు, వెంకటేశ్వరరావు, సుధాకర్, బాలకృష్ణ, నబి, గిరి, కెఎస్ఆర్, డిఎస్ఆర్, ఆదినారాయణ పాల్గొన్నారు.

# వైఖానస భారతి సభ్యుల చేయూత



**తెనాలి, నవంబరు 5, ప్రభాతవార్త ః** అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన వైఖానస సంఘీయుడు పెద్దింటి కిషోర్ కుటుంబ సభ్యులకు శనివారం వైఖానస భారతి సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక రామలింగేశ్వరపేటలోని గురవయ్య కాలనీనందుగల బ్రాహ్మణ అపరకర్మశాలనందు కిషోర్ కుటుంబ సభ్యులకు వైఖానస భారతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్‌వి కిరణ్‌కుమార్, రాష్ట్ర అర్చక విభాగకన్వీనర్ మేడూరి శ్రీనివాసమూర్తి, రాష్ట్ర ఆర్థిక విభాగం ఉపాధ్యక్షుడు డాక్టర్ నారాయణం వేణుగోపాల్, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి దీవి యోగానంద చక్రవర్తి, జిల్లా అధ్యక్షుడు పివి రాంగోపాల్, సభ్యులు రూ.19వేలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ అర్చక వృత్తిలో ఉన్న కిషోర్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడని ఆయన అంత్యక్రియల దహన సంస్కారాల నిమిత్తం, శ్రాద్ధ కర్మల నిమిత్తం శ్రీవైఖానస సంఘీయులు సహకరించారన్నారు. శ్రీ వైఖానస భారతి, శ్రీవైఖానస సేవాసంఘం తెనాలి, నవ వైఖానస రక్షావాహిని సంస్థల తరపున ఆర్థిక చేయూత నివ్వటం హర్షణీయమన్నారు. రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలుచేపట్టాలని ఆకాంక్షించారు.

# ఫైబర్ గ్యాస్‌సిలెండర్లతో ప్రమాదాలు ఉండవు

## -వంటగ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు వెల్లడి



**తెనాలి, నవంబరు 5, ప్రభాతవార్త ః**ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఫైబర్ గ్యాస్ సిలండర్లు వచ్చేస్తున్నాయని ఇప్పటికే మెట్రోపాలిటన్ సిటీల్లో వాడకంలో ఉన్నాయని, బరువు తక్కువ కావటంతో రవాణా కూడా సులభంగా ఉంటుందని వంటగ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు తెలిపారు. చెపుతాం చర్చా కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక రత్నా ఫార్చ్యూన్ కల్యాణ మంటపంలో వంటగ్యాస్ వినియోగంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్మాహకులు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా సమన్వయకర్తగా వ్యవహరించారు. చర్చలో పాల్గొన్న తెనాలి గ్యాస్ ఏజెన్సీ మేనేజింగ్ పార్టనర్ వేజండ్ల వెంకటరమణ మాట్లాడుతూ సిలెండర్‌ఇంటికి రాగానే ఫ్రీ డెలివరి చెకప్ చేయించుకోవాలని చెప్పారు. అయిదేళ్ళకోసారి తప్పక తనిఖీ చేయించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఫైబర్ గ్యాస్ సిలెండర్లు వస్తున్నాయన్నారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ వి మురళీకృష్ణ సమాధానాలు ఇచ్చారు. మిలటరీ ప్రసాద్, రమణయ్య , నన్నపనేని రాంబాబు, మన్నే సత్యనారాయణ,యాక్స్ టైలర్స్ తెనాలి మాస్టర్ మొహమ్మద్ గౌస్‌బాషా, పాతులోతు సురేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజమే లక్ష్యం

## -విజ్ఞాన్స్‌లో ముగిసిన విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాలు

**తెనాలి, నవంబరు 5, ప్రభాతవార్త ః**




విద్యార్థులు అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ కామేశ్వరరావు అన్నారు. శనివారం చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అవినీతి రహిత భారతదేశం- అభివృద్ధి చెందే భారతదేశం అనే ఇతివృత్తంతో వారం రోజులపాటు నిర్వహించిన విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాలు ఘనంగా ముగించారు. కార్యక్రమానికి హాజరైన చైతన్యగోదావరి గ్రామీణబ్యాంక్ ఛైర్మన్ కామేశ్వరరావు మాట్లాడుతూ దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువత బాధ్యత తీసుకోవాలన్నారు. పరిజ్ఞానాన్ని మన దేశాభివృద్ధికి దోహదపడేలా పరిశోధనలు చేయాలని సూచించారు. వ్యక్తిత్వ వికాసం కోసం ప్రతి విద్యార్థి క్రమశిక్షణ పట్టుదలతోనే లక్ష్యసాధన సాధ్యమన్నారు. గౌరవ అతిధి హిందూకాలేజ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌విఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విజన్‌తో ముందుకువెళ్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన ఫ్యూచర్ మనజీవితాన్ని డిసైడ్ చేస్తాయన్నారు. మరో అతిధి ఇండియన్ ఆయిల్‌కార్పోరేషన్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడు పాజిటివ్ థింకింగ్ చేయాలన్నారు. అనంతరం ముఖ్య అతిధులనుసన్మానించారు. వివిధ రకాల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ విజిలెన్స్ ఆఫీసర్ నెల్లం వెంకటరమణ, వర్సిటీరిజి స్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం'

**కర్లపాలెం, నవంబర్5, ప్రభాతవార్త:**

సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగాపే హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజా సిల్వన్ విప్పర్ల అన్నారు.మండలంలోని దాస్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మెర్లిన్ ప్రాధమిక చికిత్స కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాది అయినటువంటి షుగర వ్యాదికి ప్రతి గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయింత్రం 3 గంట లవరకు రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఉచిత వైద్యశిభిరంలో పాల్గొని రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పేర్లిపాడు గ్రామ సర్పంచ్ కాగిత కరుణకుమారి,చీరాల అగాపే మల్టి స్పెషాలిటి వైద్యశాల జిఎం తిమోతీ,వైద్యశాల అడ్మిన్ గుండాల విమల్,బాపట్ల అగాపే హాస్పటల అడ్మిన్ పెరికల అంకుల్‌బాబు,కాగిత విజయరాజు,మెర్లిన్ ప్రాధమిక చికిత్స కేంద్రం ఆర్ఎంపి కాగిత కవిత,దాస్‌నగర్ సంఘ పెద్దలు,నర్సింగ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# రాష్ట్రంలో సిఎం జగన్ రాక్షస పాలన

## -పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు విద్యార్థి అధ్యక్షుడు ముప్వా శరత్‌చంద్ర



**బాపట్ల, నవంబర్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగన్ రాక్షస పాలన సాగిస్తున్నారని,ప్రతిపక్ష నాయకుడికి రక్షణ కల్పించలేని ప్రభుత్వం ఎందుకు అని బాపట్లపార్లమెంట్ తెలుగు విద్యార్థి అధ్యక్షులు ముప్వా శరత్ చంద్ర అన్నారు.టిడిపి అధినేత మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై రాళ్ళతో జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనగా భావన్నారాయణ స్వామి దేవాలయంలో శనివారం 108 కోబ్బరి కాయలను తెలుగుయువత అధ్వర్యంలో కోట్టారు.ఈ సందర్భంగా ముప్వా శరత్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటిస్తుండగా వేలాదిగా తరలివచ్చిన ప్రజలను చూసి ఓర్చుకోలేక వైసిపి గూండాలు కరెంటు సైతం కట్ చేసి రాళ్ల తో దాడి చేశారన్నారు. అ దాడిలో చంద్రబాబు చీఫ్ సెక్యూరీటి అధికారి మధుకు గాయం అవ్వటం చాలా బాధాకరం అన్నారు.ఇది కేవలం పోలీసుల వైఫల్యం అన్నారు.40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు నాయుడు ఇటువంటి దాడులను దౌర్జన్యాలు రౌడిలను చాలా మందిని చూసారన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని దాడులు చేసినా నిర్బంధాలు ప్రయోగించినా తెలుగుదేశం పారీ చంద్రబాబు నాయుడు న్యాయకత్వంలో మీ అవినీతి బయట పెడుతూనే ఉంటామన్నారు. బాపట్ల జిల్లా మహిళా కార్యదర్శి సరోజిని మాట్లాడుతూ వైసిపి నాయకులు తమ తీరు మార్చుకోకపోతే 2024లో ప్రజల బుద్ధి చెప్తారన్నారు. బాపట్ల జిల్లా తెలుగు యువత అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం ఎందుకు తక్షణమే రాష్ట్ర హోంశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శ్రీధర్,బాపట నియోజకవర్గ యువత అధ్యక్షులు ఉమ్మారెడ్డి వెంకటేష్,అనంద్,దేవేందర్, బాలాజి,టిఎన్ఎస్ఎఫ్ సెక్రటరీ గోపి,రత్నపాల్,,గ్లోరి,ఝాన్సీ రాణి,రుక్మిణీ,పద్మ, తెలుగు విద్యార్థి,తెలుగు యువత,తెలుగు మహిళ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలపై దృష్టి పెట్టాలి

## -'జనసేన' నేత గోగిన ఆదిశేషు



**బాపట్లరూరల్, నవంబర్ 5, ప్రభాతవార్త:** మూడు రాజధానుల మీదకాదు దివ్యాంగుల సమస్యల మీద వైసిపిలో ఉన్న దివ్యాంగనాయకులు దృష్టిపెట్టాలని జనసైనికుడు గోగిన అదిశేషు అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జనసైనికుడు గోగిన అధిశేషు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,గత రెండు నెలలు క్రితం దివ్యాంగులు ప్రకటించిన వాటిమీద పెళ్లికానుక,మోటారు వాహనాల,ఉద్యోగాల్లో 4శాతం రిజర్వేషన్లు,దివా ్యంగుల 2016హాక్కుల చట్టం ,దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు,పూర్తిగా వీటి మీద దృష్టి పెట్టాలని వైసిపి లో పనిచేస్తున్న దివ్యాంగుల అన్నదమ్ములకు,అక్కచెల్లెలు కు పెద్దవారందరికి కూడా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి,గంటా నాగమల్లేశ్వరరావు,దేవిరెడ్డి శ్రీనివాసరావు,షేక్ సుభాని,తదితరులు పాల్గొన్నారు.

# 'నాడు-నేడు' లక్ష్యాలను పూర్తిచేయాలి




**కర్లపాలెం, నవంబర్ 5, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలు నందు ఎంపిడివో ఏలిషాబాబు అధ్యక్షతన నేటి ప్రభుత్వం ప్రతిష్టాత మ్కంగా చేపట్టిన నాడు-నేడు కార్యక్రమంలో పాట్యేతర అభివృద్ధి కార్యక్రమం లు రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులైన ఎపిఎం లకు అప్పజెప్పటం పై సమన్వయ సమావేశాన్ని నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలిషాబాబు మాట్లాడుతూ మెరుగైన పాఠశాలలు మెరుగైన సమాజానికి పునాదుల న్నారు.విద్య పేదరికాన్ని చేదించే ఒక ఆయుధమన్నారు.ప్రపంచం వశ్వసించే సత్యం,పేదరికాన్ని అంతము చేయడమే లక్ష్యంగా ఎపి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఆదునీకరించి ఆహ్లాదకరమైన అభ్యాసన అలయాలుగా తీర్చిదిద్ది చిన్నారులకు జీవన నైపుణ్యత మేరుగుపరచడానికి నాడు నేడు కార్యక్రమం చేపట్టారన్నారు.సిబ్బ ంది అందరూ ఎపిఎంకుసహకరించి మండలాన్ని ముందుంచాలన్నారు. ఎంపిఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నాడు నేడు పాట్యేతర కార్యక్రమాలు పర్యవేక్షణ ఎంపిఎంలకు కల్పించడం ద్వారా పాఠశాల కమీటీలను బలోపేతం చేయడం చేసి వారి ద్వారా జగనన్న అమ్మవడి,జగనన్న విద్యాకానుక,జగనన్న గోరుముద్ద,పాఠశాలల బద్రత,రక్షణ పారిశుద్య కార్యక్రమాలతో పాటు పాఠశాల పరిశరాల అభివృద్ది వంటి పథకాల కమీటీల పర్యవేక్షణ లో జరిగే కార్పోరేట్ స్కూల్‌లకు తీసిపోకుండా వసతులు కలి ్పంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలో మెరుగైన విద్యను పరిశీలించి డ్రాప్‌అవుట్ చైల్డ్ మ్యారేజ్‌లను జరగకుండా చూడటమే ముఖ్య విధి అని అలాగే స్కూల్ బిల్డింగ్ నిర్మాణము ,అధునీకరణ,నీటి పారిశుధ్య కార్యక్రమాలల విద్యాకమిటి లకు బాధ్యత కల్పించి ముఖ్యమంత్రి కలను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి రాజ్ ఏఈ ప్రసన్నకుమార్,హాసింగ్ ఏఈ షా,విద్యాశాఖ ప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు,వేల్పేర్ అసిస్టేంట్‌లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు ,సిసి పూర్ణచంద్రరావు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో మహిళ మృతి

**బాపట్ల, నవంబర్5, ప్రభాతవార్త:**

అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం గాలిలో కలిసి పోయింది.వివరాల్లోకి వెలితే పట్టణ పరదిలోని ప్యాడిసన్ పేట లో నిరుపేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న కాలనీలో విద్యుత్ షాక్‌తో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.జగనన్న కాలనీలో నూతనంగా గృహాలు నిర్మిస్తున్న లబ్ధిదారులు కాలనీలోని బోర్లలో ఉప్పునీరు పడటంతో పక్కనే ఉన్న పంట కాలువలో బోర్లు వేసుకుని అక్కడి నుంచి నీటిని గృహాఅవసరాలకు వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో బోర్లు వేసుకున ్న లబ్ధిదారులు అక్కడి నుంచి విద్యుత్ వైర్లను కాలువ నుంచి ఇంటి వరకు వేసుకున్నారు. పంట కాలువలో బోర్ల వద్ద అనేక విద్యుత్ వైర్లు ఉన్నాయన్నా విషయాన్నిగమనించని మహిళా రైతు చింత విజయమ్మ పంట కాలువ సమీపంలో ఉన్న పచ్చిగడ్డిని కోసుకుంటుండగా గడ్డిలో ఉన్న విద్యుత్‌వైర్లు గడ్డితో పాటు తెగటంతో అమెకు విద్యుత్ షాక్ గురయ్యంది.ఈ ఘటనలో అమె అక్కడికక్కడే మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న బందువులు హుటాహుటిన స ంఘటన స్దలానికి చేరుకు చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరిలించారు.అప్పటికే అమె మృతి చెందినట్లు వైద్యులు తెలియజేసినట్లు సమాచారం.పోలాల్లో కూలి పనులు చేసుకుందామన్నా బయంగా ఉందని కూలీలు తమ అవేధనను వ్యక్తంచేస్తున్నారు.

# నేడు 'అవగాహన'...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, నవంబర్ 5, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గట ఏడుసంవత్సరాల నుండి ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్య సభల్లో భాగంగా ఈవారం హోమియోపతి వైద్యవిధానంపై సమగ్ర అవగాహనకై సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.నవంబర్ 6వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కారా ్యలయంలో జరిగే ఆరోగ్యసభకు ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ కొటపాటి నాగేశ్వరరావు ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు.ఈ అవకాశాన్ని నగరవాసులు తప్పకుండా వినియోగించుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# వైకాపా దుండగులను అరెస్టు చేయాలి

## - తెదేపా నేతల డిమాండ్, ధర్నా



**పొన్నూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై దాడిచేసిన వైసీపి దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు డిమాండ్ చేశారు. స్దానిక ఐలాండ్ సెంటర్‌లో శనివారం ధర్నా చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతిపక్ష నేతలు, నాయకులు, కార్యకర్తలపై దాడులు నిర్వహిస్తూ నీచ సంస్కృతికి తెరలేపారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ చర్యలను ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేయడం, రౌడీషీట్లు ఓపెన్ చేయడం వంటి వాటికి పాల్పడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారన్నారు. ఇందుకు సంబంధించిన సంఘటనకు బాధ్యులైనవారిని పోలీసులు తక్షణమే అరెస్టు చేసి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఇదేమి రాజ్యం...ఇదేమి రాజ్యం....దొంగల రాజ్యం...దోపిడి రాజ్యం...ఖండించండి చంద్రబాబునాయుడు కాన్వయ్‌పై దాడిని....ఖండించండి ఖండించండి...అరెస్టు చేయాలని కాన్వాయ్‌పై దాడి చేసినవారి...అరెస్టు చేయాలి...అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఘంటా ప్రసాద్, పఠాన్ ఫైజుల్లాఖాన్, సముద్రాల ఆశీర్వాదం, బుడ్డా బీరయ్య, జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకపాలనే ప్రభుత్వ ధ్యేయం



**పొన్నూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకతే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో శనివారం పలు అభివృద్ధి పథకాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పాలనను వికేంద్రీకరణ చేసేందుకు సచివాలయ వ్యవస్థను తెచ్చారు. దీని ద్వారా ప్రజలెవ్వరూ మండల కేంద్రానికి వెళ్ళాల్సిన అవసరం లేదన్నారు. వివిధ రకాల శాఖలకు సంబంధించిన అధికారులు సచివాలయంలోనే ఉంటారని, ఏ సమస్య మీదనైనా వారికి అర్జీ అందజేస్తే సరిపోతుందన్నారు. అర్జీదారు సమస్యకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను అందజేస్తే సరిపోతుందన్నారు. రైతుల ప్రయోజనం కోసమే రైతు భరోసా కేంద్రాల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల కోసం క్యూలైన్లలో నిలుచోవడం, లేకపోతే బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేయడం వంటివి జరిగేవన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. గతంలో రైతులకు ఏ అవసరం వచ్చినా జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం రైతులకు ఏ అవసరం వచ్చినా నేరుగా రైతు భరోసా కేంద్రానికి వెళితే సరిపోతుందన్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో పారదర్శకతను ప్రవేశపెట్టారన్నారు. చేబ్రోలులో రెండు సచివాలయాలు, ఒక రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామస్తులు, రైతులు ఈ కార్యాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత, ఎంపిడిఓ బాబూరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, జీడీసిఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, గ్రామ సర్పంచి అత్తోట వినీతరాణి, సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు, వైకాపా జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, చుండూరు వీరయ్య, అల్లం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజమే లక్ష్యం

## - చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ కామేశ్వరరావు



**పొన్నూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** విద్యార్థులు అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ కామేశ్వరరావు అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అవినీతి రహిత భారతదేశం-అభివృద్ధి చెందే భారతదేశం అనే ఇతి వృత్తంతో వారం రోజులపాటు నిర్వహించిన విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాలను ఘనంగా ముగించారు. కార్యక్రమానికి హాజరైన ఛైర్మన్ కామేశ్వరరావు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువత బాధ్యత తీసుకోవాలన్నారు. పరిజ్ఞానాన్ని మన దేశాభివృద్ధికే దోహదపడేలా పరిశోధనలు చేయాలని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసం కోసం ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతోనే లక్ష్యసాధన సాధ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు ధైర్యంతో ముందుకు సాగితే జీవితంలో ఏదైనా సాధించగలరని పేర్కొన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన హిందూ కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎస్‌వీఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక విజన్‌తో ముందుకు వెళ్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. కఠోర శ్రమ ద్వారా నిర్ధేశిత లక్ష్యం ఎదైనా సాధించవచ్చున్నారు. ప్రతి విద్యార్థి నీతి నిజాయితీగా బతకాలని...ఈ రోజు మనం పాటించే అలవాట్లే... మన ఫ్యూచర్ జీవితాన్ని డిసైడ్ చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ జె.అనీల్‌కుమార్, బ్యాంక్ విజిలెన్స్ ఆఫీసర్ నెల్లం వెంకట విజయకుమార్, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'గుడి సంబరాలు'ను విజయవంతం చేయండి

## -తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్



**పొన్నూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** లలిత కళలకు పూర్వవైభవం తెచ్చేందుకే పరంపర సంస్థ నిర్వహిస్తున్న గుడి సంబరాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరంపర సంస్థ పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 14వ తేదీ సాయంత్రం 6గంటలకు నిర్వహిస్తున్న గుండి సంబరాలు కార్యక్రమంలో సాహిత్యాభిమానులు, సంగీతప్రియులు, కళాభిమానులు, భక్తులు పాల్గొనాలని కోరారు. ఎన్నో వేల సంవత్సరాలుగా భారతదేశంలో సంగీతం, సాహిత్యం, నాట్యం ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకున్నాయన్నారు. ఇవి ఆధ్యాత్మిక పరంగాను, సామాజిక పరంగానూ ప్రయోజనాన్ని చేకూర్చి భగవంతుని సన్నిధికి చేరే శక్తివంతమైన సాధనాలుగా ఉపయోగపడ్డాయన్నారు. ప్రాచీన కాలంలో మన సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టేందుకు అటు పాలకులు, ఇటు ప్రజలందరూ సంగీతంతో, నాట్యంతో భగవంతుని స్తుతిస్తూ ప్రదర్శనలిచ్చేవారన్నారు. విదేశీయుల పాలన ప్రారంభమైనప్పటి నుండి మన సంస్కృతి విలువలు అంతరించిపోయాయన్నారు. ఇటీవల దేవాలయాలలో గుడి సంబరాలు అనే పేరిట పరంపర సంస్థ కార్యక్రమాలను ప్రజలకు పరిచయం చేస్తుందన్నారు. భావితరాలకు మన లలిత కళల ప్రదర్శన చూసి వాటి ఔన్నత్యాన్ని అర్ధం చేసుకొని వానిని పాటించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రదర్శనలు మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చూపించే అర్ధవంతమైన కళలుగా భాసిల్లుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా సాహిత్యాభిమానులు, ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొనాలని తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్ కోరారు.

# జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్ పోటీలు

**గుంటూరు కల్చరల్, నవంబర్ 5, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 బాలబాలికల సెలక్షన్స్‌కు 1జనవరి 2004తేదీ తర్వాత పుట్టినవారు తమ పదవ తరగతి మార్క్స్ మెమోరాండం ఆధార్‌కార్డు,ఒరిజినల్‌తో ఉదయం 8-9గంటల మధ్య హాజరుకావాలని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ సుధాకర్‌రెడ్డి తెలిపారు.నవంబర్ 7వ తేది సత్తెనపల్లి తాలూకా నందిగామ జెడ్పిహైస్కూల్లో ఫుట్‌బాల్,సపక్‌టక్రా,8న కాజీపాలెం డిగ్రీ కళాశాలలో అథ్లెటిక్స్ పోటీలు,అచ్చంపేట ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల జూనియర్ కళాశాల ఆవరణలో రెజ్లింగ్,9వ తేది సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్లో హాకీ,బాల్ బాడ్మింటన్,సైక్లింగ్‌పోటీలు ,9వ తేదినే తెనాలి చెంచుపేట లోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆవరణలో హ్యాండ్‌బాల్,త్రోబాల్,వాలీబాల్ సెలక్షన్స్ జరుగుతాయని...విద్యార్థులు తప్పక హాజరై తమ ప్రతిభను సెలక్షన్స్ ద్వారా నిరూపించుకోవాలని సుధాకర్‌రెడ్డి కోరారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## న్యాయమూర్తి మధుబాబు




**మాచర్ల, నవంబరు 5 ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉంచాలని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మధుబాబు అన్నారు. శనివారం పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు విద్యా హక్కు, నిర్బంధ విద్య, బాలికల సంరక్షణ తదితర వాటిపై వివరించారు. సమాజంలోని పలు సమస్యలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మం వైపు పయనించి సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది జీవి, పాషావలి, ప్రిన్సిపాల్ హనుమంతురావు, శ్రీధర్, గౌరీ, నాగజ్యోతి, బాజీ, శ్రీలక్ష్మిరెడ్డి, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# నాగార్జునకొండను సందర్శించిన ప్రముఖులు

**విజయపురిసౌత్, నవంబర్ 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి దంపతులు ఏ.వి.రవీందర్‌బాబు కుటుంబం, తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఎస్.హెచ్.వికాస్‌రాజ్‌లు హిల్‌కాలనీలోని బుద్ధవనం సందర్శించారు. .అనంతరం నాగార్జునసాగర్ డ్యాం పైకి చేరుకొని గేట్స్‌ని, 420 గాలరీని సందర్శించి అటు నుండి నాగార్జున కొండకు బయల్దేరి అక్కడ ఉన్న బుద్ధుడి ప్రతిమలను, బుద్ధుడి ధాతువు ని, మ్యూజియంలో ఉన్న బుద్ధిని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్థూపం, అశ్వమేధశాల, స్నానాలగట్టు చూసి తన్మయం చెందారు. మ్యూజియంలో ఉన్న వివిధ కళాత్మక ప్రతిమలను అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ కమలహాజన్ జడ్జి కుటుంబసభ్యులకు, ఎలక్షన్ కమిషనర్‌కు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. జడ్జి వెంట విజయపురిసౌత్ ఎస్.ఐ. అనీల్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది, జెఈ బాబు మియా, లాంచీస్టేషన్ మేనేజర్ స్వామి, ఇనాయతుల్లా, జూనియర్ కన్జర్వేటర్ అసిస్టెంట్ వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నీడమనూర్ కోర్ట్ అబ్దుల్ ఖలీక్, సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.



# 'ఇంటి వద్దకే వైద్యం'

**విజయపురిసౌత్, నవంబర్ 5 ప్రభాతవార్త :** ఎన్నడూ లేని విధంగా ఎప్పుడు వినని విధంగా ప్రతి ఒక్కరి ఇంటి వద్దకే వైద్య విధానాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. విజయపురిసౌత్‌లోని సచివాలయం-2 నందు ఇంటింటి వైద్యం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని, వైద్య విధానంలోనే సరికొత్త విప్లవానికి పునాది వేసిన ఒకే ఒక వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆరోగ్యం బాగోలేఏని ఏ వ్యక్తి ఇంటికైనా ఇక నుండి నేరుగా ఆ ఇంటి వద్దకే వైద్యులు రావటం, వైద్యం చేయడం జరుగుతుంది. ఇటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్క గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి అన్నారు. మండల నాయకులు బూడిద శ్రీను మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ఆశ వర్కర్లు తమ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైద్య విధానాన్ని అవగాహన కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవీణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంధ్య, ఏఎన్ఎం కుమారిబాయ్, 104 సిబ్బంది, ఆశ వర్కర్స్ కుమారి, ఫాతిమా, దుర్గ, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# నీళ్ళ మోటార్ల చోరీ

**నకరికల్లు, నవంబర్ 5 ప్రభాతవార్త :** నకరికల్లు గ్రామానికి చెందిన రైతుల నీళ్ల మోటార్లు చోరీకి గురయ్యాయి. మోటార్ వైండింగ్ వర్కర్ రాళ్ళబండి నాగేశ్వరరావు వైండింగ్ కొరకు ఇచ్చిన రెండు నీళ్ళ మోటార్లు మాయమయ్యాయి. నాగేశ్వరరావు ఇంటి ఆవరణలో ఉంచిన నీళ్ళ మోటార్లు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# 'ఛలో కర్నూలు'ను విజయవంతం చేయాలి

**రొంపిచర్ల, నవంబర్ 5 ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలోని ఛలో కర్నూలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతిరాల మీరయ్య కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ తుగ్గాలి గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు సంజయ్, ఎస్.సి.కమిషనర్ ఎస్.విక్టర్‌ప్రసాద్ హాజరౌతారని తెలిపారు. 10వతేదీన పల్నాడు జిల్లా నుండి ఎస్.సి., ఎస్.టి, బిసి, మైనార్టీలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధరరావు, ఆనందరాజు, జార్జి పాల్గొన్నారు.

# ఇన్నింగ్స్ తేడాతో ప్రకాశం జట్టు విజయం

**నకరికల్లు, నవంబర్ 5 ప్రభాతవార్త :** స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాల క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం క్రికెట్ పోటీలు జరిగాయి. మూడు రోజుల ఆటలో ఇన్నింగ్స్ తేడాతో ప్రకాశం జట్టు విజయం సాధించింది. పశ్చిమగోదావరి - ప్రకాశం జిల్లాల జట్ల మధ్య జరిగిన పోటీలో 165 పరుగులతో ఆట ప్రారంభించి 271 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమ గోదావరి జిల్లా జట్టు 97 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఈ పోటీలను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మెంబర్ కె.వి.పురుషోత్తమరావు పర్యవేక్షించారు.

# జనసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని పమిడిపాడు గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పమిడిపాడు గ్రామంలోని వల్లభరాజస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. దేవాలయ సమారాధన ఘనంగా జరిగింది. నియోజకవర్గ కన్వీనర్ సయ్యద్ జిలానీ ఆలయానికి రూ.50 వేలను విరాళంగా అందించారు. ఐదు వేల మందికి భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్.అష్రూఫ్, షబ్బీర్, శ్రీనివాసరావు, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 'రాజకీయ లబ్ది కోసం ఆర్యవైశ్యులను టార్గెట్ చేయొద్దు'

**నరసరావుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :** రాజకీయ లబ్ది కోసం టిడిపి ఆర్యవైశ్యుల వ్యాపారాలను టార్గెట్ చేయడం శోచనీయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరి కిషోర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు విలేకర్ల సమావేశంలో శనివారం మాట్లాడారు. సుబ్బు అనే వ్యక్తి తెలుగుదేశం వారి మెప్పు కోసం పదేపదే మీడియా ముందుకు వచ్చి నోటికి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు. పరుషపదజాలంతో వైఎస్సార్ పార్టీ వారిని ధూషించడం అన్యాయమన్నారు. గతంలో టిడిపి కి చెందిన వ్యక్తి వద్ద పదేపదే వేల బస్తాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారని వాటిని మర్చిపోయారా అని ప్రశ్నించారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా వ్యాపారుల వద్ద నుండి పెద్ద ఎత్తున మాముళ్ళు వసూలు చేసిన సంస్కృతి టిడిపిది కాదా అని వారు ప్రశ్నించారు. ప్రస్తుత పాలనలో ఆర్యవైశ్యులు, వ్యాపారులు ఎవరి వ్యాపారాలను వారు చేసుకుంటున్నారని, ఎవరికీ మామూళ్ళు ఇచ్చే పరిస్థితి లేదని టిడిపి నాయకులు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించాలని హితవు పలికారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఔటర్ రింగ్‌రోడ్డు మార్గాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ఇన్‌చార్జి కలెక్టర్

**నరసరావుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణానికి బైపాస్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. శనివారం బైపాస్‌రోడ్డు నిర్మించే మార్గాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, అధికారులతో కలిసి వారు పరిశీలించారు. నరసరావుపేట పట్టణం చుట్టూ బైపాస్ రోడ్డు నిర్మాణం అత్యవసరమైందన్నారు. భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బైపాస్ మార్గం ఎంతో అవసరమన్నారు. కేసానుపల్లి, జొన్నలగడ్డ, సత్తెనపల్లిరోడ్డులోని పలు ప్రాంతాలను ఈ సందర్భంగా వారు పరిశీలన చేశారు. అదే విధంగా ఆయా పొలాలకు సంబంధించి రైతుల నుండి సమాచారం స్వీకరించారు. రైతుల వద్ద నుండి సేకరించే భూములకు సంబంధించి వివరాలను త్వరలో తెలియజేయడం జరుగుతుందన్నారు. నేషనల్ హైవే అధికారులతో పాటు స్థానిక అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు, ప్రజా ప్రతినిధుల సూచనలను పరిగణలోకి తీసుకొని బైపాస్ రోడ్డు నిర్మాణం ఉంటుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.



# '24 గంటల్లో సమస్యకు పరిష్కారం'

**నరసరావుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను 24 గంటల్లో పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం 1వ వార్డు పరిధిలోని సత్తెనపల్లిరోడ్డులో ఆయన పర్యటించారు. స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నేరుగా లబ్దిదారులకు చేరుతున్నాయని తెలిపారు. వార్డులో తిరిగే సమయంలో మూడు బోర్లు మరమ్మత్తులకు గురైనట్లు, ఎనిమిది విద్యుత్ లైట్లు పని చేయడం లేదని స్థానికులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా సచివాలయం, వాలంటీర్ల ద్వారా అందుతున్న సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ.20 లక్షలతో వార్డులో రోడ్లు, డ్రైన్లు నిర్మించినట్లు తెలిపారు. వార్డులో అర్హత ఉండి ఇళ్ళ స్థలాలు రానివారికి రెండవ విడతలో ఇళ్ళ స్థలాలు అందిస్తామని తెలిపారు. మూడేళ్ళ సిఎం జగన్ పాలనలో ప్రజలు తమకు జరిగిన మేలును గుర్తు పెట్టుకొని తిరిగి ఆయనను గెలిపించాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**నరసరావుపేట టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి సందర్భంగా జరిగిన సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని 1వ గేటు వద్ద ఉన్న సాంఘిక సంక్షేమశాఖ ఆనందనిలయంలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. విశ్వబ్రాహ్మణ సేవాసమితి నిర్వహించే కార్యక్రమాలను ఎమ్మెల్యే గోపిరెడ్డి అభినందించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలను ఆ రోజుల్లోనే ప్రజలకు వివరంగా తెలియజేశారన్నారు. కాలజ్ఞానాన్ని సమాజానికి తెలియజేసి ఏ విధంగా నడుచుకోవాలో తెలిపిన మహిమ కలిగిన స్వామి వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు. స్వామివారి ఆశీస్సులపై అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి నాయకులు పాల్గొన్నారు.



# ఈశ్వర్ కళాశాలలో శిక్షణా కార్యక్రమం

**నరసరావుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థులకు భవిష్యత్తు టెక్నాలజీ, ఐఆర్ ఎబౌట్ టూ ఛేంజ్ ది వరల్డ్ అనే అంశంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎస్.నాగకిషోర్ భవనం ఈ సందర్భంగా మాట్లాడారు. రానున్న రోజుల్లో టెక్నాలజీ ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని రంగాలలో కొత్త ఆవిష్కరణలు రూపొందుతున్నాయని తెలిపారు. మానవుని అవసరాలకు అనుగుణంగా చేయవలసిన పనిని సులభంగా చేసేందుకు ఎన్నో ఆవిష్కరణలు వస్తున్నట్లు తెలిపారు. ఇసిఇ విభాగం విద్యార్థులకు భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్.కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ షరీఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుమల కళాశాలలో ముగిసిన వర్క్‌షాప్

**నరసరావుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐసి ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణా తరగతులను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్.రమణమూర్తి హాజరయ్యారు. విద్యార్థులకు రమణమూర్తితో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశాన్ని తెలియజేశారు. విద్యార్థులలో సృజనాత్మకత, వినూత్నమైన ఆలోచనలను ప్రోగ్రామింగ్‌లో నైపుణ్యతను మెరుగుపరచుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. నేటి సమాజంలో ఉద్యోగ కల్పనకు ఇటువంటి అంశాలు ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు ఎం.మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు కనువిందుచేసిన శ్రీలలిత అమ్మవారు

**సత్తెనపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త :** కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గడయారస్తంభం సెంటర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీలలితాదేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. అలాగే మహిళలు కార్తీకదీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.





# నడిగడ్డలో 'గడప-గడపకు మన ప్రభుత్వం'

**వినుకొండ, నవంబర్5, ప్రభాతవార్త:** మండలంలోని నడిగడ్డ గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమె ్మల్యే బొల్లా బ్రహ్మనాయుడు శనివారం పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి నిష్పక్షపాలనలో తమకు ఎలాంటి లోటు లేదని అలాగే వినుకొండలో జరుగుతున్న అభివృద్ధికి తాము ఎంతో సంతృప్తిగా ఉన్నామని తమ మద్దతు వైకాపాకు ఉంటుందని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి పథకానికి రూ. 27 కోట్లు నిధులు మంజూరు

**వినుకొండ, నవంబర్5, ప్రభాతవార్త:** మురికి నీటిని శుద్ధ జలం (మంచినీటి)గా మార్చే పథకంకు గాను వినకొండ పట్టణానికి రూ. 27కోట్లు నిధులు మంజూరైనట్లు మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు శనివారం తెలిపారు. మంచినీరుగా తయారు చేసే ప్లాంట్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. రూ. 17 కోట్లతో ముట్లకుంట కాలనీ వద్ద నీటి శుద్ధి ప్లాంటు, రోడ్డు పార్కు, వాకింగ్ ట్రాకు ఏర్పాటు చేస్తామన్నారు. 10 కోట్లతో రజక కాలనీ వద్ద ఉన్న మురికి కాలువ సమీపంలో నీటి శుద్ధి పథకానికి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ కొండయ్య, ఏఈ దేవిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై రాళ్ల దాడి హేయం

## -తెదేపా నేతల నిరసన

**వినుకొండ, నవంబర్5, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడపై జరిగిన రాళ్ళ దాడిని నిరసిస్తూ టీడీపీ తెలుగు యువత ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన, ఆందోళన కార్యక్రమం శనివారం చేపట్టారు. వైకాపా ఇటువంటి దాడులకు పాల్పడటం సిగ్గు చేటని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైకాపా రౌడీయిజానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తెలుగు యువత నాయకులు చింతా గంగయ్య, లగడపాటి శ్రీనివాసరావు, కూరపాటి ప్రసాద్, వీరంగం ప్రశాంత్, నర్రా కిషోర్, తూమాటి కాశీ, అనిల్, ఫరూక్, పి.వి సురేష్‌బాబు, మీసాల మురళీకృష్ణ, బ్రహ్మయ్య, బత్తుల గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైకాపానేత నక్కా నాగిరెడ్డి జన్మదిన వేడుకలు

**నూజెండ్ల, నవంబర్5, ప్రభాతవార్త:** మంచి మనిషిగా పేరున్న మండల వైకాపా నాయకులు కన్వీనర్ నక్కా నాగిరెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నేతలు సన్నిహితులు, స్నేహితులు, అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్ జరిపి వేడుకలు కోలాహంలా నిర్వహించారు. పుష్పగుచ్చాలు, పూలమాలలు అందజేసి శాలువాలతో నాగిరెడ్డిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇటువంటి పుట్టినరోజు వేడుకలు నాగిరెడ్డి మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు.



# దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ

**వినుకొండ, నవంబర్5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించే విధంగా వైకాపా ప్రభుత్వం ముందుండి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. నియోజవకర్గ పరిధిలోని దివ్యాంగులకు మూడు చక్రాల బ్యాటరీ, ట్రై సైకిల్ వాహనాలు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ గడప-గడపకు మన ప్రభుత ్వం కార్యక్రమం పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని వారికి ఉపయోగకరంగా ఉండేందుకు ఇటువంటి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దివ్యాంగులను నిర్లక్ష్యం చేశారని తమ ప్రభుత ్వంలో దివ్యాంగుల అభివృద్ధికి ప్రతే ్యక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షకీలా దస్తగిరి, వైకాపా సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి, నూజెండ్ల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, రాజా, భీమని అంకారావు, ములకా రామతులసిరెడ్డి, గాబ్రియేలు పాల్గొన్నారు.



# వీరబ్రహేంద్రస్వామికి పూజలు

**సత్తెనపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జన్మనక్షత్ర పూజా కార్యక్రమాలను శనివారం గుంటూరురోడ్డులోని శ్రీ సనారీ వీర బ్రహ్మేంద్ర ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ ధర్మకర్త, మఠాధిపతులు లలితాంబ మాతాజీ ఆధ్వర్యంలో బ్రహ్మం గారి 414 జన్మనక్షత్ర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాతాజీ అనుగ్రహభూషణం చేస్తూ కార్తీక శుద్ధ ద్వాదశినాడు సాక్ష్యాత్తు శ్రీమన్నారాయణుడు భూభారం తగ్గించడానికి వీర బ్రహ్మేంద్రస్వామిగా అవతారం ధరించారన్నారు. భూత భవిష్యత్తు వర్తమాన కాలాల్లో జరుగు విషయాలను ముందుగా ప్రజలకు తన కాలజ్ఞానం ద్వారా తెలిపి జాగృతం చేశారన్నారు. కష్టకాలంలో తనను కొలిచిన వారిని నిరంతరం కాపాడే కలియుగదైవం వీరబ్రహ్మేంద్రస్వామి అన్నారు. ఆశ్రమంలో వెలిసిన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గోవిందమాంబ, ఈశ్వరమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా సోమవారం ఆశ్రమంలో జ్వాలాతోరణం, పల్లకిసేవ, లక్ష దీపారాధన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ బాధ్యులు తెలిపారు.

# అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం

**రాజుపాలెం, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని వీరమ్మ కాలనీలో గల దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో చిన్నారి హర్షిత్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రాజుపాలెం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సోమిరెడ్డి ఉదయ్‌కుమార్ - మంజుల కుమారుడు హర్షిత్ జన్మదిన వేడుకలు జరిగాయి. చిన్నారులు, వృద్ధుల సమక్షంలో హర్షిత్ తన పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం చిన్నారులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో విమల్‌కుమారి, ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



## నేడు సత్తెనపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**సత్తెనపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త :** పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ పి.రవికిరణ్ శనివారం తెలియజేశారు. 11 కె.వి.లైన్‌లో ట్రీ కటింగ్ కారణంగా గుంటూరు రోడ్డు, ఆటోనగర్, ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. వివరాలకు : 9494116238ను సంప్రదించాలన్నారు.

## కోట నెమలిపురిలో 'పొలంబడి'

**రాజుపాలెం, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని కోటనెమలిపురి గ్రామంలో శనివారం వరి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్ర సందర్శనకు విచ్చేసినటువంటి జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి మాట్లాడుతూ పొలంబడిలో అనుసరించినటువంటి సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. అలాగే తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులను ఎలా సాధించాలో తెలియజేశారు. క్రిమి సంహారక మందులు, రసాయనిక ఎరువులను నియంత్రించాలన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి సీజన్‌లో ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంభించినట్లయితే భూసారాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. రబీ సీజన్‌లో మొక్కజొన్న వేసే రైతులకు కావాల్సినటువంటి అన్ని రకముల ప్రైవేట్ హైబ్రిడ్ విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు, మండల వ్యవసాయ అధికారి పి.వెంకటనరసయ్య, విఏఏ జి.జయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



## '104 సేవల ద్వారా ప్రజలకు వైద్యం మరింత చేరువ'

**పెదకూరపాడు, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఉర్దూ స్కూల్ సమీపంలో 104 సేవలు ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ మహ్మద్ ఆలీ మాట్లాడుతూ 104 సేవల ద్వారా ప్రజలకు మరింత వైద్యం చేరువవుతుందని, వైద్యులు పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే అవసరమైన మందులు ఇవ్వడం, గర్భిణీ, బాలింతలను పరీక్షించడం, చిన్నారులకు వైద్యసేవలు అందించడం ఆనందదాయకమన్నారు. ప్రతి నెల ఇదే విధంగా కొన్ని ముఖ్యమైన ప్రదేశాల్లో వైద్యసేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నేత్ర, దంత వైద్యపరీక్షలు

**అచ్చంపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :** అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులకు నేత్ర, దంత పరీక్షలను నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అచ్చంపేట గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ కె.వి.స్వర్ణకుమారి, విద్యా కమిటీ ఛైర్మన్ ఎస్.రత్నబాబు పర్యవేక్షణలో విద్యార్థులకు ఆర్‌బిఎస్‌కె సంస్థ ప్రతినిధుల బృందం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇంటర్మీడియట్, గురుకులంలోని 500 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దంత వైద్యులు ఎం.హైందవి, సిబ్బంది అనిత, నేత్ర వైద్యులు ఎస్.సత్యనారాయణ, సిబ్బంది జి.గ్రేస్ విద్యార్థులకు పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం కొందరు విద్యార్థులకు కళ్ళజోళ్ళు, మందులను సంస్థ ప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంబాల వీరబాబు, హెల్త్ సూపర్‌వైజర్ కె.శివశంకర్, ఏఎన్ఎంలు ఎస్.వెంకటరమణ, బి.తిరుపతమ్మ, ఆశా వర ్కర్లు విజయకుమారి, బి.అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## 'ప్రకృతి వ్యవసాయంతో నేల మరింత సారవంతం '

**రాజుపాలెం, నవంబర్ 5 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేసిందని, రైతులందరూ గమనించి తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంట దిగుబడులు సాధించాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం రెడ్డిగూడెం గ్రామంలోని మంత్రి అంబటి పొలంలో వరల్డ్ రిసోర్స్ ఇనిస్టిట్యూట్ టీం కన్సల్టెంట్ సంచిత సీనియర్ రిసెర్చ్ అనలిస్ట్ ఉర్జాగడలు సందర్శించి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయశాఖ మేనేజర్ అమలకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అభిరుచితో చేయాలన్నారు. వరల్డ్ రిసోర్స్ ఇనిస్టిట్యూట్ బృందం మాట్లాడుతూ మంత్రి అంబటి రైతులందరికీ ఆదర్శవంతంగా ప్రకృతి వ్యవసాయం చేయడం అభినందనీయమన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడంతో నేలలో సూక్ష్మజీవులు పెరిగి, నేల గుల్లబారి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలకు తగిన మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తే రైతులకు గిట్టుబ1ాటు అవుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం పట్ల రైతుల్లో అవగాహన కల్పించాలని కోరారు. గత మూడు సంవత్సరాల నుంచి నేరేడు, నిమ్మ, బత్తాయి, మామిడి మొదలైన వివిధ రకాల పంట ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్నారన్నారు. మొక్కల మధ్య స్థలంలో పప్పు జాతి పంతాలు వేయడం వల్ల నేల ఆరోగ్యంతో పాటు పంటల దిగుబడి తీసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి, రైతు సాధికార సంస్థ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ అదితి ఎన్ రావు, ఏడిఏవి హనుమంతరావు, రాజుపాలెం ఏఓ వెంకటనరసయ్య, సర్పంచ్ పులిబండ్ల అశోక్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## 2023-24 సంవత్సర ప్రణాళిక ద్వారా రూ.30 లక్షలు విలువైన పనుల గుర్తింపు

**పెదకూరపాడు, నవంబర్ 5 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం గ్రామ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సర్పంచ్ కుక్క వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా రూ.30 లక్షల పనుల గుర్తింపు కార్యక్రమం జరిగిందన్నారు. ఫీల్డ్ ఫీడర్ ఛానల్ ద్వారా 60 రకాల పంటకాలకు కూడా తీర్థ పనులు గుర్తించినట్లు తెలిపారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కరువు కాలంలో పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఎంఎంఎస్ యాప్ గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మందా ప్రాంచెస్, విఆర్ఓ జాన్‌సైదా, టిఏ భాష, ఎఫ్ఏ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

**అచ్చంపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు వైద్యాధికారి డాక్టర్ శ్యామల ఆధ్వర్యంలో ఏర్పాటు చేఇన వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కంభాల వీరబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాతావరణం మార్పుల వల్ల ప్రజలు రోగాలభారిన పడే అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. శిబిరానికి గ్రామస్తులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకొని మందులను తీసుకున్నారు. అనంతరం స్థానిక గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య సూచనలు, సలహాలు తెలియజేశారు. అలాగే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.



## ప్రమాదభరితంగా మారిన విద్యుత్ స్తంభాలు

**వట్టిచెరుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :**
ప్రజలకు,వాహనదారులకు ప్రమాదకరంగా మారిన సిమెంట్ విద్యుత్ స్తంభాల గురించి విద్యుత్ అధికారులు పట్టించుకోవటం లేదని వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండల కేంద్రం నుండి లేమల్లేపాడు వేళ్ళె రహదారి వెంట సిమెంట్ విద్యుత్ పోల్స్ కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా లేక నిరూపయోగంగా ఉన్నాయి.అధిక వర్ా్ల వల్లగానీ,పొలం గట్ల మీద ఉండడం వల్ల గానీ విద్యుత్ స్థంభాల మొదలులో మన్ను చెత్తబడి సరైన సపోర్ట్ లేక పోలాల్లోకి కొన్ని,రహదారి మీదకు కొన్ని స్థంబాలు వంగిపోయాయి.వట్టిచెరుకూరు,లేమల్లేపాడు రహదారి వెంట వంగిపోయిన విద్యుత్ స్థంభాలు కొన్ని మరీ ప్రమాదకరస్థితిలో ఉన్నాయి.ఏ గాలికో,ఏ వర్షానికో ఈ స్థంభాలు రోడ్లమీద పడితే వాహనదారులు ప్రమాదాల బారిన పడాల్సి వస్తుందని బెంబేలెత్తుతున్నారు.పగటి వేళల్లో విద్యుత్ స్థంభాలు చూసుకుంటూ వెళ్ళినా రాత్రులు ఎదురుగా వచ్చే వాహనాలను,వాటి లైటింగ్ చూడాలా? పడిపోవడానికి సిద్ధంగా ఉన్న సిమెంట్ పోల్స్ చూడాలా? అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.రహదారి వెంట ఉన్న చెట్ల గుబురులలో విద్యుత్ స్థంభాలు కనబడకుండా ఉన్నాయని పొంచియున్న ప్రమాదం గురించి తెలిసినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం బాధ్యతా రాహిత్యమేనని వాహనదారులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.



## 'దళిత మహిళలపై దాడిఘటనలో నిందితులను అరెస్టు చేయాలి'

**గుంటూరు విద్య, నవంబర్ 5, ప్రభాతవార్త :** గుంటూరు గోరంట్లలోని హోసన్నా మందిరం ఎదురు కనకదుర్గ దేవాలయాన్ని అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడాన్ని నిరసిస్తూ దేవాలయం ఎదుట హిందువులు,హిందూ సంఘాల నేతలు,బాధితులు ఆందోళన చేశారు.దేవాలయంలో పూజలు చేసే దళిత మహిళపై గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు దాడి చేశారని వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని పలు సంఘాల నాయకుల డిమాండ్ చేశారు.గత కొన్ని ఏళ్ళుగా దేవాలయం ఇక్కడే కొనసాగుతుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.గత కొంతకాలంగా దేవాలయంలో పూజలు చేస్తున్న దళిత మహిళపై దాడిచేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో పోలీసులు చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో హిందూవులు ఐక్యమై పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.కార్యక్రమంలో హిందూ ఐక్య పోరాట వేదిక కన్వీనర్ బెహరా అనిల్,శివశక్తి లక్ష్మీ రాజనుయా దాసి,తునిగుట్ల రాజేష్,మల్లికార్జున శర్మ,ఫణింద్ర,శైలజ పలువురు పాల్గొన్నారు.



## మంచినీటి చెరువు అభివృద్ధి పనులు

**వట్టిచెరుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండల పరిధిలో లేమల్లేపాడు గ్రామంవలో ఎండోమెంట్ ఆద్వర్యంలో గల చెరువు కట్టల అభివృద్ధి పనులు నిర్వహించారు.సుమారు 60ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎండోమెంట్ చెరువు చుట్టూ గల కట్టల వెంట ఈ మధ్య కురిసిన వరా ్షలకు మొక్కలు బాగా పెరిగి అల్లుకుపోయాయి.శనివారం మధ్యాహ్నం గ్రామ ఎండోమెంట్ కమిటీ చైర్మన్ నేలకుదిటి రవిబాబు ఆధ్వర్యంలో ట్రాక్టర్,కూలీల సహాయంతో చెరువు కట్టల వెంట కలుపుమందు పిచికారి చేశారు.

## జిఎంసీ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

**గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 5, ప్రభాతవార్త :**
గుంటూరు నగరపాలక సంస్థ సర్కిల్ ఆఫీస్‌లోని రెవెన్యూ,మలేరియా,ఇంజినీరింగ విభాగాలను,క్యాష్‌కౌంటర్‌ను శనివారం అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఆస్తి పన్నుల విధానం,వసూళ్ళ వివరాలను రెవెన్యూ అధికారి ఎస్.ఎన్.ప్రసాద్ అసిస్టెంట్ కలెక్టర్‌కు వివరించారు.సర్కిల్ ఆఫీస్ పరిధిలోని వార్డు సచివాలయాల సంఖ్య,పనితీరు అడిగారు.ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,మలేరియా విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ఆయా విభాగ సిబ్బంది వివరించారు.అనంతరం నగర కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు కృష్ణనగర్‌లో నగరపాలక సంస్థ నుండి అనుమతి తీసుకున్న ప్లాన్‌కి భిన్నంగా నిర్మాణం చేసిన భవనానికి ఇచ్చిన నోటీసులను,సదరు భవనాన్ని పరిశీలించి,కొలతలు తనిఖీ చేసి ఎంతమేర నిబంధనలు మీరినది తదితర అంశాలను పరిశీలించారు.



## వార్డెన్ సంధ్యాకోల్‌కు ఘనసత్కారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 5, ప్రభాతవార్త :** ఉమెన్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా ఆచార్య సంధా కోల్ విలువైన సేవలు అందించారని విసీ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ కొనియాడారు.7సంవత్సరాలు చీఫ్ వార్డెన్‌గా విధులు నిర వ్రహించిన సంధ్యాకోల్‌ను శనివారం సన్మానించారు.ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఉమెన్స్ హాస్టల్‌లో విద్యార్థినులకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేశారని అక్కడ వ్యాయామశాల,వెజిటబుల్ గార్డెన్ ,సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు.ఆమె సేవలను పరిగణనలోనికి తీసుకొని పదోన్నతి ఇచ్చినట్లు చెప్పారు.కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ బండి కరుణ,ఇతర హాస్టల్ చీఫ్ వార్డెన్లు,కోఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.



## 'సామాజిక మాధ్యమాల నియంత్రణ అత్యావశ్యకం'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 5, ప్రభాతవార్త :**
ప్రారంభలో స్వేచ్ఛాయుత భావప్రకటనా సాధనాలుగా ప్రజల నడుమ స్నేహ సంబంధాల సేతువులుగా గుర్తింపు పొందిన సామాజికమాధ్యమాలు నేడు రాజకీయ ప్రేరేపిత పుక్కిటి పురాణాలు,కుల మతాలతో పాటు రాజ్యాంగవ్యవస్థలపైనా నేరపూరిత విద్వేష వ్యాఖ్యానాలకు ప్రధాన వేదికలుగా మారటం ఆందోళన కలిగించే విషయమని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.వాట్సాప్,ఫేస్‌బుక్,యూట్యూబ్ వంటివి రాజ్యాంగ బద్ధమైన పౌరహక్కులకు గొడుగుపట్టేలా నడుచుకుని తీరాల్సిందేనని అవగాహన సంస్థ స్పష్టంచేస్తుంది.

## ఘనంగా తెదేపా యువనేత భార్గవ్ జన్మదిన వేడుక

**చిలకలూరిపేట, నవంబర్5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ యువనాయకుడు తాళ్లూరి భార్గవ్ పుట్టినరోజును మాజీమంత్రి ప్రత్తిపాటి నివాసంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి కేక్ కట్‌చేసి భార్గవ్‌కు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరేన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ తోపాటు వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొని బార్గవ్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు.



## తెదేపా నేత వీరయ్యకు 'ప్రత్తిపాటి' ఘననివాళి

**నాదెండ్ల, నవంబర్5, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కంభంపాటి వీరయ్య శనివారం మృతిచెందారు. కాగాఆయన భౌతికకాయాన్ని మాజీమంత్రి, టిడిపి రా ష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యుడు,గ్రామ మాజీ సర్పంచి జాన్‌ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకడు ముద్దన నాగేశ్వరారవు, రవి, సలిశం శ్రీనివాసరావు, హుసే ్సన్, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వార్డుల్లో చైర్మన్ పర్యటన: ప్రజా సమస్యలపై ఆరా

**చిలకలూరిపేట, నవంబర్5, ప్రభాతవార్త:** పట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధికారులతో కలసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కొన్ని వార్డులలో ప్రజలు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యలను పరిష్కరించమని సంబందిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగాప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథాకాలను ప్రజలకు అందేవిధంగా చూడాలని ఆదేశించారు.



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి

**చిలకలూరిపేటటౌన్, నవంబర్5, ప్రభాతవార్త:** పట్టణంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ స్టాండింగ్ కమిటి సభ్యులు, న్యాయవాది నన్నెబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ బిసి సంఘాల నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, మాదాసు పృధ్వీసాయి, రాచపూడివెంకట్, తుర్లపాటి వెంకటనగేష్, మేదూరి శివరామయ్య, దండమూడి పిచ్చయ్యాచారి, బొప్పూడి ఉదయభాస్కర్, సిద్దు రాధాకృష్ణమూర్తి, సిద్దు లక్ష్మణాచారి, సిద్దు రమేష్‌బాబు, పూసపాటి శివరాం, భవానిప్రసాద్, నియోజకవర్గ పరిధిలోని విశ్వబ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.



## కోతులదాడిలో ఒకరు మృతి

**చిలకలూరిపేట, నవంబర్5, ప్రభాతవార్త:**
పురపాలక సంఘ పరిధిలోని మానుకొండవారిపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం 3గంటల సమయంలో ఇంటివద్దటీ త్రాగుతుండగా షేక్ నాగూర్‌బి అనే మహిళను కోతులు గుంపు వచ్చి ఆమెపై దాడిచేసి తీవ్రంగా కరిచాయి. ఈ సంఘటనలో ఆమె కుడిచేతికి తీవ్ర గాయాలయ్యాయి.అనంతరం ఆమె పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సచేయించుకొని ఇంటికి తిరిగివచి ్చంది. కాగా శనివారం ఉదయం ఆమె మృతిచెందింది. గత సంవత్సరంనుంచి గ్రామంలో తిరుగుతున్న కోతులను పట్టుకోమని మున్సిపల్ అధికారులకు అనేకసార్లు పిర్యాదు చేశామని, అయినా వారు పట్టించుకోలేదని, వారి నిర్లక్ష్యం కారణంగానే కోతులు కరచి తమ ఇంటి సభ్యురాలు మృతిచెందిందని ఆమె కుటుంబసభ్యులు, బంధువులు ఆరోపించారు.

## ఉరుసుకు సిద్ధమైన హజరత్ సయ్యద్ బాబావలి దర్గా

**యడ్లపాడు, నవంబర్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోట గ్రామంలో కొండవీడు కొండలకు వెళ్ళే మెట్ల మార్గంలో ఉన్న హజరత్ సయ్యద్ బాబావలి దర్గా 554వ ఉరుసు మహోత్సవం సంబంధించి అన్ని పనులు పూర్తియ్యాయని నిర్వాహకులు తెలుపుతున్నారు. నేటి ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హజరయ్యి బాబావాకిరి దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఉరుసు మహోత్సవం రోజునే గార్మీపండుగ రావటంతో సభ్యులు గార్మీ జెండాలను గ్రామంలో ఊరేగింపు కార ్యక్రమం కూడాఉంటుందని అనంతర ం దీపారాధన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. సోమవారం రాత్రి బాబావారికి గ ంధం ఊరేగింపు ఉంటుందని, రాత్రీ అంతా జాగారాలు నిర్వహించి తెల్లవారుజాముకు బాబావారి దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలను కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ అలాం, మద్దినగర్ బాజీ, బాజీషహీద్, షేక్ దావూద్, బాషా తదితరులు పర్యవేక్షించారు.



## 'యువతలో కొరవడుతున్న సామాజిక స్పృహ'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 5, ప్రభాతవార్త :** విద్యావ్యవస్థలో సామాజిక అంశాలు,చరిత్ర,విలువలు తదితర అంశాలపై దృష్టిసారించక పోవడంతో విద్యార్థులు మరయంత్రాలుగా తయారై సామాజిక స్పృహకు దూరమవుతున్నారని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న మేధావులు,విద్యావంతులు ఆందోళన వెలిబుచ్చారు.చర్చను మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి ప్రారంభిస్తూ ఒకప్పుడు చదువు,సంస్కారం,సభ్యతలతో అందరికీ ఆదర్శంగా ఉండే విధ్యార్థులు నేడు కన్పించడం లేదని సోషల్ సైన్సెస్,చరిత్రలను నిర్లక్ష్యం చేయడమే ఇందుకు కారణమన్నారు.విశ్లేషకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గత వారసత్వ ప్రభావంతో కొనసాగుతున్న ప్రజా ఉద్యమాలు,నిరసన ప్రదర్శనలు,ప్రతిఘటన దోరణులతో యువత లేకపోవడం పెద్ద లోటేనన్నారు.విద్యాబోధనలో మారు ్ప రాకపోతే విద్యార్థుల్లో మారు ్పరాదని ఆ దిశగా అందరూ కృషిచేయాలని అన్నారు.చర్చలో సుబ్బారెడ్డి,వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.


**R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING**
(Autonomous) Chandramoulipuram, Chowdavaram, Guntur Dt-522019, Approved by AICTE
Permitted by Govt. of A.P. Affiliated to ANU
Estd: 1985
Website: rvrjcce.ac.in; Ph:0863-2288201 Mobile: 9440712306 / 9849519932 / 9491073317 & 18

**APECET-2022- SPOT ADMISSIONS (B.Tech. Lateral Entry)**

**APECET-2022**, qualified candidates who have not taken admission in any other college so far, are hereby informed to attend **Spot Admissions at 10.30 a.m., on 08-11-2022, Tuesday** at the college premises for admission into II-Year B.Tech., (Lateral Entry) vacant seats, with all original certificates, 5 passport size photos along with Tuition Fee – Rs.69,400/-.

| Number of vacancies to be filled up in Spot Admissions on 08-11-2022 | CSE (IoT) | ECE | Chemical | Civil | EEE | Mech. |
|---|---|---|---|---|---|---|
| Vacancy due to not reporting of the APECET-2022 allotted candidates | - | 1 | 3 | 2 | - | - |
| Category-B vacancies of I-year B.Tech.- 2021-2022 | 6 | - | 16 | 34 | 30 | 35 |

If APECET-2022 qualified candidates are not available, seats will be filled with other eligible Diploma / B.Sc., candidates as per Govt. rules.
Dt: 05-11-2022 Sd/- PRINCIPAL

# అధికారంలోకి వస్తే లక్ష ఉద్యోగాలు

● 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ● రైతులకు గిట్టుబాటుధరల కల్పన ● హిమాచల్‌లో మేనిఫెస్టో విడుదలచేసిన కాంగ్రెస్



సిమ్లా,నవంబరు 5: హిమాచల్‌ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛన్ విధానం అమలుచేస్తామని, లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. శనివారంఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోను విడుదలచేసింది. ఈనెల 12వ తేదీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హిమాచల్ కాంగ్రెస్ తన ఎన్నికల హామీలు కుమ్మరిస్తోంది. ఉచితాలపై తామేమీ తక్కువతినలేదన్నట్లు పార్టీ 300 యూనిట్లవరకూ నెలవారీ ఉచిత విద్యుత్ అందిస్తామని, 18 నుంచి 60 ఏళ్లవారికి నెలవారీ 1500 భత్యం కల్పిస్తామని ప్రకటించింది. అలాగే అధికారంలోకి వచ్చినవెంటనే పాత పింఛన్ విధానం అమలుకు తెస్తామని వ్యవసాయం, ఉద్యా నవన కమిషన్ ఏర్పాటు చేస్తామని, ఇందు కోసం రైతులు, ఉద్యానవన ప్రతినిధులతో సంప్ర దింపులు జరుపుతామన్నారు. యాపిల్‌తోపాటు ఇతర పండ్లకు కూడా గిట్టుబాటుధరలు కనీస కొనుగోలుధరలు కల్పిస్తామని వెల్లడించారు. అలాగే అధికారంలోకి వచ్చినప్పటినుంచి లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి గ్రామంలోను మొబైల్ క్లినిక్‌లు ఏర్పాటుచేస్తామని వెల్లడించింది. స్టార్టప్ యూనిట్ల యువత ఏర్పాటుకు ప్రోత్సహిస్తామని, పదికోట్లు ఇందుకోసం అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోను నిధులు ఏర్పాటు చేస్తామన్నారు. వడ్డీరహిత రుణాలను యువతకు అందుబాటులోకి తెస్తామని వెల్లడించింది. హిమా చల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజీవ్‌శుక్లా, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్ పార్టీ ప్రచారకమిటీ ఛైర్మన్ సుఖ్‌విందర్‌సింగ్ సుఖు కాంగ్రెస్‌రాష్ట్ర అధ్యక్షుడు ప్రతిభాసింగ్‌లు సంయుక్తంగా సిమ్లాలో ఈమేనిఫెస్టోను విడుదల చేసారు. గ్రామీణ పర్యాటకరంగం వృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొం దిస్తామని స్మార్ట్ విలేజ్‌ప్రాజెక్టును ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అన్ని హామీల అమలుకు కార్యా చరణ ప్రకటిస్తామన్నారు. పార్టీకి ఎప్పుడూ ప్రజలు కల్పించిన హామీలను అమలుచేసే సాంప్రదాయం ఉందన్నారు. బిజెపి తరహాలో తమ పార్టీ కొన సాగదని, ఆపార్టీ ముందు హామీలిచ్చి తర్వాత విస్మరిస్తుందన్నారు. కేబినెట్‌మొదటి సమావేశం లోనే లక్ష కొలువుల భర్తీకి ఆమోదం తెలుపు తామన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల స్థానిలకే భర్తీచేస్తామని, యువతకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని, 75 ఏళ్లకుపైబడినవారికి ప్రత్యేక సామాజికభద్రత పథకం అమలుచేస్తామని తెలిపారు. అధికారంలోని బిజెపిపై విరుచుకుపడిన శుక్లా హిమాచల్‌ప్రదేశ్‌లోని బిజెపిని ప్రభుత్వం అన్నిరంగాల్లోను విఫలం అయిందని, అవినీతి అరికట్టడంలోను, ధరల పెరుగుదల, నిరుద్యోగం పెరుగుదలను అరికట్టలేకపోయిందన్నారు. సమిష్టి నాయకత్వంతో హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.

## భారత్ తొలి ఓటరు నేగీ



సిమ్లా, నవంబరు 5: స్వతంత్ర భారత్ తొలి ఓటరు, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన 106 యేళ్ల శ్యామ్ శరణ్ నేగీ శనివారం కన్ను మూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతిచెందినట్లు నేగీ కుటుంబసభ్యులు వెల్లడించారు. మూడు రోజుల క్రితమే ఆయన రాబోయే శాసనసభ ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. హిమాచల్‌లోని కిన్నౌర్‌కు చెందిన నేగీ, 1917 జులై 1న జన్మించారు. స్కూల్ టీచర్‌గా పని చేసిన ఆయన, స్వాతంత్ర్యం తర్వాత దేశంలో 1951లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. నిజానికి తొలి సార్వత్రిక ఎన్నికల్లో చాలా దశలు 1952 ఫిబ్రవరిలో జరిగినప్పటికీ, హిమాచల్ ప్రదేశ్‌లో మాత్రం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్కడ 5 నెలలు ముందుగానే జరిగాయి. ఆ రోజుల్లో అక్టోబరు 25న జరిగిన ఎన్నికల్లో ఓటువేసిన తొలి వ్యక్తి ఆయనే కావడం విశేషం. అప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటూ వస్తున్నారు. వందేళ్లు దాటినా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఎన్నికల్లో ఆయన ఓటు వేయడం ఇది 34వ సారి. నేగీ అనారోగ్యం దృష్ట్యా అధికారులే ఆయన ఇంటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించారు. నేగీ మృతిపట్ల హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్ విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సంతాపం ప్రకటించారు. నేగీ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేసింది.

## జెజె ఆసుపత్రిలో 130యేళ్లనాటి సొరంగం



ముంబయి: దేశంలో పురాతన విగ్రహాలు, ప్రాచీన సొరంగాలు బయటపడుతుండటం సహజమే. అదే దారిలో మహారాష్ట్ర రాజధాని ముంబయిలో బ్రిటిష్ కాలనాటి సొరంగం ఒకటి బయట పడింది. జెజె ఆసుపత్రి ప్రాంగణంలోగుర్తించారు. ఆసుపత్రిలో కొన్ని చోట్ల నీరు లీక్ అవుతుండ టంతో ఆ నీటి లీకేజిని అరికట్టేందుకు తవ్వకాలు జరుపుతుండగా ఈ రహస్య సొరంగం బయట పడింది. ముంబయిలోని గ్రాంట్ మెడికల్ కాలేజి, సర్‌జెజె గ్రూపు ఆసుపత్రుల్ని జెజె ఆసుపత్రులు అని పిలుస్తారు. మొదట్లో మహిళలు, పిల్లలకు వైద్యసదుపాయం అందించే వారు. ఆభవనాన్ని తర్వాత కళాశాలగా మార్చారు. 132 ఏళ్లనాటిసొరంగం ఇపుడు బయటపడింది. 200 మీటర్ల పొడవైన ఈ సొరంగం పునాదిరాయిలో 1890 సంవత్సరం అని రాసి ఉంది. గతంలో జమ్ముకాశ్మీర్‌లోకూడా ఇలాంటి సొరంగం బయ టపెట్టారు. సరిహద్దు వెంబడి 150 మీటర్ల పొడ వున్న రహస్య సొరంగ మార్గాన్ని జవాన్లు కనిపె ట్టారు. భారత్‌లోకి చొర బడేందుకు ఉగ్రవాదులు ఆసొరంగం వినియోగించి ఉంటారని అప్పట్లో ఆర్మీ జవాన్లు భావించారు. అయితే లోపల భారీ సొరంగం ఉందని, ఎందుకోసం ఈ సొరంగం నిర్మించింది తెలియ రాలేదు. వివరాలపై పురా వస్తు అధికారులు అధ్య యనం చేస్తున్నారు. రాజుల కాలం నాటిదా లేక బ్రిటిష్ కాలంలోనే ఈ సొరంగం నిర్మించారా అన్నది ప్రస్తుతం నిర్ధారణ కావాల్సి ఉంది.

## తనపైకి చెప్పు విసిరారని రోడ్డు అనుమతివ్వని బీహార్ సిఎం

### జన్‌సంవాద్‌లో ప్రశాంత్‌కిశోర్



పాట్నా, నవంబరు 5: బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌పై రాజకీయవ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ తనదైన బాణీలో విమర్శలు సంధిస్తున్నారు. తాజాగా మరోసారి సంచలన విమర్శలుచేసారు. 15 ఏళ్లక్రితం తన ర్యాలీపై ఒక వ్యక్తి షూ విసిరినందుకు ఒప్రాంతంలో రోడ్డునిర్మాణానికి అనుమతివ్వలేదని ఆరోపించారు. పశ్చిమ చంపారన్ జిల్లాయోగాపట్టి బ్లాక్‌లో జన్‌సంవాద్ కార్యక్రమంలో ప్రశాంత్ ప్రజలతో ముచ్చటిం చారు. కేవలం ర్యాలీలో ఒక వ్యక్తి తన స్టేజిపైకి షూ విసిరిన కారణంగా ఆప్రాంత ప్రజలపై నితీష్ కక్ష కట్టారని ఆరోపించారు. ఆకారణంతోనే పశ్చిమ చంపారన్ జిల్లాలోని నౌతన్‌పూర్‌నుంచి జిల్లాకేం ద్రం బేటియాను కనెక్ట్ చేసిన 32 కిలోమీటర్ల రహదారిని ఇప్పటికీ నిర్మించలేదన్నారు. అక్కడి రహదారి దుస్థితి గురించి ఆరాతీస్తే స్థానికులే స్వ యంగా ఈ సమాచారం అందించారన్నారు. సరైన దారిలేక ప్రజలు నానా ఇబ్బందులుపడు తున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. ఆమార్గంలో తాను ప్రయాణిస్తున్నంతసేపూ దగ్గుతూనే ఉన్నా నన్నారు. ఇక రోజు ప్రయాణించే స్థానికులపరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్ధంచేసుకోవా లన్నారు. కేవలం చెప్పు విసిరారనే కారణంతో మొత్తం గ్రామాలప్రజలను ఇబ్బంది పెట్టడం దారు ణమని ప్రశాంత్ పేర్కొన్నారు. స్థానికులు మేల్కొంటే పరిస్థితుల్లో మార్పులు తప్పవని సూచించారు. రాబోయే తరాలకోసమైనా ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. అలాగే తాను ఇంకా ఏ రాజకీయ పార్టీ పెట్టలేదని, ఒట్టకోసం పాదయాత్రచేయడంలేదని ప్రశాంత్ అన్నారు. చమురోళ్లపై పికె ఆరోపణలపై జెడియునేతలు విరుచుకుపడుతున్నారు. తమ సిఎంపై నిరాధా రమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు.


## కొడుకుని ఎత్తుకుని కలెక్టర్ స్పీచ్

### కేరళలో వైరల్ అయిన వీడియోలు



తిరువనంతపురం, నవంబరు 5: కేరళలోని ఓ కలెక్టర్ తన బిడ్డను ఎత్తుకుని స్పీచ్ ఇవ్వడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆమె తీరుకు కొందరు విమర్శిస్తే మరికొందరు ప్రశంసిస్తున్నారు. కలెక్టర్ దివ్య అయ్యర్ తన మూడున్నరేళ్ల కొడుకు మల్హర్‌ని కేరళలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి తీసుకెళ్లారు. ఆ కార్యక్రమంలో దివ్య తన బిడ్డను ఎత్తుకుని ప్రసంగించారు. ఆ వీడియోని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఈవెంట్ నిర్వాహకుల్లో ఒకరయిన చిట్టయం గోపకుమార్ తన ఫేస్‌బుక్‌పేజిలో షేర్‌చేసారు. దీనితో ఆ వీడియో వివాదానికి దారితీసింది. అందులో అడూర్ ఇంటర్నేషనల్ ఫిలింఫెస్టివల్ ముగింపు వేడుకలో ప్రసంగానికి ముందు వకారం తిట్ట జిల్లా కలెక్టర్ దివ్య అయ్యర్ తన కుమారుడు మల్హర్‌తో కలిసి వేదికపై కూర్చోవడం ఆ అబ్బా యితో ముచ్చటిస్తున్న దృశ్యాలున్నాయి. అంతేకాకుండా వేదికపై ప్రసంగించాల్సిన సమయంలో లేచి నిలబడినపుడు తన కొడుకుతో ఆప్యాయంగా మాట్లాడటం కూడా చూడవచ్చు. అయితే ఆమె అలా స్పీచ్ ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉన్నతాధికారి స్థానంలో ఉన్న దివ్య తన కొడుకుతో ప్రైవేటు కార్యక్రమానికి వెళ్లడం సరికాదని అన్నారు. మరికొందరు ఇది ఓవర్ యాక్షన్ చేసిందని కూడా అన్నారు. కొందరు మాత్రం కలెక్టర్‌కు మద్దతిచ్చారు. వాలామంది మహిళలు ఇది మీ సమస్య మాత్రమే కాదు అంటూ వ్యాఖ్యలు చేసారు. కలెక్టర్ దివ్యకు పెద్ద వృత్తులు కూడా అండగా నిలిచారు. విమర్శలపై ధీటుగా ఆమె సమాధానం ఇచ్చారు. ఈ విమర్శలపై దివ్య కూడా కౌంటర్ ఇచ్చారు. తాను 24 గంటలపాటు అమ్మను, అలాగే నిరంతరం జిల్లాకలెక్టర్‌ని అని మహిళలు జీవితంలో నిరంతరం అన్ని పాత్రలు పోషిస్తారు. ఇక్కడ మేం షిఫ్టులు చేయడం అని చెప్పారు. తాను తన వ్యక్తిగతకుటుంబ జీవి తాన్ని బ్యాలెన్స్ చేసుకుంటానని చెప్పుకొచ్చారు. తన కొడుకు మంచి సమయాన్ని కేటాయించ డానికి విభిన్న అనుభవాలను అందించడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

## లగేజి కంపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం



### బోగీలువేరుచేసి రైలును పంపిన అధికారులు

ముంబయి, నవంబరు 5: శాలిమార్ ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్ రైల్లో అగ్నిప్రమాదం జరిగింది. రైలు ఇంజన్ వెనుక ఉండే లగేజ్ కంపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. లోకోపైలట్ వెంటనే గమనించి రైలును నిలిపివేసాడు. ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిపాడు. దాంతో వారు సెంట్రల్ రైల్వే అధికారులకు తెలిపారు. ఇంజన్‌ను, రైల్‌లోని ప్రయాణీకులున్న బోగీలను మంటలు చెలరేగిన లగేజ్ కంపార్ట్‌మెంట్‌నుంచి వేరుచేసారు. తర్వాత ప్రయాణీకుల బోగీలతో రైలును అక్కడి నుంచి పంపించి వేసారు. మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలో శనివారం ఉదయం 8.43 గంటలకు ఈ ప్రమాదంజరిగింది. లగేజ్ కంపార్ట్‌మెంట్‌లో చెలరేగిన మంటలవల్లప్రయాణీకుల బోగీలకు ఎలాంటిహాని వాటిల్లలేదని అధికారులు చెప్పారు. ఈప్రమాదం ఎలా జరిగిందన్న వివరాలు తెలియాల్సి ఉంది. దర్యాప్తుచేస్తున్నట్లు ముంబయి సెంట్రల్‌రైల్వే సిపిఆర్‌ఒ పేర్కొన్నారు. ప్రమాదానికి సంబంధించిన ఫోటో వీడియోలను తీసిరెండు అధికారులు ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఇక ఘటనకు సంబంధించిన సమగ్ర విచారణజరిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు ముంబయిలోని విలేపార్లే ఇంగ్లీష్ మీడియం స్కూలు బిల్డింగ్‌పై బుధవారం ఎల్జీజీ గ్యాస్ సిలిండర్‌పేలి పెనువిధ ఎత్తున మంటలు అలుముకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్కూలు ఆవరణలో పార్కుచేసిన రెండు కార్లు దెబ్బతిన్నట్టు స్థానిక కార్పొరేషన్ అధికారులు తెలిపారు. అలాగే ఈనెల ఒకటవ తేదీ అమావతిలోని పింపల్ విహార్‌లో రాష్ట్ర రవాణాశాఖ బస్సులో మంటలు చెలరేగాయి. అయితే అందులో ఉన్న 35 మంది ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారు.

## సుస్థిర ప్రభుత్వం కోరుతున్న హిమాచల్ ఓటర్లు

### సుందర్‌నగర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



సుందర్‌నగర్(హిమాచల్‌ప్రదేశ్), నవంబరు 5: హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు బిజెపితో ఉండాలని కోరుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం అన్నారు. ఇక్కడి జనం ఎప్పుడూ శీఘ్రమైన ప్రగతికి స్థిరమైన ప్రభుత్వం ఉండాలని కోరుకుంటారని, ఈ రాష్ట్రంలో అటువంటి స్థిరమైన ప్రభుత్వం అవసరమెంతైనా ఉందని ఆయన అన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు ఎంతో ప్రత్యేకమైనవని, ఈ నెల 12న ఇక్కడి ఓటర్లు కేవలం వచ్చే ఐదేళ్ల కోసం ఓటు వేయాలనుకోవడం లేదని మండి జిల్లాలోని సుందర్‌నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మోడీ అన్నారు. ఇక్కడి ప్రజలు ఈ నెల 12న తాము వేసే ఒక్కో ఓటు ద్వారా రాష్ట్రంలో వచ్చే 25 ఏళ్లలో జరగనున్న అభివృద్ధి గురించి కోరుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ స్వంత జిల్లా అయిన మండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో సిఎం కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఇదిలా ఉండగా ప్రధాని మోడీ ప్రసంగిస్తూ.. కొద్ది వారాల క్రితమే భారత్ తన 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నదని అన్నారు. మరో పాతిక సంవత్సరాల్లో భారత్ తన వందవ స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకుంటుందని, అదే రెండున్నర దశాబ్దాల కాలంలోనే హిమాచల్‌ప్రదేశ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తవుతాయని ప్రధాని అన్నారు. ఈ దృష్ట్యా రాగల 25 యేళ్ల కాలం అటు దేశానికి, ఇటు పర్వత సానువులతో నిండిన హిమాచల్ ప్రదేశ్‌కు ఎంతో కీలకమైనదని ఎన్నికల ర్యాలీలో గుర్తు చేశారు. రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం తోపాటు అభివృద్ధి త్వరితగతిన సాధించాల్సిన అవసరమెంతైనా ఉందని, ఈ విషయాన్ని హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ముఖ్యంగా యువత బాగా అర్థం చేసుకున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశం సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన సేవాభావానికి, సమభావానికి కట్టుబడి ఉండే పార్టీ బిజెపియేనని అది స్థిరమైన ప్రభుత్వాన్ని అందిస్తుందని ఇక్కడి ప్రజలకు తెలుసునని ప్రధాని మోడీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికే మళ్లీ పట్టం కట్టాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**హిమాచల్‌ప్రదేశ్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదు** హిమాచల్‌ప్రదేశ్ చాలా చిన్న రాష్ట్రమని కాంగ్రెస్ ఎప్పుడూ నిర్లక్ష్యం చేస్తు న్నదని, లోకసభలో ఈ రాష్ట్రం నుంచి ముగ్గురు, నలుగురు ఎంపీల కన్నా ఎక్కువ ప్రాతినిధ్యం వహించలేదని బాగా చిన్నచూపు చూసేదని ప్రధానమంత్రి మోడీ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. సుందర్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. కలిసిఉండే రాష్ట్రం ముందుకు సాగుతుందని అందుకోసమే ఇక్కడి ఓటర్లు మళ్లీ బిజెపిని అధికారంలోకి తీసుకురాబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి పుట్టినిల్లు అయిందని, ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పార్టీ అవినీతి చివరకు రక్షణ రంగానికి కూడా పాకిందని ప్రధాని దుయ్యబట్టారు.

## పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు రూ.3651కోట్ల నికరలాభం

న్యూఢిల్లీ, నవంబరు 5: ప్రభుత్వరంగంలోని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ గడచిన ఆరునెలల కాలానికిగాను 7451 కోట్ల నికర ఆదాయం సాధించింది.మొత్తం స్థూల రాబడులను పరిశీలిస్తే 22,518 కోట్ల రూపాయలుగా ఉంది. గత ఏడాది ఇదేకాలంతోపోలిస్తే వరుసగా 11శాతం, ఎనిమిదిశాతంచొప్పున వృద్ధిని సాధించింది. అలాగే రెండోత్రైమాసికానికిగాను పవర్‌గ్రిడ్ 3650 కోట్ల రాబడులుసాధించింది. కంపెనీ మొత్తం ఆదాయవనరులు 11,349 కోట్లుగా ఉంది. వార్షిక పద్ధతిన చూస్తే ఎనిమిదిశాతం వర్ధిని నమోదుచేసింది. పన్నులు చెల్లింపుల అనంతరం నికరలాభాలు, ఆదాయవ నరులను చూస్తే 3651 కోట్లు లాభం, 11,190 కోట్లు ఆదా యంగా కంపెనీ ప్రకటించింది. అలాగే ఆరునెలల కాలానికి గాను పన్నులు చెల్లింపుల అనంతరం మొత్తం రాబడి 7417 కోట్లుకాగా స్థూల రాబడి 22,207 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. కంపెనీ ఇప్పటివరకూ 3219 కోట్ల మూలధన వ్యయం నమోదు చేసింది. కంపెనీ మూలధనంగా ఆస్తుల విలువ 3133 కోట్లుగా ఉంది. కంపెనీ స్థూల ఆస్తులు నమోదుచేసినప్పటికి మొత్తం 2,67,256 కోట్లుగా ఉందని కంపెనీ ప్రకటించింది. పవర్‌గ్రిడ్ బోర్డు డైరెక్టర్లు తాత్కాలిక డివిడెండ్‌ప్రతి షేరుకు రూ.5 చొప్పున ప్రకటించారు. రెండోత్రైమాసికంలో పవర్‌గ్రిడ్ నీముచ్‌ట్రాన్స్‌మిషన్ కంపెనీని కొనుగోలుచేసింది. తూర్పు, ఉత్తరప్రాంతాల పవర్‌గ్రిడ్‌లకోసం వ్యవస్థను పటిష్ఠంచేసే బిడ్డరుగా నిలిచింది. ఇక సరిహద్దుల్లో ఇంధన బదిలీ సామర్ధ్యం పెంచేందుకుగాను పవర్‌గ్రిడ్ నేపాల్ విద్యుత్ ఏజెన్సీ, బుత్వాల్ గోరఖ్‌పూర్‌ట్రాన్స్‌బోర్డర్ పవర్‌ట్రాన్స్‌మిషన్ సంస్థలతో జాయింట్ వెంచర్‌గా పనిచేస్తోంది. భారత్‌వైపు 400 కెవి గోరఖ్‌పూర్‌లోను, నేపాల్‌వైపు ముత్వాల్ ట్రాన్స్‌మిషన్‌లైన్లను అభివృద్ధిచేస్తుంది. ఈ త్రైమాసికం చివరినాటికి పవర్‌గ్రిడ్ మొత్తం 1,72,982 కిలోమీటర్ల నిడివికలిగిన ట్రాన్స్‌మిషన్ లైన్లు, 267 సబ్‌స్టేషన్లు, 486,592 మెగావాట్ల విద్యుత్ పంపిణీ సామర్ధ్యంతో ఉందని కంపెనీ వెల్లడించింది. పర్యవేక్షణ, నిర్వహణ సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డిజిటలైజేషన్‌తో పవర్‌గ్రిడ్ సగటున 99.82శాతం వ్యవస్థను మరింత పటిష్ఠంచేసుకోగలిగిందని కంపెనీ వివరించింది.

## భారత్‌కు చమురు సరఫరా చేసేందుకు మేం రెడీ: ఇరాన్



న్యూఢిల్లీ, నవంబరు 5: భారత్‌కు మిడి చమురు సరఫరాను పునః ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ అంశంపై భారత అధికారులతో మాట్లాడినట్లు, అయితే ఇరుదేశాల జాతీయ ప్రయోజనాలు ఆధారంగా ఈ నిర్ణయం తీసుకోవాలని భారత్‌లోని ఇరాన్ రాయబారి ఇరాజ్ ఇలాహి అన్నారు. మరోవైపు అక్టోబరు 26న ఇరాన్‌లోని షిరాజ్‌లో షా-ఎ-చెరాగ్ నేల షియా ముస్లిం ప్రార్థనాస్థలంపై ఉగ్రవాదులు దాడి చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఇస్లామిక్ స్టేట్‌తో పోరాడేందుకు ఆసియా రీజియన్‌లోని దేశాలు ఉమ్మడిగా ప్రయత్నించాలని ఇలాహి పిలుపునిచ్చారు. షా-ఎ-చెరాగ్‌లోని ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఢిల్లీలో ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇలాహి మాట్లాడుతూ చమురు వ్యాపారంలో భారత్, ఇరాన్ మంచి స్నేహితులు అనడంలో ఏమాత్రం సందేహం లేదు.గతంలో భారత్ చమురు అవసరాలను ఇరాన్ తీర్చేది.అయితే కొన్ని అంక్షలవల్ల చమురు సరఫరాకు అంతరాయలు ఏర్పడ్డాయి. భారత్‌కు చమురు అవసరాలు తీర్చడంలో ఇరాన్ ముందుంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇదే విషయాన్ని భారత్‌లో చాలా సార్లు చెప్పాం. తమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఇరుదేశాలకూ ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకుంటారని ఆశిస్తున్నా అని ఆయన పేర్కొన్నారు. భారత్‌కు చమురు సరఫరా చేసిన మూడు ప్రధాన దేశాల్లో ఇరాన్ ఒకటిగా ఉండేది. అయితే 2019లో అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఆ దేశంనుంచి ముడిచమురు కొనుగోలును భారత్ నిలిపివేసింది. ఈ అంశంపై ఇరాన్ పలుమార్లు భారత్‌తో సంప్రదింపులు జరిపింది.ఈవిషయమై జీవిల ఉజ్బెకిస్తాన్‌లో నిర్వహించిన షాంగై కోఆపరేషన్ సమావేశంలో ఆ దేశ అధ్యక్షుడు ప్రధాని మోడీతో కూడా చర్చించారు.

## బాటిల్ నిండా దోమలతో కోర్టుకెళ్లిన గ్యాంగ్‌స్టర్



ముంబై, నవంబరు 5: జైల్లో దోమల బెడద తీవ్రంగా ఉందని చెప్పేందుకు ఓ దోషి విచిత్ర పంథాను ఎంచుకున్నాడు. ఓ బాటిల్‌లో చనిపోయిన దోమలతో కోర్టుకు వెళ్లాడు. విచారణ సందర్భంగా ఆ బాటిల్‌ను చూపించి, దోమల బారి నుంచి రక్షించుకునేందుకు తనకు దోమ తెరను ఏర్పాటు చేయాల్సిందని కోర్టును కోరాడు. పలుకేసుల్లో నిందితుడైన గ్యాంగ్‌స్టర్ ఎజాజ్ లక్డావాలా ప్రస్తుతం ముంబైలోని తలోజా జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడు అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం మాజీ అనుచరుడు కూడా. అయితే తలోజా జైల్లో దోమల బెడద తీవ్రంగా ఉందని, తన గదిలో దోమ తెరఏర్పాటు చేయాల్సిందిగా సెషన్స్ కోర్టులో దరఖాస్తు దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌కు సంబంధించి విచారణ జరగ్గా ఎజాజ్ హాజరయ్యాడు. జైలు గదిలో తాను చంపిన దోమలను ఓ ప్లాస్టిక్ బాటిల్‌లో నింపి దాన్ని కోర్టుకు తీసుకువచ్చాడు. విచారణ సందర్భంగా ఆ బాటిల్‌ను చూపిస్తూ జైల్లో పరిస్థితి ఇదీ అని, రక్షణగా దోమ తెర ఏర్పాటు చేసేలా ఆదేశించాలని కోర్టును కోరాడు. 2020లో తాను అరెస్టయిన సమయంలో ఓ దోమతెర ఏర్పాటుచేశారని, కానీ భద్రత కారణాలను చూపిస్తూ కొద్ది రోజులకు దాన్ని తొలగించారని పేర్కొన్నాడు.అయితే వాదనలు విన్న తర్వాత ఆ పిటి షన్‌ను కోర్టు కొట్టివేసింది. దోమలబారి నుంచి కాపాడుకునేందుకు దోమ తెరలేవాడుకోవాల్సిన అవసరంలేదని, ప్రత్యామ్నాయంగా ఓడోమోస్‌లేదా దోమలను అరికట్టేందుకు ఇతర సాధనాలను వాడాలని స్పష్టం చేసింది.

## ఆరెస్సెస్ కవాతుపై నిబంధనలు విధించిన మద్రాస్ హైకోర్టు

### హిందూ సంఘాలు అభ్యంతరాలు



చెన్నై, నవంబరు 5: తమిళనాడులో ఆరెస్సెస్ నిర్వహించతలపెట్టిన కవాతుపై సందిగ్ధం నెలకొంది. నవంబర్ 6వ తేదీన తలపెట్టిన కవాతును రద్దు చేయాలని ఆరెస్సెస్ నిర్ణయించుకుంది. మద్రాస్ హైకోర్టు కవాతు నిర్వహణకు అనుమతి ఇచ్చినప్పటికీ ప్రత్యేక షరతులు విధించడంపై హిందూ సంఘాల విభాగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమిళనాడు ప్రభుత్వ ఆదేశాలను పక్కనపెడుతూ మొత్తం 50 ప్రాంతాలకుగాను 44 ప్రాంతాల్లో కవాతు నిర్వహణకు మద్రాస్ హైకోర్టు అనుమతులు ఇచ్చింది. మతపరమైన సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తింపు పొందిన ఆరు చోట్ల మాత్రం ఇప్పుడు మార్చ్ నిర్వహించవద్దని కావాలనుకుంటే మరో రెండు నెలల తర్వాత కవాతు నిర్వహించుకోవచ్చని తెలిపింది. అయితే ఆ 44 ప్రాంతాల్లో కూడా రోడ్లపై, ఇతర ప్రాంగణాల్లో కాకుండా, మైదానాలు, స్టేడియం లేదంటే ఆడిటోరియంలలో మాత్రమే నిర్వహించాలని షరతు విధించింది. కవాతులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఒకవేళ ఏదైనా తేడా జరిగితే పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని మద్రాస్ హైకోర్టు, ఆరెస్సెస్‌కు స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై ఆరెస్సెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కశ్మీర్, పశ్చిమబెంగాల్, కేరళ, ఇతర ప్రాంతాల్లో రూట్ మార్చ్‌లను నిర్వహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ తమిళనాడులో మాత్రం ఇలా సమ్మేళన ప్రాంగణంలో నిర్వహించుకోవడంతోపాటు మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేసేందుకు సిద్ధమైంది. అంతకుముందు తమిళనాడు ప్రభుత్వం కేవలం మూడు చోట్ల మాత్రమే కవాతులను నిర్వహణకు అనుమతి ఇవ్వగా మద్రాస్ హైకోర్టు జోక్యంతో ఆరెస్సెస్‌కు ఊరట లభించింది. ఓ ముస్లిం రాజకీయ సంఘంపై కేంద్రం నిషేధం విధించడం, కోయంబత్తూర్ పేలుళ్ల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లవచ్చని తమిళనాడు పోలీస్‌శాఖ ఆరెస్సెస్ కవాతుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వచ్చింది.

## ప్రపంచదేశాల్లో 63.74 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

### 66.04 లక్షలకు పెరిగిన కరోనా మృతులు

జెనీవా, నవంబరు 5: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శనివారం నాటికి మొత్తం కేసులు 63.74 కోట్లకుపైగా నమోదయినట్లు తేలింది.కాగా చికిత్స పొందుతూ 66.04 లక్షలమందిచనిపోయారు. మరో 36,068 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.69 కోట్లకుపైబడితే మరో 1.38 కోట్లమందివరకు ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.50 కోట్లమందికి వైరస్‌సోకి 19.46 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.83 కోట్లకుపైగానమోదుకాగా మరో 47.09 లక్షలమంది ఇప్పటికీ చికిత్స ల్లో ఉన్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.80 కోట్లకుపైగా కరోనా కేసులురాగా వాటిలో 15.55 వరకూ మరణాలున్నట్లు తేలింది. రికవరీలు 11.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.67 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతూ చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.45కోట్లకుపైగా కేసులు నమోదుకాగా 14.90 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 18.77 కోట్లవరకూ ఉన్నాయి. మరో 53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికి వైరస్ సోకి 13.33 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.25 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నట్లు తేలింది.ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదు కాగా వాటిలో 2.58 లక్షలమంది చని పోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.15లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడు తున్నారు. ఇక 19ద్వీపదేశాల్లో మొత్తం 1.26కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,707మంది చనిపోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,44,564మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.



## ఒక్క రోజులో కరోనా కేసులు 1080,మృతులు 5

### దేశంలో మొత్తం బాధితులు 4,46,59,447

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్5:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 1080 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో బాధితుల సంఖ్య 4,46,59,447కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,13,761మంది కోలుకోగా 15,200మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,486కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 81,32,954కి చేరగా,79,82,858మంది వరకు కోలుకున్నారు. 1,48,391మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,22,869కిచేరింది.అందులో 67,48,514మంది కోలుకున్నారు. 71,410మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,69,409కిచేరింది.అందులో 40,27,267మంది కోలుకున్నారు.40,299మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,92,577కి చేరింది. అందులో 35,53,305మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

## 7న గిరి ప్రదక్షిణ కోటి దీపోత్సవం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం సోమవారం కార్తీక పౌర్ణమి ప్రదోషకాలం సాయంత్రం 4గంటల నుండి 7 గంటల వరకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఘాట్‌రోడ్డు శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి మీదుగా శ్రీ మల్లిఖార్జున మహా మండపము వద్దకు చేరుకుంటుంది. అలాగే సాయంత్రం జ్వాలాతోరణం నిర్వహణలో భక్త జనావళి పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావలసినదిగా ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాభ తెలిపారు.

## ఐదుగురు దళితులను మంత్రులను చేసిన ఘనత సిఎం జగన్‌దే!

### రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 5 ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వంలోనే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి సమన్యాయం పాటిస్తున్నారని,అందుకే 5 మంది దళితులను మంత్రులుగా చేసిన ఘనత ఆయనకు దక్కిందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.శనివారం సాయంత్రం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియం నందు దళితుల ఆత్మీయ సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దిరెడ్డితో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి,సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా॥మేరుగ నాగార్జున,క్రీడా శాఖా మంత్రి ఆర్‌కె.రోజా,చిత్తూరు ఎంపి రెడ్డెప్ప,తిరుపతి ఎంపి డా॥గురుమూర్తి,ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం,ఎమ్మెల్యే వరప్రసాద్,తదితరులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అక్కడి నుండి శ్రీనివాస ఆడిటోరియం వరకు ప్రదర్శనగా వచ్చి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అనంతరం డా॥మేరుగ నాగార్జున మాట్లాడుతూ అన్నదమ్ములుగా కలిసున్న మాల మాదిగలను విడదీసిన నీచ చరిత్ర చంద్రబాబుదన్నారు.దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని దళితులను అవమానించిన దుర్మార్గుడు చంద్రబాబన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో దళితులకు అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడు డా॥యలమంచిలి ప్రవీణ్,ఎస్వీయూ పాలకమండలి సభ్యుడు మల్లారపు మధు,ఎంవిఎస్.మణి,తలారి రాజేంద్ర,ఎన్.రాజేష్,కుసుమ కుమారి, ఎంపి. దేవదానం, కేశవులు పాల్గొన్నారు.

## బిసిల సమస్యలపై గళమెత్తాలనే సిఎం జగన్ ఎంపి పదవినిచ్చారు ఆర్ కృష్ణయ్య

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:**రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ సమస్యలపై గళమెత్తుతానని వైఎస్సార్ సిపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసి సమస్యలపై పోరాటానికే సిఎం జగన్ తనకు ఎంపీ పదవి ఇచ్చారన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ఇద్దరు కేంద్ర మంత్రులను కలిసినట్లు ఆయన వివరించారు.

దేశంలో బిసి రిజర్వేషన్లు 18 నుండి 22 శాతం మాత్రమే ఉన్నాయని ఎస్సీ,ఎస్టీల మాదిరిగా బీసీలకు సైతం జనాభా ప్రాతిపదికన రిజర్వేణ్లు కల్పించాలని కోరారు. ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేస్తూ బిసి బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యసభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బిసి బిల్లును పాస్ చేయాలని,బీసీ కులాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కోపం పది లక్షల నుండి 20 లక్షలివ్వాలని,కార్పొరేట్లకు రుణ మాఫీ కాదు,బీసీలకు ఆర్థిక అభివృద్ధికి చేయూతనివ్వాలని, బిసిలకు చారి త్రక అన్యాయం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు.

## అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పది

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు** జిల్లాలోని వేటపాలెంలో బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాలలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 సంవత్సరాల పైలెన్‌ను ఆవిష్కరించారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ బండ్ల బాపయ్య విద్యా సంస్థల శతజయంతి ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. చీరాలతో తనకు ప్రత్యేక అను బంధం ఉందని తెలిపారు. అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కష్టాల్లో ఉన్నవారికి సేవ చేయడంలో తనకు తృప్తినిస్తుందని తెలిపారు. విద్య ఒక నిధి లాంటిదని, విద్య వ్యాపారం కాకూడదని అభిప్రాయపడ్డాడు. చదువుతో పాటు విద్యార్థులు లోకజ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని తెలిపారు. తెలుగు భాష కన్ను లాంటిది, ఇంగ్లీష్ భాష కళ్ళద్దాలు లాంటిదని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే కరణం బలరాం విద్యా సంస్థల కమిటీ శతాబ్ది ఉత్సవాల కమిటీ ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

## 7న తహసీల్దార్ ఆఫీసులో స్పందన కార్యక్రమం

**ఎ కొండూరు, నవంబరు 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ నెల 7న (సోమవారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎ కొండూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరుగుతుందని మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అందరు మండలస్థాయి అధికారులు అందు బాటు లో ఉంటారని కావున అర్జీదారులు తమ సమ స్యల ను అధికారుల దృష్టికి తీసుకొనివచ్చి పరి ష్కారం పొందాలని తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు కోరారు.

## మహిళ ఆరుద్ర సమస్యను పరిష్కరించాలని సిఎం ఆదేశం

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ జిల్లా అన్నవరంకు చెందిన రాజులపూడి ఆరుద్ర అనే మహిళ తన క్యాంపు కార్యాలయం వద్ద ఆత్మహత్యాయత్నం చేయడంపై సిఎం జగన్ స్పందించారు. ఆమె సమస్యలు పరిష్కరించాలంటూ అధికారులను ఆయన ఆదేశించారు. అధికారులు ఆమెకు అండగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. అత్యావసర పరిస్దితుల్లో తమ కార్యాలయానికి వచ్చిన వారి విషయంలో మానవతా దృక్పథం వ్యవహరించాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు.మనపై నమ్మకంతో వారు వస్తారు,వారికి న్యాయం చేయడానికి అవసరమైన చర్యలు మనం తీసుకోవాలన్నారరు. సిఎం జగన్ ఆదేశాలతో అధికారులు కదిలారరు. ఆరుద్రను ప్రత్యేక అంబులెన్స్‌లో తాడేపల్లి క్యాంపు కార్యాలయం వద్దకు తీసుకువచ్చారు.సిఎం ముఖ్య కార్యదర్శి ధనంజయరెడ్డి ఈ సందర్భంగా ఆరుద్రతో మాట్లాడి ఆమె సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆరుద్ర హర్షం వ్యక్తం చేశారు.తన సమస్యల పట్ల స్పందించడమే కాకుండా హామీనిచ్చాన సిఎం జగన్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

తన కుమార్తె చికిత్సకమ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీనిచ్చారని, తన ఇంటిని అమ్ముకునేందుకు అడ్డుపడుతున్న పోలీస్ కానిస్టేబుళ్ళపై చర్యలు తీసుకుంటతామని కూడా భరోసా ఇచ్చారని ఆమె వెల్లడించారు.

## తెలుగుదేశం కార్యకర్తల్లో జోష్ నింపిన చంద్రబాబు బాదుడే బాదుడు

### జగ్గయ్యపేటలో దిగ్విజయంగా టిడిపి అధ్యక్షుడి పర్యటన



**జగ్గయ్యపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న బాదుడే బాదుడు కార్యక్రమం విజయవంతం కావటంతో ఆపార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం కన్పించింది. శుక్రవారం బాగా పొద్దుపోయేవరకు రాత్రి గం.11.30ల వరకు కొనసాగిన చంద్రబాబు పర్యటన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జేజేధ్వానాలతో స్థానిక నాయకుల్లో జోష్ నింపారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహ సర్కిల్ వద్ద ఏరా ్పటుచేసిన బహిరంగ సభ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. పట్టణం ప్రవేశంలోనే చిల్లకల్లు మార్గంలోని బైపాస్ రోడ్డు వద్దగల వైఎస్ఆర్ విగ్రహ కూడలి నుండి పట్టణంలోనికి ప్రవేశించిన వాహనాలు పెద్దసంఖ్యలో బారులు తీరగా, స్వాగతం పలికేందుకు వేలాదిగా తరలివెళ్ళిన పార్టీ కార్యకర్తలతో చంద్రబాబు రోడ్‌షో సభా వేదిక వద్దకు చేరేందుకు దాదాపు రెండు గంటల సమయం పట్టింది. మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం ఎన్నికల ప్రచార సభలా హోరెత్తింది. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), నాయకులు రఘురామ్, రాజగోపాల్, శ్రీరాం సుబ్బారావు, ఆచటం సునీత, బొల్లా రామకృష్ణ తదితరులు చంద్రబాబుతోపాటు పాల్గొన్నారు. కాలహరణం అయినప్పటికీ చంద్రబాబు ప్రసంగం కార్యకర్తలను ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక పరిపాలన, రాష్ట్రంలో నెలకున్న అప్పుల పరిస్థితులు, సగటు కుటుంబాల అవస్థలు, నిరుద్యోగం, పెట్రోల్, డీజిల్, కరెంటు, ఆర్‌టిసి బస్సు ఛార్జీల పెంపు, కార్మికుల జీవన విధానాలు, పెరిగిపోతున్న నిత్యావసరాలు, ప్రశ్నించిన వారిపై ప్రభుత్వం కక్షకట్టి అక్రమ కేసులు బనాయించటాలు, ఇసుక-బియ్యం-గుట్కా-లిక్కర్ అక్రమ వ్యాపారాలు, రైతు సమస్యలపై ప్రధానంగా జగన్మోహనరెడ్డిని టార్గెట్‌చేస్తూ కొనసాగిన చంద్రబాబు ప్రసంగం కార్యకర్తలను ఆకట్టుకుంది. స్థానిక ఎంఎల్‌ఏ పై కూడా అవినీతి ఆరోపణలు చేస్తూ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్‌తో పోలుస్తూ చంద్రబాబు రాజగోపాల్ నిజాయితీ పరునిగా అభినందించటం కార్యకర్తలకు ఉత్సాహం కలిగించింది. అంతే కాకుండా రాజగోపాల్ పేరు ప్రస్తావిస్తూ చంద్రబాబు అభినందన పూరకంగా చేసిన ప్రసంగానికి కార్యకర్తలు ఈలలువేస్తూ సంతోషం వ్యక్తంచేశారు. ఈదఫా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే రాష్ట్ర పరిస్థితి మరింత దుర్భరంగా మారుతుందని చంద్రబాబు ప్రజల్ని హెచ్చరించారు. 175 సీట్లులో గెలుస్తామని ప్రగల్బాలు పలుకుతున్న జగన్మోహనరెడ్డిని చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం నేర్పాలని ఆయన కోరారు. చంద్రబాబు రాక సందర్భంగా పట్టణంలో ఫెక్సీలు, బ్యానర్లు, జెండాలు, జెండా దండలు, విద్యుదీపాల అలంకరణలతో పసుపుమయంగా తీర్చిదిద్దారు. నందిగామలో చంద్రబాబును టార్గెట్‌చేస్తూ రాళ్ళు విసిరిన సంఘటన జరిగిన నేపథ్యంలో పోలీసులు జగ్గయ్యపేట ప్రాంతంలో బందోబస్తును మరింత పటిష్టంగా పెంచారు. ఎత్తైన భవనాలపై పోలీసులు దృష్టిసారించి నిఘావేశారు. పర్యటన సజావుగా జరుగటంతో పోలీస్‌శాఖ యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పర్యటనను జగ్గయ్యపేట ప్రాంతంలో విజయవంతం చెయ్యటం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజానీకానికి స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ కూడా కార్యక్రమం విజయవంతం చేసిన వారందరికి తన కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తపర్చారు.

## ఆంధ్రాలో రైతుల పథకాలు సూపర్

### తమిళనాడు సహకార శాఖ అడిషనల్ రిజిస్ట్రార్

**తొట్టంబేడు, నవంబర్ 5 ప్రభాతవార్త:** ఆంధ్రాలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సూపర్‌గా ఉన్నాయని తమిళనాడు సహకారశాఖకు సంబందించిన అడిషనల్ రిజిస్ట్రార్ ఎం.మురుగన్, జాయింట్ రిజిస్ట్రార్ కెసి.రవిచంద్రన్‌లు తెలిపారు. శనివారం తొట్టంబేడు మండలంలోని తంగేళ్ళపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని వారు పరిశీలించారు. వీరికి సంఘ ఛైర్మన్ మోహన్‌కిషోర్‌నాయుడు స్వాగతం పలికారు. ఈసందర్భంగా తమిళనాడు సహకారశాఖ రిజిస్ట్రార్ ఎం.మురుగన్ మాట్లాడుతూ ఇక్కడి సహకార సంఘంలో అమలవుతున్న పథకాలను గురించి సహకార సంఘ అధ్యక్షుడు మోహన్‌కిషోర్‌నాయుడు, పిఎసిఎస్ సిఈవో చిరంజీవిలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సహకార శాఖ ద్వారా అందిస్తున్న రుణాలు, బంగారంపై లోన్లు, ఈక్రాప్ విధానం, ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా రైతులనుంచి దాన్యాన్ని నేరుగా కొనుగోలు చేసే పద్ధతినివివరించగా వారూ ఆశ్చర్యపోయారు. అనంతరం అడిషనల్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ తమ రాష్ట్రంలో రైతుల నుంచి ధాన్యాన్ని సేకరిస్తామని అయితే అవి మిగిలిపోతుండడంతో ఎవ్వరు కొనడం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పథకాలను గురించి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా వారి ఇంటి వద్దకే రైతుల నుంచి ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని పిఎసిఎస్ ఛైర్మన్ వివరించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

అనంతరం బసవయ్యపాళెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడి వ్యవసాయశాఖ సిబ్బందితో మాట్లాడారు. ఆంధ్రాలో రైతులకు అందిస్తున్న పథకాలను తమిళనాడులోని రైతులకు అమలుజరిగేలా ప్రభుత్వంకు నివేదికను అందిస్తామన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాలతో రైతులకు జరిగే మేలు తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో బసవయ్యపాళెం ఆర్‌బికె సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు.

## రౌడీయిజం, నేరచరిత్ర, వెన్నుపోట్లకు పెట్టింది పేరు తెలుగుదేశం పార్టీ

### మండిపడ్డ వైఎస్ఆర్‌సిపి నాయకులు

**జగ్గయ్యపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :** చంద్రబాబు జగ్గయ్యపేట పర్యటనలో అసత్యాలను ప్రచారం చేస్తూ లబ్ధిపొందాలని చంద్రబాబుతోపాటు స్థానిక నాయకులు ప్రసంగాలుచేశారని, వారి రౌడీయిజం, నేరచరిత్ర, వెన్నుపోటుల గురించి ప్రజలకు బాగా తెలుసునని వైఎస్ఆర్‌సిపి నాయకులు ధ్వజమెత్తారు. శనివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నియోజకర్గ వైసిపి యువజన నాయకులు సామినేని వెంకటకృష్ణప్రసాదు, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు ఆవాల భవానీప్రసాదు, పలు అనుబంధ విభాగాల పార్టీ నాయకులు పాల్గొన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడవలసిన అవసరం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకు లేదన్నారు. కాకిరాయి సంపాదనతో ఎన్నికల ఖర్చు చెయ్యలేదా అంటూ ప్రశ్నించారు. కార్తీకమాసంలో హత్యారాజకీయాలు చేశారని, వెన్నుపోటు రాజకీయాల ఏవిధంగా చేశారో ప్రజలకు తెలుసునని పలు ఆరోపణలు చేశారు. చంద్రబాబు సభ ఫ్లాప్ అయ్యిందని, రెండు మూడు వేల జనాలు కూడా కన్పించలేదని, తమ యువనేత బైరెడ్డి సిదా ్ధర్థరెడ్డి ఇటీవల జగ్గయ్యపేటకు విచ్చేసిన సందర్భంలో పదివేమల మంది తరలివచ్చి పట్టణాన్ని హోరెత్తించారని పోల్చారు. 40 ఏండ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు ముందు కుప్పంలో డిపాజిట్లు గల్లంతుకాకుండా చూసుకోవాలని సూచించారు. అసత్య ప్రచారాలతో రాబోవు ఎన్నికల్లో విజయం పొందాలనుకుంటే అంతకంటే అమాయకత్వం మరొకటి ఉండదన్నారు. రాబోవు ఎన్నికల్లో ఉదయభానును అద్వితీయ మెజార్టీతో గెలిపించుకుని తెలుగుదేశం పార్టీని చిత్తు చిత్తు చేయటం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### ఫలించిన జీవానందరెడ్డి కృషి - వైద్య శిబిరానికి భారీగా జనం హాజరు



నాగసముద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం

**అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి నేతృత్వంలో శనివారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి వైద్య చికిత్సలు చేయించుకోవడం విశేషం. వైద్య శిబిరానికి భారీ స్పందన రావడంతో పెరుమాళ్ల జీవానందరెడ్డి కృషి ఫలించింది. గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలో పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 500 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. నాగసముద్రం చుట్టూ ఉన్న దాదాపు 15 గ్రామాలప్రజలు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. కర్నూలులోని అమీలియా ఆసుపత్రిసహకారంతో నాగసముద్రంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంతో నిర్వహకులు ఆనందానికి గురయ్యారు. వైద్య శిబిరం సందర్భంగా పెరుమాళ్ల జీవానందరెడ్డిని స్థానిక గ్రామ ప్రజలు శాలువాతో సన్మానించి ఆయన చేస్తున్న మంచి పనులను కొనియాడారు. వైద్య శిబిరం సందర్భంగా హాజరైన గ్రామీణ ప్రజలతో పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆప్యాయంగా మాట్లాడి అధైర్య పడకండి వైద్యం కోసం అవసరమైతే కర్నూలు అమీలియో ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తానని జీవానందరెడ్డి హామీ ఇవ్వడంతో రోగులు ఆనందానికి గురయ్యారు.

**ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు : జీవానందరెడ్డి**

వైద్య శిబిరం ఏర్పాటు సందర్భంగా పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ.. నాలుగేళ్లు అయినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యలు చూసేందుకు జనంలోకి రావడం లేదని, ప్రజల ఇక్కట్లను పట్టించుకోలేదన్నారు. ఆరోగ్య సమస్యలతో ప్రజలు పడుతున్న ఇక్కట్లు అనేకం ఉన్నాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి అందరికీ ముద్దులు పెట్టి, కులం చూడను, మతం చూడను అంటూ ఒక్క ఛాన్స్ ఇవ్వండని ప్రజలను కోరగా ప్రజలు అవకాశం ఇస్తే వారికి ఏం చేశావని ఆయన ప్రశ్నించారు. వెయ్యి రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని భారీగా ప్రచారంచేసుకున్నావ్.. భారీగా మాటలు చెప్పావు.. అయితే ఆచరణలో అమలు అవుతోందా.. అని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ అమలు కాకపోవడంతో లక్షలు లక్షలు ఖర్చు పెట్టుకున్న వారు ఎందరో ఉన్నారన్నారు. ఆరోగ్యశ్రీ అమల్లో అనేక సమస్యలు తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ అమలు చేసినప్పుడు ఒక ఆసుపత్రిలో ఫెయిల్ అయితే మరొక ఆసుపత్రిలో అప్లై చేస్తే అది అమలు కావడం లేదని, తద్వారా సామాన్య ప్రజలు లక్షలకు లక్షలు నష్టపోవాల్సి వస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ అమలులో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు ఎందుకు తీర్చడం లేదని ఆయన ప్రశ్నించారు. గ్రామాల్లో ఫ్లోరైడ్ నీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కిడ్నీ సమస్యలు, కలుషిత నీటి వల్ల మోకాళ్ల నొప్పులు వస్తున్నాయని ఇలాంటి ఆరోగ్య సమస్యలను ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. ప్రజల సగటు ఆదాయం రోజుకు 250 నుంచి 300 ఉంటోందని, పెరిగిన ధరల వల్ల సగటున ప్రతి మనిషి ఖర్చు దాదాపు 100 అవుతుందని రోజుకు 100 రూపాయలు ఒక్కొక్కరు అప్పు చేయాల్సి వస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రజలపై భారం పడుతుంటే.. ఆరోగ్యసమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రులచుట్టూ తిరిగి వారుపడుతున్న అవస్థలు వర్ణనాతీతం అన్నారు. అందుకే ఆరోగ్య శ్రీ వల్ల ఎదురయ్యే సమస్యలను ప్రస్తావించానన్నారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. అయితే ఆ పదజకాల అమలులో అనేక సమస్యలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. గుంతకల్లు నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో పర్యటించినపుడు సంక్షేమ పదజకాలు అమలులో ఫీల్డ్‌లో సమస్యలు ఉన్నట్లు గుర్తించానని, ఏదో ఒక కారణంతో సంక్షేమ పదజకాలు లబ్ది పొందని వారు ఎందరో ఉన్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పట్టించు కోవడం లేదు, నాయకులు పట్టించు కోలేదన్నారు. కొంత మంది నాయకులు స్వలాభం కోసం ప్రయత్నిస్తున్నారు కానీ ప్రజల సమస్యలు పట్టించు కోవడం లేదన్నారు. ఎన్నికల్లో డబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజలకు సేవలు అందించే మంచి వారికే ఓట్లు వేసేందుకు ప్రజలు కూడా మారాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారం ఉందికదా అని యదేచ్ఛగా అవినీతి, అక్రమాలకు పాల్పడే వారికి ఓటు హక్కు ద్వారా బుద్ధి చెప్పి మంచి వారిని, సమాజ సేవకులను ఎన్నుకోవాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నేత వెంకట శివుడు యాదవ్, టీడీపీ అనంతపురం డాక్టర్‌సెల్ అధ్యక్షులు హిమబిందు, టీడీపీ గుంతకల్లు పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, పామిడి టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, పామిడి మండల జడ్పిటిసి లక్ష్మికాంతమ్మ, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొట్టు శ్రీనివాసరెడ్డి, మాజీమార్కెట్‌యార్డు చైర్మన్‌ప్రభాకర్ చౌదరి, తెలుగు యువత జిల్లాప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, మాజీ ఎంపిటిసి జింకల సంజీవకుమార్, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోపలువురు మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మండల, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్పీ పెరేడ్ మైదానంలో ఫోన్ల పంపిణీ

### 2వ విడత రికవరీలో 1,047

### జిల్లా పోలీస్ కార్యాలయంలో మొబైల్ రికవరీ మేళా కార్యక్రమం

**కర్నూలు విద్య, నవంబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా జిల్లా పోలీసులు అతితక్కువ సమయంలోనే రెండవ విడతలో భాగంగా వివిధ రాష్ట్రాల నుండి రికవరీ చేసిన 1.047 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ శనివారం బాధితులకు అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పేరెడ్ మైదానంలో మొబైల్ రికవరీ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిజిపి ప్రభుత్వ అదేశాల మేరకు మైబైల్ మేళా నిర్వహించామనా న్నరు. 1000కి పైగా ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. 4 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయని వాటన్నింటిపై చర్యలు తీసుకుంటామన్నారు. మైబైల్ ట్రాకింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు మీడియా వారు సహకరించాలన్నారు. వందశాతం మొబైల్ వెతికి ఇచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. సైబర్ టీమ్ ప్రతిఒక్క పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు పోలీసులు మొబైల్ ట్రాకింగ్‌పై బాగా పనిచేస్తున్నారన్నారు. మైబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీస్‌స్టేషన్లకు వెళ్లడంపై అసౌకర్యంగా ఉందని ఫిడ్ బ్యాంకు రావడంతో డిజిపి అదేశాల మేరకు సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్‌ను ఏర్పాటు చేశామన్నారు. రెండవ విడతలో రికవరీ చేసిన మైబైల్ ఫోన్ల విలువ రూ.2.5 కోట్ల విలువ ఉంటుందన్నారు. రెండు నెలల్లోనే ఈసెల్‌ఫోన్లు రికవరీ చేయడం జరిగిందన్నారు.



ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నట్లు బాధితుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఎలాంటి రుసుం చెల్లించకుండా ఉచితంగా కర్నూలు పోలీస్ వెబ్‌సైట్‌కు వెళ్లి పోగొట్టుకున్న సెల్‌ఫోన్ వివరాలు అందజేస్తే సెల్‌ఫోన్ రికవరీ చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈసందర భంగా జిల్లా ఎస్పీకి, కర్నూలు పోలీసులకు సెల్‌ఫోన్లు పొందిన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్, కర్నూలు పట్టణ డిఎస్పీ, కెవి మహేష్, కర్నూలు టూటౌన్ సిఐ శ్రీనివాసులు, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీమ్ ఎస్ఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి బాలశౌరికి ఎల్ఐసి ఏజెంట్స్ ఫెడరేషన్ వినతి పత్రాలు

**విజయవాడ, నవంబరు 5, ప్రభాతవార్త :** ఎల్ఐసి ఏజెంట్లు, పాలసీదారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా తన వంతుగా కృషి చేస్తానని మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి హామీ ఇచ్చారు. విజయవాడలోని బాలశౌరి క్యాంపు కార్యాలయంలో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) జోనల్ ప్రెసిడెంట్ భీమిశెట్టి మార్కండేయులు ఏజెంట్ల, పాలసీదారుల సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేసి ఏజెంట్లు, పాలసీదారుల సమస్యలను వివరించారు. వెంటనే స్పందించిన బాలశౌరి ఎల్ఐసి ఆఫ్ ఇండియా చైర్మన్ ఎం.ఆర్ కుమార్‌తో ఫోన్‌లో ఏజెంట్లు వివరించిన సమస్యల గురించి మాట్లాడగా ఎల్ఐసి చైర్మన్ కూడా అందుకు సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలను పార్లమెంట్‌లో ఫైనాన్స్ కమిటీ సమావేశంలో లేవనెత్తుతానని జెఎసి నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లియాఫీ మచిలీపట్నం డివిజన్ అధ్యక్షుడు ఎస్.రాంబాబు, కార్యదర్శి ఎ.రవీంద్రరెడ్డి, జోనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు కె.శ్రీనివాస కుమార్ సుందరం అన్ని బ్రాంచ్‌ల నాయకులు ఏజెంట్లు పాల్గొన్నారు.



## డిసెంబర్ 1నుంచి ఉదయం 8గంటలకే విఐపి బ్రేక్ - తిరుపతిలోనే శ్రీవాణిబ్రేక్ దర్శన టిక్కెట్లు

**తిరుమల,నవంబర్5 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకన్న దర్శనార్థం వస్తున్న సామాన్యభక్తులకు సత్వరం ,సంతృప్తికరంగా సేవలందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఉదయంవేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పు చేసింది. ఈ మార్పు డిసెంబర్ 1వతేదీ నుంచి నెలరోజుల పాటు ప్రయోగాత్మకంగా ఉదయం 8గంటల నుంచి 10.30గంటల వరకు అమలుచేస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. శనివారం డయల్ యువర్ ఇఒ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ విఐపి బ్రేక్‌దర్శనాలు అన్ని రోజుల్లోనూ డిసెంబర్ నుంచి ఉదయం 8గంటలకే మొదలవుతుందని అన్నారు. అలాగే ఆన్‌లైన్‌లోనేగాక ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా విఐపి బ్రేక్ టిక్కెట్లు జారీ చేసే కౌంటర్లను కూడా తిరుపతి మాధవంలోనే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## మటన్ ధరలకు రెక్కలు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** మటన్ ధరలకు రెక్కలు వచ్చాయి. కార్తీక మాసం అయినా డిమాండ్ పెరగడం, ఆ మేరకు సరఫరా లేకపోవడం వల్లనే ధరలు పెరిగినట్లు వ్యాపారవర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలంగాణలో ప్రధానంగా హైదరాబాద్‌లో ప్రస్తుతం కిలో మటన్ 900 రూపాయలకు పెరగడంతో మాంస ప్రియులు తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది. గత ఏడాది ఇదే నెలలో కిలో మటన్ ధర 500 రూపాయల నుండి 550 రూపాయల వరకూ పలికింది.

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రెట్టింపు ధర చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. అయితే ఈ ధర నవంబరు నెల నాటికి మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటి అల్లాడుతున్న సామాన్యులకు ఇప్పుడు మటన్ కూడా అందని ద్రాక్షగానే తయారైంది.



కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచండి

### కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** జనాభా ప్రకారం బిసిలకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని అందుకు రాజ్యాంగ సవరణ చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో తన ప్రతినిధి బృందంతో కలిసి చర్చలు జరిపారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో బిసిల జనాభా 56శాతం ఉండగా..స్థానిక సంస్థలకు వివిధ రాష్ట్రాల్లో 18నుంచి 22శాతం వరకు రిజర్వేషన్లు ఇస్తున్నారన్నారు. అలాగే కేంద్ర స్థాయిలో విద్యా, ఉద్యోగాలలో బిసిలకు కేవలం 27శాతం రిజర్వేషన్లు ఉన్నాయని కావున బిసి రిజర్వేషన్లను 56శాతానికి పెంచాలన్నారు. ఇందుకోసం రాజ్యాంగసవరణబిల్లు పార్లమెంట్‌లో పెట్టాలని కోరారు. రాజ్యాంగంలోని 15(4), 16(4) ఆర్టికల్స్ ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉందని ..ఎస్సీ,ఎస్టీలకు జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పుడు ..బిసిలకు కల్పించకపోవడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. 75ఏళ్లుగా బిసిలకు దక్కాల్సిన ఉద్యోగాలు,పదవులు, పథకాలు దక్కకుండా పోయాయని ఒకా అన్యాయం చేస్తే ఊరుకోమని వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని కోరారు.మంత్రిని కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఆంధ్రప్రదేశ్ ఓబిసి సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్, బిసి నాయకులు మెట్టు చంద్రశేఖర్, మోక్షిత్, ఓంప్రకాశ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఏ ఎండకాగొడుగు పట్టడంలో మంత్రి రజనీ సిద్ధహస్తురాలు

## స్థాయిని మరిచి చంద్రబాబుపై విమర్శలా? - మాజీ మంత్రి 'ప్రత్తిపాటి' ఆగ్రహం

చిలకలూరిపేట,నవంబర్5,ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ తనస్థాయిని మరచి చంద్రబాబునాయుడుపై విమర్శలు చేస్తున్న వైఖరిపై రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు మహనాడులో చంద్రబాబుతో వేదిక పంచుకొని చంద్రబాబు దయతో ఇంత ఎత్తుకు ఎదిగానని ఆయన నాటిని చెట్టు కొమ్మనని గొప్పగా చెప్పుకొని,నేడు జగన్‌రెడ్డి పంచన చేరితన మంత్రి పదవి కాపాడుకోవటానికి చంద్రబాబుపై స్థాయిని మించి విమర్శలు చేస్తున్న మంత్రి ఏ ఎండకు ఆ గొడుగు పట్టడంలో సిద్ధహస్తురాలని విమర్శించారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికి కూడా తెలిసిపోయిందన్నారు. ఈ రోజున నీవు ఈ స్థాయిలో ఉన్నావంటే దానికి కారణం తెలుగుదేశం పార్టీ, చంద్రబాబునాయుడు గారిదయేనని ప్రత్తిపాటి తెలిపారు. టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ మంగళగిరిలో ఓడిపోయారంటూ ఆయనమీద విమర్శలు చేయటం మంచిపద్దతి కాదని అన్నారు. రాజకీయాలలో గెలుపు,ఓటములు అనేవి సహజంగా జరుగుతాయన్నారు. జగన్‌తల్లి విజయమ్మకూడా విశాఖ పట్టణంలో ఓడిపోయిన సంగతి గుర్తుచేశారు. నీ శాఖలోజరుగుతున్న అవినీతిపై గుంటూరు జిజిహెచ్‌లో వైద్యంకోసం వస్తున్న నిరుపేదలపై అక్కడ అధికారులు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వీటన్నిటిపై దృష్టి పెట్టాలన్నారు.దేశానికి సేవలు అందించిన ఒక సైనిక ఉద్యోగి వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుప త్రికి వెళితే అక్కడ 24గంటలు గడచినా వైద్యం అందించలేకపోయారని విమర్శించారు. ఇదీ మీ శాఖలో జరుగుతున్న దౌర్భాగ్యపరిస్థితిని తెలియచేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలప ఏవరైనా ప్రశ్నిస్తే సిఐడి వారు గోడలుదూకి మరీ వచ్చివారిని అర్ధరాత్రి అరెస్ట్‌చేసి తీసుకువెళుతున్నారని ఈ సందర్భంగా వివరించారు. నియోజకవర్గంలో ప్రశ్నించిన వారిపై మంత్రి అనుచరులు దాడులు, హత్యాయత్నాలు' నియోజకవర్గంలో ప్రశ్నించిన వారిపై మంత్రి అనుచరులు దాడులు చేసి హత్యాయత్నం చేస్తున్నారన్నారు. మూడున్నర సంవత్సరాల కాలంలోనే వైసిపి పాలనను ప్రజలు భరించలేని స్థితికి వచ్చారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అనిఎదురుచూస్తున్నారన్నారు.

భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతు సోదరులకు నష్టపరిహారం అంచనాలు ఇప్పటివరకూ తయారుచేయలేదని అన్నారు. ప్రత్తిరైతు ఎకరాకు 5నుంచి 6క్వింటాళ్లు పంట నష్టపోయారని అన్నారు. అదేవిధంగా మిర్చిరైతుకూడా తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. గత సంవత్సరం జరిగిన పంట నష్ట పరిహారం కూడా రైతుసోదరులకు ఇప్పటివరకు అందలేదని అన్నారు. కొద్దిరోజుల క్రితం నియోజకవర్గంలో పంటనష్టపోయిన రైతులను పరామర్శించటానికి చంద్రబాబు నాయుడు వస్తున్నారని తెలిసి, ముందురోజు హడావుడిగా పర్యటనచేసిన మంత్రి ఆ రైతులకు నష్టపరిహారం ఎంత అందించారో చెప్పాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గ పరిధిలో విద్యుత్ కనెక్షన్లకోసం 340మంది రైతులు దరఖాస్తు చేసుకుంటే ఒక్కరికి కూడా ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదని అన్నారు. దీనినిబట్టి రైతులపట్ల ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉన్నదో అర్థమవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్‌మీటర్లు బిగించటంలో వెనుకడుగు వేసినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గటంలేదని అన్నారు.

విద్యుత్‌మీటర్ల బిగింపులో ప్రభుత్వం వేలకోట్ల రూపాయిల అవినీతికి పాల్పడిందని ప్రత్తిపాటి విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అలవికాని హామీలతో ఒక్కసారి చూద్దామని ప్రజలు ఓటువేసి మోసపోయామన్నారు. ఇకనుండి అయినా ప్రభుత్వం పెడుతున్న అక్రమకేసులు, అక్రమ అరెస్ట్‌లు, ప్రతిపక్ష నాయకుడిపై రాళ్లదాడులు చేయటం లాంటి దురాలోచనలు మానుకోవాలని హెచ్చరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒపి మరింత పెరగాలి
- పిహెచ్‌సిలు, ఆశా, ఎఎన్‌ఎంలతో నెలవారీ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రస వాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆదేశించారు. సీ-సెక్షన్ ప్రసవాలను తగ్గించి.. సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పీహెచ్‌సీలు, ఆశా, ఏఎన్‌ఎంలో నెలవారీ సమీక్షను టెలికాన్ఫరెన్స్ ద్వారా మంత్రి హరీశ్‌రావు శనివారం నిర్వహిం చారు. సమీక్ష సమావేశంలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతామహంతి, పబ్లిక్ హెల్త్‌డైరక్టర్ డాక్టర్ శ్రీనివాస రావు, డీఎంఈ రమేష్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వ్యాధి నివారణ చర్యలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలది ముఖ్య భూమిక అన్నారు. ఒక వ్యక్తికి ప్రాథమిక స్థాయిలోనే రోగాన్ని గుర్తించి సకాలంలో వైద్యం అందించడం వల్ల ఆ రోగి ప్రాణాలు కాపాడినట్లు అవుతుందన్నారు. గర్భిణిల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారి ఆరోగ్యాన్ని మాని టరింగ్ చేయాలని మంత్రి సూచించారు. గతంలో సిజేరియన్లు చేస్తే ఇన్సెంటీవ్స్ ఇచ్చేవారని.. కానీ ఇప్పుడు సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తున్నట్టు మంత్రి తెలిపారు. నర్సుల నుంచి డాక్టర్ వరకు ప్రోత్సాహం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 43 పీహెచ్‌సీలకు కొత్త భవనాలను మంజూరు చేశామన్నారు. రూ. 67.06కోట్లతో నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. 372 పీహెచ్‌సీల మర మ్మతులను రూ. 43.18 కోట్లతో చేపట్టామన్నారు. అత్యల్పంగా ఓపీ నమోద వుతున్న జిల్లాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను మంత్రి ఆదే శించారు. తట్టు, అమ్మవారు(మీజెల్స్ అండ్ రుబెల్లా) అంటు వ్యాధులను 2025 నాటికి రూపుమాపాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ తరహా కేసులు వెంటనే గుర్తించి చికిత్స అందించి నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చలికాలం కాబట్టి జ్వరం, జలుబు, గొంతునొప్పి, చర్మ, శ్వాస సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉం టుందని.. అవసరమైన మందులు అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు.

## మునుగోడు ఉపఎన్నికను రద్దు చేయాలి

### రిటైర్డ్ ఐఎఎస్ అధికారి మురళి పోస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 5:** ఓట్ల లెక్కింపునకు సన్నాహాలు పూర్తయిన వేళ ఆసక్తికరమైన అంశం చోటు చేసుకుంది. ఉప ఎన్నికను రద్దు చేయాలంటూ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా శనివారం సాయంత్రం పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. మునుగోడు ఎన్నికల్లో బిజెపి రూ.4వేలు, టిఆర్ఎస్ రూ.5వేల చొప్పున ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసిన రుజువులు సోషల్ మీడియాలో చాలా వచ్చాయని పోస్ట్‌లో ఆయన తెలిపారు. ఈ కారణంగా ఓట్ల లెక్కింపును తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు,అంతేగాక మొత్తంగా మునుగోడు ఉప ఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే పనులను టిఆర్ఎస్,బిజెపిలు ఇకనైనా ఆపాలని కోరారు. మురళీవాదనపై నెటిజన్లు భిన్న వాదనలు వినిపిస్తున్నారు. ఈ ఎన్నికలను రద్దు చేస్తే మళ్లీ ఎన్నికలు జరపాల్సిందే కదా.. మరి ఇప్పుడు ఎన్నికల సవ్యంగా జరుగుతాయా? అని కొందరు ప్రశ్నిస్తే మురళి లేవనెత్తిన అంశం కీలకమైనదని,దీని ఆధారంగా ఎన్నికలను రద్దు చేయాలని మరికొందరు వాదిస్తున్నారు.

## గానసభ అభివృద్ధిలో 'కళా' కృషి

- దయానంద్‌కు కళా సుబ్బారావు స్మారక పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 5, ప్రభాతవార్త:** నగరంలో ప్రధాన కళాకేంద్రంగా విరాజిల్లుతున్న త్యాగరాయ గానసభ అభివృద్ధి 'కళాకుటుంబం' ప్రధానంగా కళాసుబ్బారావు కృషి ఎంతో గొప్పదని రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి, ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి అన్నారు. త్యాగరాయ గానసభ నిర్వహణలో గానసభ వ్యవస్థాపకులు, లలిత కళాప్రపూర్ణ కళాసుబ్బారావు స్మారక పురస్కారాన్ని శాసనమండలి సభ్యుడు బొగ్గారపు దయానంద్‌కు అందించే కార్యక్రమం ఆ సంస్థ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి ఆధ్వర్యంలో గానసభలో శనివారం జరిగింది. పురస్కారాన్ని ప్రదానం చేసిన అనంతరం మధుసూదనాచారి మాట్లాడుతూ కళాసుబ్బారావు గానసభ స్థాపకుల్లో ప్రముఖులుగా ఉండి అధ్యక్షుడిగా సంగీత, నాటక, నృత్య భిన్న కళాప్రక్రియల కళాకారులను ప్రోత్సహించారని, ఎందరరో ప్రసిద్ధ కళాకారఉల ప్రదర్శనలు ఏర్పాటు చేసి గానసభను ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దారని అన్నారు. పురస్కారగ్రహీత దయానంద్ విద్యావంతులు, కళాభిమాని, సౌమ్యుడు అని అభినందించారు. కళావిఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ కళాసుబ్బారావు జీవితం చివరి వరకూ గానసభ ఉన్నతికి కృషి చేశారని అన్నారు. ఆయన వేసిన బాటపై గతంలో తన సోదరుడు కళావేంకట దీక్షితులు ప్రస్తుతం తాను అధ్యక్షులుగా గానసభ పేరు నిలిపేందుకు అంకితభావంతో పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్, ప్రముఖ సంఘసేవకులు పిఎస్ఆర్.మూర్తి, ప్రముఖ నిర్మాత, సంఘసేవకులు తుమ్మల రామసత్యనారాయణ, గానసభ కమిటీ సభ్యురాలు గుండవరపు గీతాదేవి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉమారమణ ఆధ్వర్యంలో సంకీర్తనల గాన కార్యక్రమం అందరిని అలరించింది.



బొగ్గారపు దయానంద్‌కు కళాసుబ్బారావు స్మారక పురస్కార ప్రదానం చేస్తున్న మధుసూదనాచారి తదితరులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎఐసిసి జనరల్ సెక్రెటరీ జైరాం రమేష్

## రాహుల్ భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి బూస్టర్‌డోస్

### ప్రాంతీయ పార్టీలన్నీ మ్యాచ్‌ఫిక్సింగ్ పార్టీలే

### ఎఐసిసి జనరల్ సెక్రెటరీ జైరాంరమేష్


**జోగిపేట, నవంబరు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఒక బూస్టర్‌డోస్‌లా పనిచేస్తుందని, ఎక్కడ చూసినా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిపోతుందని, అదే సమయంలో పార్టీకి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తుందని ఎఐసిసి జనరల్ సెక్రెకటరీ జైరాం రమేష్ పేర్కొన్నారు. టిఆర్ఎస్, బిజెపిలు రెండు కూడా ఒకే నాణానికి చెందిన రెండు రూపాలు మాత్రమేనని, ఈ రెండు పార్టీలు అంతర్గతంగా కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రం అందోలు నియోజవకర్గంలో రెండోరోజు కొనసాగింది. శనివారంనాడు చౌటకూరు నుంచి దానంపల్లి వద్దకు పాదయాత్ర చేపట్టిన అనంతరం అక్కడ విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా దానంపల్లి వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జైరాం రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అరాచక పాలన కొనసాగుతుందని, అలాగే రాష్ట్రంలో టిఆర్ఎస్ దుష్టపాలన సాగుతుందని విమర్శించారు. ఈ రెండు డబుల్ ఇంజిన్ సర్కార్ల వల్ల ప్రజలు తీవ్రఇబ్బందుల పాలవుతున్నారని, జోడోయాత్రలో అత్యధికసంఖ్యలో తమ సమస్యలు పరిష్కరించాలంటూ విజ్ఞప్తులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కారు ఐటి,సిబిఐ,ఇడి లను అడ్డం పెట్టుకుని తమకు అనుకూలంగా అందరినీ మార్చుకుంటున్నారని ఆరోపించారు. వీటికి భయపడి పలు రాష్ట్రాల్లోని ప్రాంతీయపార్టీలు బిజెపితో ఒప్పందాలు చేసుకుంటున్నారని విమర్శించారు. టిఆర్ఎస్, వైసిపి, ఎంఐఎం తదితర ప్రాంతీయ పార్టీలన్నీ మ్యాచ్ ఫిక్సింగ్ పార్టీలేనని, కేంద్రంలోని దర్యాప్తు సంస్థలకు భయపడి బిజెపితో జత కడుతున్నారని, బిజెపిని తట్టుకునే శక్తి కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీకీ మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు. మునుగోడులో ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపిలు ఆపరేషన్ లోటస్, ఆపరేషన్ కాక్టస్‌లు చేపట్టాయని, అయినా తమ అభ్యర్థి గట్టి పోటీనిచ్చిందన్నారు. తెలంగాణలో కేసిఆర్ నిజాంలాగా వ్యవహరిస్తుంటే దేశంలో మోడీ తానీషాలా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఇకపోతే కేసిఆర్ వల్ల తెలంగాణ రాలేదని, సోనియాగాంధీ తెలంగాణ ప్రజల సెంటిమెంటును గౌరవించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని తెలిపారు. ముఖ్యంగా భారత్ జోడో యాత్రకు హైద్రాబాదులో విశేష స్పందించినట్లు ఆయన తెలిపారు. 7న తెలంగాణలో భారత్ జోడో యాత్ర ముగుస్తుందని, ఆరోజు సాయంత్రాని మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. కాగా తెలంగాణ బార్డర్‌లో బహిరంగ సభ ఉంటుందని కుసుంకుమార్ తెలిపారు.

## మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించిన గిరిజన సహకార సంస్థ

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సహకార సంస్థ కొత్త మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. గిరిజన సహ కార సంస్థ నిర్వహించే కార్యకలపాలను ఇక నుండి ఇందులో నమోదు చేస్తారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సేకరించిన అటవీ ఉత్పత్తులను గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తుంది. తదుపరి వాటిని ప్రాసెసింగ్ చేసి బయట మార్కెట్‌లో విక్రయిస్తుంది. ప్రధానంగా తేనె, కుంకుళ్లు, సీకాయి వంటి వాటిని గిరిజన సహకార సంస్థ బ్రండ్‌తో మార్కెట్‌లో అందుబాటులో ఉంచింది. అంతే కాకుండా గిరిజన ప్రాంతాల్లో సేల్స్ డిపోలను ఏర్పాటు చేసి రేషన్ బియ్యం సరఫరా చేస్తోంది. అంతేకాకుండా పెట్రోల్ పంపులను కూడా నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో వీటి కార్యకలాపాలన్నింటినీ ఈ మొబైల్ అప్లికేషన్‌లో పొందుపరుస్తోంది.

## ఘనంగా సౌత్ ఇండియా కల్చరల్ అసోసియేషన్ 64వ వార్షికోత్సవాలు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** సౌత్‌ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ (ఎస్ఐసీఏ) వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. సికా 64వ వార్షికోత్సవాలను గత 6 రోజులుగా నిర్వహించి.. శనివారం ముగించినట్టు సికా సెక్రటరీ ఎన్ రాజశేకర్ తెలిపారు. సికా 64వ వార్షిక కళా ఉత్సవం-2022 గత 6 రోజులుగా వివిధ సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ఆహుతులను



అలరిస్తూ, చివరి రోజు సునీల్ ఆర్ గార్గేయన్ కచేరి ఏర్పాటు చేయడం ద్వారా సంగీత ప్రియులను ఎంతగానో మైమరపింపచేశారు. వార్సికోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా సునీల్ గార్గేయన్ మరియు వారి బృందాన్ని కార్యక్రమాలకు ఎంతో విలువైన సాంకేతిక సహకారాన్ని అందించిన సికా ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ మరియు హోప్ అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరక్టర్ కెఎస్ రావుని విజ్ఞాన సమితి ప్రెసిడెంట్ సూరి వెంకటేశ్వర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సికా సెక్రటరీ ఎన్ రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కెవి రమణ, కెఎన్‌డీ మూర్తి, ట్రెజరల్ సుధీంద్ర కుమార్ మరియు సికా ఈసీ మెంబర్ ఎన్ శ్రీలత, ఎల్ఎస్ఆర్ మూర్తి పాల్గొన్నారు. డాక్టర్ కెవి రమణ దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

## బి-కేటగిరిలో అవకతవకలకు పాల్పడితే

# రూ. 10 లక్షలు జరిమానా

### నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ తీసుకుంటే రూ. 2 లక్షలు ఫైన్

### ఉత్తర్వులు జారీ చేసిన టిఎఎఫ్ఆర్‌సి

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు అడ్మిషన్ల సమయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కుదరదని.. నిబంధనలు పాటించాలని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) హెచ్చరిం చింది. 2022-23 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను కాకుండా కాలేజీలు ఏ పేరుతోగానీ అదనంగా ఫీజులను వసూలు చేస్తే రూ. 2 లక్షలను జరిమానా విధిస్తామని తెలిపింది. కాలేజీలో ఎంత మంది నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తే అన్నిసార్లు రూ. 2 లక్షలను జరిమానాగా చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తూ టీఏఎఫ్ఆర్‌సీ శనివారం ప్రకటన విడుదల చేసింది.

అలాగే బీ- కేటగిరి సీట్లలోనూ మెరిట్ ప్రకారం సీట్లను భర్తీ చేయాలని సూచించింది. మెరిట్ ప్రకారం సీట్ల భర్తీ లేకపోతే రూ. 10 లక్షలు జరిమానా విధిస్తున్నట్టు ప్రకటించింది. టీఏఎఫ్ఆర్‌సీ మీటింగ్ శనివారం ఉదయం 11.30 గంటలకు కమిటీ కార్యాలయంలో జరిగింది. ఏఎఫ్ఆర్‌సీ చైర్మన్ జస్టిస్ స్వరూప్‌రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి, ఏఎఫ్ఆర్‌సీకి చెందిన ఆర్థిక నిపుణులు పాల్గొన్నారు. సమావేశంలో కాలేజీలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అదనంగా వసూలు చేస్తున్న కాలేజీల్లో ఒక్కో విద్యార్థి నుంచి రూ. 2 లక్షలు జరిమానాగా విధించాలని నిర్ణయించారు. అలాగే బీ- కేటగిరి సీట్లకు సంబంధించి మెరిట్ ప్రకారం సీట్లను భర్తీ చేయాలని. అలా కాకుండా సీట్ల భర్తీ చేపట్టినట్టయితే ఒక్కో విద్యార్థికి రూ. 10 లక్షలు జరిమానా విధించాలని నిర్ణయించినట్టు ప్రకటనలో స్పష్టం చేసింది. బీ- కేటగిరి సీట్లలో కాలేజీలు మెరిట్ ప్రకారం భర్తీ చేయడం లేదని కొందరు విద్యార్థులు తమకు ఫిర్యాదు చేసి దరఖాస్తులను తమకు సమర్పించారని.. వాటిని కాలేజీలకు పంపిస్తున్నట్టు తెలిపిన ఏఎఫ్ఆర్‌సీ.. వారి కంటే మెరిట్ విద్యార్థులు ఉంటే వారికి సీట్లు కొనసాగించాలని లేకుండా తాము పంపిన వారే మెరిట్ లిస్టులో ఉంటే వారికి సీట్లను కేటాయించాలని సూచించింది. జరిమానా నిధులను సంబంధిత అడ్మిషన్ల కన్వీనర్ ద్వారా వసూలు చేయనున్నట్టు ప్రకటించింది.

# సెమీస్‌కు చేరిన ఇంగ్లండ్




## నాలుగు వికెట్ల తేడాతో లంకేయుల ఓటమి

**సిడ్నీ:** నువ్వానేనాఅన్న ఉత్కంఠతో జరిగిన పోరులో ఎట్టకేలకు శ్రీలంకపై ఇంగ్లండ్ జట్టు విజయం సాధించి సెమీస్‌కు చేరింది. ఆస్ట్రేలియాలో జరుగు తున్న టి20 ప్రపనంచకప్ సూపర్12లో జోస్ బట్లర్‌సేన విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ బెన్‌స్టోక్స్ ఇంగ్లండ్‌కు కీలకంగా మారాడు. హైటెన్షన్‌లో జరిగిన ఈ స్కోర్‌మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు తడబడినా నిలబడి రాణించింది. చివరివరకూ క్రీజ్‌లో నిలిచిన బెన్‌స్టోక్స్ ఇంగ్లండ్‌కు విజయం అందించాడు. ఇంగ్లండ్ విజయంతో ఆస్ట్రేలియా సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. దానితో హోంటీమ్ కనీసం సెమీస్‌కు కూడాచేరకుండానే ఇంటిదారిపట్టింది. శ్రీలంక జట్టు నిర్దేశించిన 142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు బట్లర్, అలెక్స్ హేల్స్ భారీ భాగ స్వామ్యం తెచ్చారు. ఓవర్‌కు పదిపరుగుల రన్‌రేట్‌తో తొలి వికెట్‌కు 75 పరుగులుజోడించారు. కెప్టెన్‌జోస్ బట్లర్ 23 బంతుల్లో 28 పరుగులుచేసి తొలి వికెట్‌గా ఔట్ అయ్యాడు. బట్లర్ ఔట్ అయిన వెంటనే 30 బంతుల్లో 47 పరుగులుచేసిన హేల్స్‌కూడా క్రీజును వీడాడు.

ఓపెనర్లు ఇద్దరూ తొలి వికెట్‌కు 75 పరుగులు జోడించినా తర్వాత బ్యాటర్లు క్రీజులో నిలవలేక పోయారు. బెన్‌స్టోక్స్ ఒక్కడే రాణించి చివరివరకూ క్రీజ్‌లో నిలిచి ఇంగ్లండ్‌కు విజయం అందించాడు. 36 బంతులు ఆడిన స్టోక్స్ రెండుఫోర్లతో 44పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. బ్రూక్ నాలుగు, లివింగ్‌స్టోన్ నాలుగు, మొయిన్ ఆలీ ఒకటి, శామ్‌కరన్ ఆరుపరుగులకే పెవిలియన్ చేరారు. శ్రీలంక బౌలర్లలో వానిందు హసరంగ, ధనుంజయ డిసిల్వ లాహిరి కుమార తలో రెండు వికెట్లుతీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక 20 ఓవర్లలో 141 పరుగులు చేసింది. ఓపెనర్లు షనక, కుశాల్‌మెండిస్ పవర్‌ప్లేలో అద్భుతమైన ప్రదర్శనతో రాణించారు. తొలి వికెట్‌కు ఇద్దరూ కలిసి నాలుగు ఓవర్లలో 39 పరుగులుజోడించారు. ప్రపంచకప్‌లో శ్రీలంక ఓపెనర్ల అత్యధిక భాగస్వామ్యం కూడా ఇదేకావడం విశేషం మెండిస్ 14 బంతుల్లో ఒకఫోర్ ఒకసిక్స్‌తో 18 పరుగులుచేసి బౌండరీ వద్ద దొరికిపోయాడు. మరో ఓపెనర్ నిసాంక ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలుచూపించాడు. 45 బంతుల్లో రెండుఫోర్లు ఐదు సిక్సర్లతో 67 పరుగులుచేసపి 16వ ఓవర్‌లో రాణించారు.

ఒకదశలో 170 పరుగుల మార్క్‌దాటిస్తారనుకున్న శ్రీలంక బ్యాటర్లు చివరిలో వరుస వికెట్లు నష్టపోయారు. 20 ఓవర్లలోకేవలం 141పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. భానుక రాజపక్స 22 పరుగులు తప్ప మిగిలినవారంతా సింగిల్ డిజిట్‌కే క్రీజును వీడారు. ధనుంజయ డిసిల్వ తొమ్మిది, అసలంకఎనిమిది, కెప్టెన్ షనక మూడు, హసరంగ తొమ్మిదికరుణరత్న డకౌట్‌గా పెవిలియన్‌చేరారు. ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్ ఉడ్ ఆరంభంలో భారీగాపరుగులు ఇచ్చినా చివరిలో చెలరేగి మూడు వికెట్లు తీసాడు. బెన్‌స్టోక్స్, క్రిస్‌వోక్స్, శామ్‌కరన్, ఆదిల్‌రషీద్ తలోవికెట్ తీసారు. దీనితో ఇంగ్లండ్‌జట్టు సెమీస్‌కు చేరింది. గ్రూప్‌వన్‌లో ఇప్పటికే న్యూజిలాండ్‌చేరుకోగా ఇంగ్లండ్‌కూడా ఇపుడుచేరింది. ఆస్ట్రేలియాతోసహా మిగిలిన జట్లు ఇంటిబాటపట్టాయి.



## జింబాబ్వేతో టీమిండియా అమీతుమీ!

### నేడు మెల్‌బోర్న్‌లో సెమీస్ కీలకమ్యాచ్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా కీలకపోరుకు సిద్ధం అయింది. గ్రూప్2నుంచి సెమీఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన పోరులో జింబాబ్వేతో రోహిత్‌సేన అమీతుమీకి సిద్ధం అయింది. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్ వేదికగా ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అయ్యే మ్యాచ్‌లో భారత్‌నెగ్గితే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా సెమీస్‌చేరుతుంది. గ్రూప్ టాపర్‌గా కూడా నిలుస్తుంది. ఒకవేళ ఓడితే ఇపుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. దాంతో ఈమ్యాచ్‌లో విజయమే లక్ష్యంగా భారత్ బరిలోకి దిగుతోంది. ఇక టి20 ప్రపంచకప్‌లో ఇప్పటికే భారత్ నాలుగు మ్యాచ్‌లు ఆడింది. అయితే ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనూ వికెట్‌కీపర్‌గాఉన్న దినేశ్‌కార్తీక్ ఆశించినస్థాయిలోఆడలేదు. ఫినిషర్‌గా తనమీదున్న నమ్మకం నిలబెట్టుకోలేకపోయాడు. దాంతో దినేస్‌కార్తీక్‌ను పక్కనూపెట్టి ఆతడిస్థానంలో రిషబ్ పంత్‌కు ఛాన్స్ ఇవ్వవచ్చు. అదేసమయంలో బౌలర్‌గా బ్యాటర్‌గా విఫలం అవుతున్న అక్షర్‌పటేల్‌ను కూడా ఈమ్యాచ్‌నుంచి తప్పించే అవకాశం ఉంది. ఆతడి స్థానంలో యుజువేంద్ర చాహల్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం లేకపోలేదు. టి20 ప్రపంచకప్‌లో ప్రధానసమస్య భారత్‌కు ఓపెనింగే. నాలుగుమ్యాచ్‌ల్లోనూ ఓపెనర్లు రోహిత్ రాహుల్‌లు బోణీ చేయలేకపోయారు. రాహుల్ గత మ్యాచ్‌లో అర్ధసెంచరీసాధించి ఫామ్ లోకి రావడం మంచిపరిణామమే. అయితే రోహిత్ ఫామ్ ఆందోళనకలిగిస్తోంది. ఒక్కనెదర్లాండ్స్‌పై మినహా ఇతర అన్ని మ్యాచ్‌లోను నిరాశపరిచాడు. నెదర్లాండ్స్‌పై అర్ధసెంచరీచేసినా ఆది రోహిత్‌స్థాయి ఆటకానేకాదు. అందుకే రోహిత్‌ఫామ్‌లోకి రావడాలని టీమిండియా ఫాన్స్ కోరుతున్నారు. ఇక జట్టుబ్యాటింగ్ భారం మొత్తం కోహ్లీ,సూర్యకుమార్ యాదవ్‌లేమోస్తున్నారు. హార్ధిక్‌కూడా గడచిన రెండుమ్యాచ్‌ల్లో పెద్దగా రాణించలేదు. ఈ సమస్యలను భారత్ క్లియర్‌చేసుకుంటే ఈ టి20 ప్రపంచకప్‌లో భారత్‌ను ఆపడం ప్రత్యర్థుల వల్లకాదని చెప్పవచ్చు. జింబాబ్వేమ్యాచ్‌కు రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్,కోహ్లీ, ఎస్‌కేయాదవ్, హార్ధిక్ పాండ్యా, రిషబ్‌పంత్, అశ్విన్, అక్షర్‌పటేల్, చాహల్, షమీ, భువనేశ్వర్‌కుమార్, అర్ష్‌దీప్‌పింగ్‌లు ఉంటారని అంచనా.

## టి20 టోర్నీ తర్వాతనే ఐపిఎల్ ఉమన్ టోర్నీపై నిర్ణయం: రోజర్ బిన్నీ



**న్యూఢిల్లీ:** పురుషుల ఐపిఎల్ అంటేనే క్యాష్‌రిచ్‌లీగ్‌గా అందరికీ తెలిసిందే.ఇపుడు అదే తరహాలో మహిళల ఐపిఎల్‌ను కూడా నిర్వహించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. ఈ లీగ్‌ఎలా నిర్వహించాలి, ఎన్ని జట్లు ఉంటాయన్న వివరాలపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. అయితే త్వరలోనే నిర్ణయాలు తీసుకుంటామని బిసిసిఐ కొత్త అధ్యక్షుడు రోజర్‌బిన్నీ తెలిపారు. గంగూలీ సారథ్యంలో ఉన్నపుడు మహిళల ఐపిఎల్‌ప్రతిపాదన వచ్చింది. వచ్చే ఏడాదిలో పురుషుల ఐపిఎల్‌కు ముందే మార్చిలోనే మహిళల ఐపిఎల్‌ను నిర్వహించాలని నిర్ణయించాడు. మొత్తంఐదు జట్లతో ఈటోర్నీ ప్రారంభించాలని ప్రతిపాదించాడు. లీగ్‌రూపురేఖలపై ఒక ఐడియా రాకముందే బిసిసిఐ వార్షిక సమావేశంలో ఈప్రతిపాదనకు ఆమోదం లభించింది. మహిళల ఐపిఎల్‌పరంగా తాము కూడా సత్వరనిర్ణయాలు తీసుకుంటామని కొత్త అధ్యక్షుడు బిన్నీ అన్నాడు. లీగ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలన్నీ ముగిసాయని, జట్ల విభజన ఇంకా ఖరారుకాలేదని, తదుపరి బిసిసిఐ సమావేశంలో ఒకనిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. మహిళల ఐపిఎల్‌తోపాటు టీమిండియా చీఫ్ సెలక్టర్ చేతన్‌శర్మ భవిష్యత్తుకూడా తేలనుంది. న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలకు ప్రకటించిన జట్లలో అర్హత ఉన్న ఆటగాళ్లకు అవకాశం దక్కలేదన్న విమర్శలు వచ్చాయి దానికితోడు సెలక్షన్ కమిటీలో వెస్ట్‌జోన్‌కు ప్రాతినిధ్యం వహించేవాళ్లులేరని విమర్శలొచ్చాయి. తదుపరి బిసిసిఐ వార్షిఖ సమావేశంలో సమిష్టిగా చర్చిస్తామని, ప్రపంచకప్ ముగిసిన తర్వాతనే ఈసమావేశం ఉంటుందని బిన్నీ స్పష్టంచేసాడు.




## రన్‌మెషిన్‌కు బర్త్‌డే విషెస్

### 34వ ఏట అడుగిడిన కోహ్లీ

**న్యూఢిల్లీ:** బర్త్‌డే బోయ్ విరాట్‌కోహ్లీకి ప్రపంచ వ్యాప్తంగా నెటిజన్లు, క్రికెటర్లనుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. టి20 ప్రపంచకప్‌లో అదరగొడుతున్న విరాట్‌కోహ్లీ 34వ ఏట ప్రవేశించాడు. అభిమాన క్రికెటర్‌పుట్టినరోజు వేడుకలను ఫ్యాన్స్ అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఒకథియేటర్‌వద్ద భారీ కటౌట్ ఏర్పాటుచేసారు. ఆసీస్‌లో ఉన్న కోహ్లీజట్టుసభ్యుల సమక్షంలో కేక్‌కోసం అందరికీ పంచాడు. ఈ విడియోను బిసిసిఐ షేర్‌చేసింది. భారత టి20 లీగ్‌లో సహచరులుగా బెంగలూరుకు ప్రాతినిధ్యం వహించిన ఎబి డివిలియర్స్‌కూడా ప్రత్యేకశుభాకాంక్షలు తెలిపాడు. దినేశ్‌కార్తీక్, ఛతేశ్వర్‌పుజారా, క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు, వసీం జాఫర్‌లు శుభాకాంక్షలు చెపుతు పోస్టులుపెట్టారు. కోహ్లీ సతీమణి బాలివుడ్‌నటి అనుష్కశర్మ ఇన్‌స్టా వేదికగా ఆతడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. కోహ్లీ సరదా ఫోటోలను షేర్‌చేసి ఆమె నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటానని రాసుకొచ్చింది. కోహ్లీకెప్టెన్‌గా వ్యవహరించిన రాయల్‌చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్‌మెంట్‌కూడా కోహ్లీకి శుభాకాంక్షలు చెపుతూ ట్వీట్‌చేసింది.

## భారత్‌పాక్‌లమధ్య ద్వైపాక్షిక సిరీస్‌లుజరగాలి

### ఆసీస్ మాజీ కెప్టెన్ ఇయాన్‌చాపెల్



**సిడ్నీ:** ఇండియా పాకిస్థాన్‌జట్లమధ్య ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరగాలనిఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్‌చాపెల్ పేర్కొన్నారు. సిడ్నీలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆటపై ఉన్న ప్రేమ ఆటగాళ్లను ఐక్యంచేస్తుందన్నారు. భారత్ పాకిస్థాన్‌ద్వైపాక్షిక క్రికెట్ ఆడకపోవడంపై తన అభిప్రాయాలు చెపుతూ హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సిరీస్‌లు జరగకపోవడానికి రాజకీయ నాయకులేకారణమని అనానడు. నేను 1996లో టొరంటోలో ఒక టోర్నమెంట్‌చసానని, అక్కడ భారత్ పాకిస్థాన్ రెండూ ఆడుతున్నాయని, రెండువైపులా ఆటగాళ్లతోమ ఆట్లాడటం నాకు ఇప్పటికీ గుర్తుందని, ఎందుకు మీరు ఇష్టపడరని నేను అడిగితే బాగా కలిసిపోతామని చెప్పారు. రాజకీయ నాయకులమధ్యనే ఈసమస్య అని ఆయన అన్నారు. వీరిద్దరిమధ్య శతృత్వానికి కారణం రాజకీయ నాయకులేనని ఇయాన్‌చాపెల్ వెల్లడించాడు. యుఎఇలో భారత్ పాకిస్తాన్‌జట్లు మ్యాచ్‌కంటే మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో ఆడటం మంచిదన్నారు. పాక్ మాజీ క్రికెటర్ ఇంతిఖాబ్ తో తాను అత్యంత సన్నిహితంగా ఉంటానని చెప్పాడు. మైదానంలోనే తాముప్రత్యర్థులమని, మంచి స్నేహితులుగా ఉంటామన్నాడు. టి20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ తదుపరి రౌండ్‌కు చేరకపోవడంపై ఆస్ట్రేలియా మాజీకెప్టెన్ నిరాశ వ్యక్తంచేసాడు. బాబర్ ఆజం అత్యుతమ ఆటగాడని, ఆతడిని అన్ని గేమ్‌ఫార్మట్లలో అద్భుతంగా ఆడగల సమర్థుడని అన్నాడు.

## పెరిగిన పిఎన్‌జి, సిఎన్‌జి ధరలు


**ముంబై, నవంబరు 5:** ఒక వైపు నిత్యావసర సరకుల ధరలతో పాటు అన్నింటి ధరలు పెరిగిపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వేగంగా పెరిగి ప్రస్తుతం బ్రేకులు పడ్డాయి. ఇలాంటి సమయంలో పిఎన్‌జి, సిఎన్‌జి ధరలు కూడా మరోసారి పెరగడం వాహన దారులకు షాకిచ్చినట్లయింది. సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు మరోసారి పెరిగాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబై లో ధరల పెరుగుదల ఆందోళనకు గురి చేసింది. రాష్ట్ర నియంత్రణలో ఉన్న గ్యాస్ సరఫరాదారు మహానగర గ్యాస్ లిమిటెడ్ (ఎంజిఎల్ మరోసారి సిఎన్‌జి, పైప్డ్ ఎల్‌పిజి అంటే పిఎన్‌జి ధరలను పెంచింది. ఆర్థిక దితీయార్థంలో దేశీయంగా ఉత్పత్తి అయ్యే గ్యాస్ ధరను అక్టోబరు ప్రారంభంలో కేంద్రం 40శాతం పెంచింది. అంతకుముందు ఏప్రిల్‌లో కూడా గ్యాస్ ధర 110 శాతం పెరిగింది. ధరలు పెరిగిన తర్వాత సిఎన్‌జి కిలో ధర రూ.3.50పెరిగి రూ.89.50కి చేరింది. అదే సమయంలో



దేశీయ పిఎన్‌జి క్యూబిక్ మీటర్‌కు రూ.1.50 నుంచి రూ.54 వరకు పెరిగింది. కొత్త ధరలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. ఏప్రిల్ 1న వాహనాల్లో ఇంధనం ఉపయోగించే సిఎన్‌జి ధర కిలో రూ.60 ఉండగా, దేశీయంగా ఎల్‌పిజి, పిఎన్‌జి క్యూబిక్ మీటర్‌కు రూ.36గా ఉంది. గ్యాస్ కొరతను దృష్టిలో పెట్టుకుని ఎంజిఎల్ సరఫరా 10శాతంతగ్గిందని, ఇది డిమాండ్ నిలకడ కారణంగా అధికధరలకు గ్యాస్‌కొనుగోలు చేయ వలసి వస్తోందని ఎంజిఎల్ తెలిపింది.

## డీజిల్ వాహనాలు ప్రవేశిస్తే రూ.20వేల పెనాల్టీ

**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశరాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం కమ్మేసింది. గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. దీంతో కాలుష్య నియంత్రణకు ఆప్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా డీజిల్ వాహనాల రాకపోకలపై పలు ఆంక్షలు విధించింది. అత్యవసర, నిత్యావసర వస్తువులను తరలించే వాహనాలు మినహా, మిగతా డీజిల్ వాహనాలు ఢిల్లీలోకి ప్రవేశించకూడదని ఆదేశాలు జారీచేసింది. నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే రూ.20వేల వరకు జరిమానా విధిస్తామని ఢిల్లీ రవాణా శాఖ ఓ ప్రటకనలో తెలిపింది. ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు సిఎన్‌జి వాహనాల రాకపోకలపై ఎలాంటి ఆంక్షలు లేవని రవాణా శాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అదేవిధంగా అత్యవసర వస్తువులను సరఫరా చేసే వాహనాలకూ ఆంక్షలు వర్తించవని వివరించారు. బిఎస్ 3 పెట్రోల్, బిఎస్ 4 డీజిల్ వాహనాలకు మాత్రం ఢిల్లీలోకి ప్రవేశం లేదని స్పష్టం చేశారు. ప్రజా రవాణా కోసం 1000 సిఎన్‌జి బస్సులను అద్దెకు తీసుకోనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందని రవాణా శాఖ మంత్రి కైలాష్ గెహ్లోట్ చెప్పారు. కాలుష్య నియంత్రణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అదే సమయంలో నిత్యావసర వస్తువులను తరలించే వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. అనవసర ప్రయాణాలు మానుకోవాలని, బయటకు వెళ్లాల్సి వస్తే ప్రజా రవాణా సదుపాయాలను ఉపయోగించుకోవాలని ప్రజలకు మంత్రి కైలాష్ విజ్ఞప్తి చేశారు.



## వాణిజ్యం

## డిసిబి బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, నవంబరు 5:** ప్రముఖ ప్రైవేట్ రంగ డిసిబి బ్యాంకు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను 27 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. సవరించిన రేట్లు నవంబరు 5వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంకు కీలక రేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 0.90 శాతం పెంచింది. దీంతో బ్యాంకులు కూడా వడ్డీరేట్లను పెంచుతున్నాయి. తాజాపెంపుతో డిసిబి బ్యాంకు ఒక యేడాది ఎంసిఎల్ఆర్ 9.96శాతం నుంచి 10.23 శాతానికి పెరిగింది. అలాగే ఒక నెల వడ్డీరేటు 9.63 శాతం, మూడు నెలల ఎంసిఎల్ఆర్ 9.79శాతం, ఆరు నెలల వడ్డీరేటు 10.02 శాతంగా, ఓవర్‌నైట్ వడ్డీరేటు 9.58శాతానికి చేరుకుంటాయని బ్యాంకు వివరించింది. బ్యాంకులు వడ్డీరేటును సవరించడం వల్ల ముఖ్యంగా ఒక యేడాది కాలవ్యవధి ఉన్న వడ్డీ రేటు వల్ల గృహ, వ్యక్తిగత, వాహన రుణాలపై వడ్డీరేట్లు భారంగా మారనున్నాయి.




## శామ్‌సంగ్ రూ.14,400 కోట్ల ఫోన్‌ల విక్రయం


**న్యూఢిల్లీ, నవంబరు 5:** దక్షిణ కొరియా దిగ్గజం శాంసంగ్ ఇండియా సెప్టెంబర్-అక్టోబర్‌లో రూ.14,400 కోట్ల విలువైన మొబైల్ ఫోన్‌లను విక్రయించింది. పండుగ సీజన్ కావడంతో ఫోన్ల అమ్మకాల్లో గణనీయమైన పురోగతిని కనబరచింది. 2022 మొదటి మూడు త్రైమాసికాలలో ప్రీమియం కేటగిరీ స్మార్ట్‌ఫోన్‌లలో 99శాతం వృద్ధిని నమోదుచేసినట్లు కంపెనీ అధికారులు తెలిపారు. 5జి టెక్నాలజీ లాంచ్ కాకముందే ఈ విభాగంలో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు విపరీతం గా పెరిగాయి. ఈ యేడాది జనవరి-సెప్టెంబర్ మధ్య కాలంలో 5జి స్మార్ట్‌ఫోన్‌ల విలువపరం గా అమ్మకాలు 178 శాతం పెరిగినట్లు శాంసంగ్ ఇండియా సీనియర్ డైరెక్టర్, ప్రొడక్ట్ మార్కెటింగ్ హెడ్ ఆదిత్య బబ్బర్ తెలిపారు. గత యేడాది పండుగ సీజన్‌లో జరిగిన అమ్మకాలతో పోలిస్తే ప్రస్తుతం రెండంకెల వృద్ధి నమోదైంది. టైర్ 2,3 పట్టణాల్లో మార్కెట్ వృద్ధి మెరుగ్గా ఉంది. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 2022 జనవరి-సెప్టెంబర్‌లలో రూ.30 వేల కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం సెగ్మెంట్ స్మార్ట్‌ఫోన్‌లో కంపెనీ విలువపరంగా 99శాతం వృద్ధిని నమోదు చేసింది. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, జులై- సెప్టెం బర్ త్రైమాసికంలో విలుపపరంగా 18శాతం మార్కెట్‌వాటాతో ఇండియాలో శాంసంగ్ రెండవ అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ అమ్మకం దారుగా ఉంది. ఈ యేడాది మొదటి తొమ్మిదినెలల్లో మొత్తం మొబైల్ ఫోన్ల వ్యాపారం 20శాతం పెరిగింది. అలాగే 22శాతం రెవెన్యూ మార్కె ట్ వాటా కలిగి ఉన్నట్లు కంపెనీ పేర్కొంది.

## టాటా మోటార్స్ ధరల పెంపు

**ముంబై, నవంబరు 5:** దేశీయ దిగ్గజ సంస్థ టాటా మోటార్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తన ప్యాసింజర్ వాహనాలపై ధరలు పెంచుతున్నట్లు నవంబరు 5న ప్రకటించింది. ఈ పెంపుదల స్వల్పస్థాయిలో, వేరియంట్, మోడల్ ఆధారంగా 0.9శాతం ఉంటుందని సంస్థ తెలిపింది. ఈ ధరల పెరుగుదల నవంబరు7 నుంచి అమల్లోకి వస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఉత్పత్తికి అవసరమైన ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం వల్ల కంపెనీ ఆర్థిక ఫలితాలు అనుకున్న స్థాయిలో ఉండడంలేదు. ధరలను స్వల్పస్థాయిలో పెంచడం ద్వారా ఇన్‌పుట్ ఖర్చుల భారాన్ని తగ్గించుకోవచ్చని టాటా మోటార్స్ తెలిపింది. ఇంతకుముందు జులైలో టాటా మోటార్స్ తన ప్యాసింజర్ వాహనాలపై 0.55శాతం స్వల్పంగాధరలను పెంచింది. టాటామోటార్స్ గతయేడాది అక్టోబర్ నెలలో మొత్తం 67,829 యూనిట్లను విక్రయించగా, ప్రస్తుతం 2022 అక్టోబర్‌లో అమ్మకాలు 15.49 శాతం పెరిగి 78,335 యూనిట్లకు చేరుకున్నాయి. ప్యాసింజర్ వాహనాల ఎగుమతులు గత యేడాది అక్టోబర్‌లో 230 యూనిట్ల నుంచి ప్రస్తుత యేడాది ఇదే నెలలో 10శాతం తగ్గి 206 యూనిట్లకు చేరుకున్నాయి. టాటా మోటార్స్ దేశవ్యాప్తంగా టియాగో, పంచ్, నెక్సాన్, సఫారీ వంటి అనేక రకాల ప్యాసింజర్ వాహనాలను విక్రయిస్తోంది.

## టోల్ ఛార్జీలపై కొత్త విధానం !

**ముంబై, నవంబరు 5:** వాహన దారులకు గుడ్‌న్యూస్. త్వరలోనే కొత్త టోక్ వసూలు విధానం అమల్లోకి రానుంది. ఇప్పుడు నడుస్తున్న ఫాస్టాగ్ విధానం మారిపోనుంది. ప్రస్తుతం ఫాస్టాగ్ విధానంలో ఒక టోల్ ప్లాజా వద్ద వాహనం క్రాస్ చేస్తున్న సమంయలో ఆర్ఎఫ్ఐడి స్కాన్ ద్వారా సదరు వాహన నంబర్‌కు అనుసంధా నమై ఉన్న బ్యాంకు ఖాతా నుంచి బ్యాలెన్స్ డెబిట్ అయిపోతోంది. కానీ కొత్త విధానంలో అలా కాదు. ఒక టోల్ ప్లాజా క్రాస్ చేసిన తర్వాత కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోకి ఆగిపోతే ఏంటీ? అంత ఛార్జీ చెల్లించడం అనవసరం కదా? కొద్ద విధానంలో టోల్ ప్లాట్ క్రాస్ చేసిన తర్వాత మూడు కిలోమీటర్ల దూరంలో ఆగిపోతే, అంత వరకే టోల్ ఛార్జీ చేస్తారు. శాటిలైట్ నేవిగేష్‌సిస్టమ్ ఆధారంగా వాహనం ఎంత దూరం వెళ్లి ఆగిపోయిందన్నది సిస్టమ్ ఆటోమేటిగ్గా గురించి, ఛార్జీని సదురు వాహనదారుని ఖాతా నుంచి డెబిట్ చేసుకుంటుంది. ఒక టోల్ రోడ్డుపైకి వాహనం ఎన్నో కిలోమీటర్ వద్ద ప్రవేశించి, ఎన్నో కిలోమీటర్ వద్ద ముగించిందన్నది నూతన విధానంలో గుర్తించి ఛార్జీ వసూలు చేస్తారు. దీని వల్ల వాహనదారులకు చాలా ఆదా అవుతుంది. జర్మనీ, రష్యా తదితర దేశాల్లో ఈ విధానంలోనే టోల్ ఛార్జీ వసూళ్లు అమల్లో ఉన్నాయి. ఈ విధానాన్ని మన దేశంలోనూ అమలు చేయాలన్నది కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం. ప్రస్తుతం



ప్రయోగాత్మక పరీక్షలో ఉంది. ఇందుకోసం వాహనాల్లో శాటిలైట్ నేవిగేషన్ సిస్టమ్ పరికరాలను అమర్చాల్సి ఉంటుంది.

## ఎయిర్ ఇండియాలో రెండో విడత వీఆర్ఎస్



**ముంబై, నవంబరు 5:** ఎయిర్ ఇండియా తిరిగి తన సొంత గూటికి వచ్చిన తర్వాత కొత్త రూపం సంతరించుకునే పనిలో ఉంది. ఇందులో భాగంగా టాటాలు పలు చర్యలు తీసుకుంటున్నారు. గత జూన్ నుంచి విఆర్ఎస్ స్కీమ్ కింద పలువురు ఉద్యోగులు వెళ్లిపోతారనే ఉత్కంఠ చాలా మందిలో నెలకొంది. ఒకప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలో నడిచిన ఎయిర్ ఇండియా టాటాల చేతిలోకి రాగానే యువ ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంటోంది. ఈ రిక్రూట్ చేసుకుంటోంది. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఇతర ఎయిర్‌లైన్ కంపెనీలను ఎంతగా ప్రభావితం చేసిందో అప్పట్లో అందరికి తెలుసు. లేబర్ ఖర్చులను తగ్గించడానికి మరోసారి విఆర్ఎస్ అమలుకు కంపెనీ ప్రకటన చేయడం విశేషం. రానున్న రెండు, మూడు నెలల్లో రెండవ విఆర్ఎస్ స్కీమ్ ఉద్యోగులకు అందుబాటులోకి రావచ్చని తెలుస్తోంది. మొదటిసారి విఆర్ఎస్ స్కీమ్ కింద 1500 మంది ఉద్యోగులను టాటాలు విడిచిపెట్టారు. తొలి విఆర్ఎస్ స్కీమ్‌లో 40యేళ్ల పైబడిన ఉద్యోగులు, 20 యేళ్ల నిరంతరంగా కంపెనీలో పనిచేసిన వారు వెళ్లిపోవచ్చని ప్రకటించారు. అప్పట్లో వెళ్లిపోయిన ఉద్యోగులకు రూ.లక్ష గ్రాట్యుటీని అందించింది. ఎయిర్ ఇండియాలో ప్రస్తుతం 12,085 మంది ఉద్యోగులు ఉండగా, అందులో 8,084 మంది పర్మనెంట్ ఉద్యోగులు. ఉద్యోగుల నిర్దిష్ట వయస్సు, స్వభావాన్ని బట్టి ఈ విఆర్ఎస్ స్కీమ్ కింద వదిలివేయవచ్చని చెప్పబడింది. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన ఉద్యోగులను కంపెనీలోకి తీసుకురావడానికి ఎయిర్ ఇండియా ఈ కొత్త విఆర్ఎస్ స్కీమ్‌తో ముందుకు వచ్చిందని తెలుస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14